# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# LEGISLATIVE ASSEMBLY DEBATES

## అధికార నివేదిక

## OFFICIAL REPORT

**గురువారము, మార్చి 4, 2010**

**13 వ శా. స. IV సమావేశము, వాల్యూం -- II నంబరు --6**

**శక సంవత్సరము – 1931, ఫాల్గుణం – 13**

**THURSDAY, THE 4th MARCH, 2010**

**13 L.A. IV SESSION, VOL—II No. - 6**

**13 - Phalgun, 1931 - S.E.**

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు – 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి |
| ఉప సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| కార్యదర్శి | ః | శ్రీ ఎస్. రాజ సదారాం |
| సంయుక్త కార్యదర్శులు | ః | శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం.వి.వి.సత్యానందం |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీమతి వి.గిరిజాసుందరి |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. సత్యనారాయణరావు<br>శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీమతి ఎ. సత్య సాయిలక్ష్మి<br>శ్రీ జి. వెంకటకృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీమతి వి. ప్రభ<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ<br>శ్రీమతి బి. నర్సమ్మ<br>శ్రీ పి. రవీందర్ రెడ్డి<br>శ్రీమతి ఎ. బెనడిక్టా స్వామి<br>శ్రీమతి టి. సుశీల<br>శ్రీ ఎమ్.వి.ఎస్. బాపిరాజు |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ ఎల్. తిరుమలరావు |

-------------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

**( 13వ శాసనసభ : )**
**(4వ సమావేశము : 12 వ రోజు)**

**గురువారము, మార్చి 4, 2010**

**సభ ఉ. గం. 9.00 లకు ప్రారంభమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు )**

----------

# విషయ సూచిక


**1.** సభా కార్యక్రమము

i ) 3-3-2010న గౌ. సభాపతి వాడిన కొన్ని కఠిన పదాల ఉపసంహరణ గురించి

ii) వాయిదా తీర్మానముల అనుమతి గురించి

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

3. i) స్వల్ప వ్యవధి ప్రశ్నలు (వాయిదావేయబడినవి)

ii) 344వ నియమం క్రింద సభదృష్టికి తేబడిన అంశములు(వాయిదావేయబడినవి)

4. సభా సమక్షంలో ఉంచిన పత్రములు

5. ప్రభుత్వ బిల్లు

2010, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సేకరణ బిల్లు(ప్రవేశపెట్టబడినది)

6. సంతాప ప్రతిపాదనలు

7. సభా కార్యక్రమము

4.3.10న ప్రతిపాదించబడిన ప్రభుత్వ తీర్మానంలో ముస్లిముల ప్రస్తావన చేయడం గురించి

8. ప్రభుత్వ తీర్మానం

మహిళా రిజర్వేషన్ బిల్లుకు కేంద్రక్యాబినెట్ సమ్మతి తెలిపినందుకు అభినందనల గురించి

9. సభా కార్యక్రమము

4.3.10న ఆమోదించబడిన ప్రభుత్వ తీర్మానంలో ముస్లిముల ప్రస్తావన ఉండటం గురించి

10. సభా కార్యక్రమము

4.3.10న ఆమోదించబడిన ప్రభుత్వ తీర్మానంలో ముస్లిముల ప్రస్తావన ఉండటం గురించి (కొనసాగింపు)

11. సభా కార్యక్రమము

4.3.10న ఆమోదించబడిన ప్రభుత్వ తీర్మానంలో ముస్లిముల ప్రస్తావన ఉండటం గురించి (కొనసాగింపు)

12. 2010-2011 సంవత్సరానికి వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్)పై సాధారణ చర్చ మరియు ముఖ్యమంత్రి ప్రత్యుత్తరం (పూర్తిచేయబడినవి)

13. 2010-2011 సంవత్సరానికి బడ్జెటు గ్రాంట్ల కొరకు అభ్యర్థనలు

అభ్యర్థన నెం.XVIII (18) - గృహ నిర్మాణం

అభ్యర్థన నెం.XXI (21) - సాంఘిక సంక్షేమం

అభ్యర్థన నెం.XXII (22) - గిరిజన సంక్షేమం

అభ్యర్థన నెం.XXIII (23) - వెనుకబడిన తరగతుల సంక్షేమం

అభ్యర్థన నెం.XXIV (24) - అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమం

అభ్యర్థన నెం.XXV (25) - మహిళా, శిశు, వికలాంగుల సంక్షేమం

(ప్రతిపాదించబడినవి)


★★★

*(The House met at 9.00 a.m. with the Hon'ble Speaker in the Chair)*

## సభా కార్యక్రమము

### i )3-3-2010న గౌ. సభాపతి వాడిన కొన్ని కఠిన పదాల ఉపసంహరణ గురించి

మిస్టర్ స్పీకర్‌: నిన్న మధ్యాహ్నం హౌస్‌ను కంట్రోల్ చేసే సమయంలో ఒకటి, రెండు హార్ష్‌వర్డ్స్ నేను వాడడం జరిగింది. ఆ హార్ష్‌వర్డ్స్ సభ్యులు వెల్‌లోకి వచ్చిన తరువాత నేను సభను కంట్రోల్ చేసే సమయంలో వాడడం జరిగింది. I think it is not proper on my part also. So, I am withdrawing those words and I did not mean hurting anyone. ఎవరినీ హర్ట్ చేయడానికి వాడలేదు.

Now, I think we will take up the Adjournment Motions.

### ii) వాయిదా తీర్మానముల అనుమతి గురించి

1. Adjournment Motion given notice of by Sri B.Satyananda Rao Garu and others regarding the problems of artisans is disallowed.
2. Adjournment Motion given notice of by Sri G.Mallesh Garu and others regarding the alleged feeling of insecurity among the people due to crash of helicopters in residential areas and deaths of leaders in air crashes is disallowed.
3. Adjournment Motion given notice of by Sri G.Kishan Reddy Garu regarding the hardships of people in Hyderabad city due to lack of civic facilities due to paucity of funds to GHMC, Metro Water Board, HYMA, etc. is disallowed.
4. Adjournment Motion given notice of by Sri Julakanti Ranga Reddy Garu regarding the problems of contract workers in Municipalities and Municipal Corporations like payment of salary arrears, enhancement of wages, regularization of services, etc. is disallowed.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

### తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలో మినుము విత్తనాల సరఫరా

ప్రశ్న నెం .111 (1865)

సర్వశ్రీ వి.జోగేశ్వరరావు(మండపేట), బి.శేషారావు(నిడదవోలు), టి.వి.రామారావు(కొవ్వూరు), పి.శ్రీసత్యనారాయణ మూర్తి (ప్రత్తిపాడు), పల్లె రఘునాథ రెడు(పుట్టపర్తి)–గౌరవనీయులైన వ్యవసాయ శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ.రైతులకు నాసిరకం విత్తనాలను సరఫరా చేస్తున్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా;

ఆ. అయితే ఈ విషయంలో నమోదు అయిన కేసులు ఎన్ని? ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి;

ఇ.తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలలో నాసిరకం మినప విత్తనాలను సరఫరా చేసిన విషయం వాస్తవమేనా;

ఈ.అయితే, రైతులకు సహాయ పడడానికి ప్రభుత్వం తీసుకున్న నివారణ చర్యలు ఏమిటి?

**వ్యవసాయ శాఖామాత్యులు (శ్రీ ఎన్.రఘువీరారెడ్డి):**

అ.అట్టి సంఘటనలు దృష్టికి వచ్చినప్పుడు ప్రభుత్వం సత్వరమే చర్య తీసుకుంటున్నది.
ఆ.2009 సంవత్సరంలో క్షుణ్ణంగా తనిఖీలను నిర్వహించడం కోసం రాష్ట్ర స్థాయిలో 25 బృందాలను, జిల్లా స్థాయిలో 183 బృందాలను డెప్యూట్ చేయడమయింది. రూ.1798 లక్షల విలువగల 18038 క్వింటాళ్ల విత్తనాలను నిలుపుదల చేయడమయింది. రూ.188 లక్షల విలువగల 1499 క్వింటాళ్లను స్వాధీనం చేసుకోవడమయింది. 8 మందిని అరెస్ట్ చేయడమయింది. నిందితులపై 9 కేసులను నమోదు చేయడమయింది. 5గురు వ్యక్తుల లైసెన్సులను సస్పెండ్ చేసి రద్దు చేయడమయింది.
ఇ. లేదండీ.
ఈ.ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ వి. జోగేశ్వరరావు: అధ్యక్షా, నాకు మొదటిసారి సభలో మాట్లాడడానికి అవకాశం ఇచ్చిన నా నియోజకవర్గ ప్రజలకు, చంద్రబాబునాయుడుగారికి, తమరికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాల్లో దాళవా పంటకు నీళ్లు ఇవ్వనందువల్ల మినుములు సాగుచేయాలని వ్యవసాయశాఖ వారు గుర్తించి, విత్తనాలు సబ్సిడీకి సప్లై చేయడం జరిగింది. తూర్పుగోదావరిలో 40వేల హెక్టార్లు, వెస్ట్ గోదావరిలో 25,939 హెక్టార్లలో మినుములు సాగు చేయడం జరిగింది. కృష్ణా, గుంటూరులో కూడా ఈ విత్తనాలను సాగు చేయడం జరిగింది. రైతులు ఎకరానికి రూ.4వేల నుండి రూ.5వేల వరకు పెట్టుబడి పెట్టడం జరిగింది. దీనికి అదనంగా కౌలు రైతులకు, వారు శిస్తు అదనంగా ఇవ్వవలసి ఉంటుంది. పంట పండితే కనీసం ఎకరానికి ఐదు క్వింటాల్సు నుండి పది క్వింటాల్సు వరకు పంట పండుతుంది.కాని ఈ విత్తనాల వల్ల యెల్లోమొజాయిక్ తెగులు వచ్చి ఒక్క ఎకరం కూడా పండలేదు. ఎకరానికి రూ.25వేల నుండి రూ.40వేల వరకు రావలసిన ఆదాయాన్ని రైతులు కోల్పోయారు. ఈ నాలుగు జిల్లాల్లో సుమారు రూ.500కోట్లకు పైగా రైతులకు నష్టం జరిగింది.

ఉ 9.10

అధ్యక్షా, ఈ సందర్భంగా తమ ద్వారా మంత్రిగారిని అడిగేదేమంటే బి ప్రశ్నలో 17 కోట్ల 98 లక్షల విలువైన 18,038 విత్తనాలను సప్లయ్ చేయడం జరిగింది అని మంత్రిగారు తెలియజేశారు. ఏయే జిల్లాలలో ఏ రకం సప్లయ్ చేశారు? కొన్ని రకాల విత్తనాలు ఇచ్చామని కూడా వారు చెప్పిన దానిలో ఇన్‌డైరెక్ట్‌గా మీనింగ్ వస్తుంది. ఏ జిల్లాలో ఎన్ని విత్తనాలు సప్లయ్ చేయడం జరిగింది? ఏ రకం? సి ప్రశ్నలో లేదండి అని సమాధానం చెప్పారు. యల్‌బిజి 645 రకం రబీ పంట తరువాత వేసుకోవలసిన విత్తనం అని, యల్‌బిజి 752కు బదులు పొరపాటున ఈ 645 రకం ఇచ్చామని చెప్పి అగ్రికల్చరల్ అధికారులు సర్టిఫై చేసిన విషయం వాస్తవమా, కాదా? మూడవ ప్రశ్న సార్, డి ప్రశ్నకు ఈ ప్రశ్న ఉత్పన్నం కాదండీ అని అన్నారు. గౌరవ మంత్రిగారు 28.2.2010వ తేదీన మా జిల్లాకు వచ్చి ముఖ్యమంత్రి గారితో సంప్రదించి తప్పకుండా రైతులకు నష్టపరిహారం ఇస్తామని చెప్పిన విషయం వార్తాపత్రికలలో రావడం జరిగింది. ఆ విషయం వాస్తవమా, లేక శాసన సభలో తెలియపరచిన ఈ సమాధానం వాస్తవమా? తరువాత ప్రశ్న సార్. ఒక విత్తనానికి బదులుగా వేరొక విత్తనం ఇచ్చినందువల్లనే ఎల్లో మొజాయిక్ తెగులు వచ్చిన విషయం వాస్తవమా, కాదా? తప్పుడు విత్తనాలు

ఇచ్చిన అధికారులపై ఏం చర్య తీసుకున్నారు? ఈ అన్ని విషయాలను తమరు గమనించి ప్రభుత్వం వారి చేత రైతు ప్రభుత్వంగా చెప్పుకుంటున్నారు కనుక తప్పనిసరిగా అన్ని రకాలుగా నష్టపోయినటువంటి అటు దాల్వా పంట లేక ఇటు మినుము పంటలతో నష్టపోయారు కాబట్టి ఎకరా ఒక్కింటికి కనీసం 30 వేల రూపాయల చొప్పున నష్ట పరిహారం ఇప్పించాలని చెప్పి తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ టి.వి. రామారావు ః అధ్యక్షా, వేరే విషయాలలో సమాధానం చెప్పుకోడానికి మొట్టమొదటగా అవకాశం ఇచ్చారు. ప్రజల సమస్యల మీద, నియోజక వర్గ సమస్యల మీద మొట్టమొదటిసారిగా మాట్లాడడానికి నాకు అవకాశం ఇచ్చినందుకు తమరికి, అలాగే ఈ పరిస్థితికి తీసుకువచ్చినటువంటి చంద్రబాబు నాయుడు గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. గౌరవ మంత్రిగారు ఇచ్చినటువంటి క్వొశ్చన్‌లను పూర్తిగా వారి యొక్క పరిపాలనలో అర్థం చేసుకోకుండా అసలు సమాధానం లేదని సి ప్రశ్నకు లేదండీ అని, అలాగే ఒకటవ ప్రశ్నకు ఇది ఉత్పన్నం కాదని చెప్పి వారు చెప్పడం జరిగింది. చాలా విపరీతం, బర్నింగ్ విషయం అధ్యక్షా ఇది. ఒక సీజన్‌లో ఇవ్వవలసినటువంటి విత్తనాలను వేరొక సీజన్‌కు సంబంధించినటువంటి విత్తనాలు ఇచ్చి ఏపియస్‌యస్‌డిసి వారు, ఎవరో పోని మార్కెట్‌లో కొనుక్కుంటున్న విత్తనాలు లేకపోతే ఎవరో ఒక రైతు ఇంకొక రైతుకు ఇచ్చినటువంటి విత్తనాలు కాదు. ప్రభుత్వ అండర్‌టేకింగ్ సంస్థ అయినటువంటి ఏపియస్‌యస్‌డిసి వారు స్వయంగా అమ్మకం చేసిన విత్తనాలు. దానిని ఒక పంటకు సంబంధించినవి వేరొక పంటకు సంబంధించి వేశారు. ఈ విషయమై సంబంధిత అధికారులకు తెలియజేస్తే వారందరూ కూడా......

మిస్టర్ స్పీకర్ ః రామారావు గారూ, మీరు క్వొశ్చన్ అడగండి.

శ్రీ టి.వి. రామారావు ః క్వొశ్చనే చెబుతున్నాను. వారు లేదు అన్న దానికి సమాధానం చెప్పమంటారా, లేదా?

మిస్టర్ స్పీకర్ ః నువ్వు సమాధానం కాదు, నువ్వు ప్రశ్న అడుగు.

శ్రీ టి.వి. రామారావు ః వారు చెప్పినటువంటి సమాధానంలో రికార్డెడ్‌గా వున్నాయి. సమాధానం లేదు అనే దగ్గర దగ్గర, దగ్గరగా 28 పేజీల రికార్డు వుంది ఇక్కడ. ఆ మాత్రం కూడా మనం చూసుకోకపోవడం ఎంతటి లోపమో ఒకసారి అర్థం చేసుకోండి. రైతులకు మేము అది చేస్తున్నాము, ఇది చేస్తున్నామని ★★ * పలుకుతున్నారే తప్ప......

MR.SPEAKER: It will not go on record. Please resume your seats. Listen to me. రామారావు గారూ, మీకు డైరెక్ట్‌గా మంత్రిగారి నుండి ఏమి సమాధానం కావాలి? మొట్టమొదటిసారిగా మీరు మాట్లాడుతున్నారని చెప్పారు క్వొశ్చన్ రూపంలో. అందుకని ప్రశ్న అడగండి. ప్రశ్న డైరెక్ట్‌గా అడగండి, స్పీచ్ వద్దండి.

---

* Expunged as ordered by the Chair.

శ్రీ టి.వి. రామారావు : అధ్యక్షా, సమస్యలు ఎక్కువ వున్నప్పుడు, సమస్య మీద సమస్య చెప్పేటప్పుడు సుదీర్ఘంగా అనిపిస్తుంది. ఇది స్పీచ్ కాదండి.

మిస్టర్ స్పీకర్ : సుదీర్ఘం కాదండి, 1,2,3 అట్లా ప్రశ్నలు డైరెక్ట్‌గా అడగండి.

శ్రీ టి.వి. రామారావు : మొదటి ప్రశ్న అయితే ఒక విత్తనం బదులు వేరొక విత్తనం ప్రభుత్వ సంస్థ అయినటువంటి ఏపియస్‌యస్‌డిసి సప్లయ్ చేసిందా, లేదా? చేస్తే ఆ పంట ఎంత నష్టం జరిగింది? ఏ ఊరిలో జరిగింది, అది తెలుసా? అన్నదేవరపేటలో జరిగింది. సీనియర్ సైంటిస్ట్‌ల దగ్గర నుండి అలాగే సంబంధిత అధికారులు అందరూ కూడా సర్టిఫై చేసి ఈ పంట నష్టం జరిగింది అని రికార్డ్‌డ్‌గా, లిఖితపూర్వకంగా సంతకాలు పెట్టించినటువంటి రికార్డును సబ్‌మిట్ చేస్తున్నాము. ఆ విషయం మన మంత్రిగారికి తెలిసిందా? దగ్గర, దగ్గర ఎకరానికి 30 వేల రూపాయలు ఆదాయం రైతులకు వచ్చే అవకాశం వుండగా వేసిన పంటను తియ్యడానికి ఎంత ఖర్చు అవుతుందో, తియ్యడానికి కూడా అదే ఖర్చు అవుతుందనే విధానం వున్నప్పుడు నష్ట పరిహారం 20 వేల రూపాయలు రైతులు డిమాండ్ చేస్తే ఆ నష్టపరిహారం ఇచ్చారా? అలాంటిది ఇచ్చే ఆలోచన వుందా? వారు చెప్పాలి. ఇది మేము, రైతులమందరమూ కూడా.........

( అంతరాయం )

మీరు దయచేసి అల్లరి చేయకండి. మేము యన్‌జి రంగా యూనివర్శిటీ వారికి లిఖితపూర్వకంగా రాశాం, అక్కడ నుండి వచ్చిన తరువాత ఇస్తామని అన్నారు. జరిగిన దానికి వారు కూడా పిల్లి మీద ఎలుక, ఎలుక మీద పిల్లి లాగా ఇద్దరూ రెండు డిపార్టుమెంట్స్ కూడా దెబ్బలాడుకుంటున్నాయి. ఎంత శోచనీయమో ఒకసారి ఆలోచించండి.

( అంతరాయం )

నష్టపోయారు వారు, రైతులకు మీలా వ్యాపారాలు లేవు, దయచేసి వినండి. నష్టపరిహారం ఏ డిపార్టుమెంట్, ఏ యూనివర్శిటీ ఇస్తుంది. లేదా ఏపియస్‌యస్‌డిసి ఇస్తుందా? అనే విషయం రైతులకు అనవసరం. వాళ్లు కోరిన విధంగా 20 వేల రూపాయల నష్టపరిహారాన్ని ......

( అంతరాయం )

అధ్యక్షా, ఒక ముఖ్యమైన విషయం మన మినిష్టరు గారికి చెప్పదలచాను. మొత్తం తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలో 1 లక్షా 40 వేల ఎకరాలలో పంట పోయిన మాట వాస్తవం. ఆ యొక్క పంటకు ఇవ్వవలసినటువంటి పరిష్కారం వేరే విషయం. నేను ఎత్తుతున్నటువంటి విషయం కేవలం 20 మంది రైతులకు 92 ఎకరాలలో జరిగినటువంటి నష్టం ఇది. కారణం ఏమంటే ఒక విత్తనం బదులు వేరొక విత్తనాన్ని ప్రభుత్వ సంస్థ అయినటువంటి ఏపియస్‌యస్‌డిసి ఇచ్చింది. ఆ విషయం మంత్రిగారికి తెలియక పోవడం ఎంత శోచనీయమో ఒకసారి అర్థం చేసుకోండి.

MR.SPEAKER: Do not jump to conclusions. Please take your seat. మినిస్టరు గారు ఆన్సర్ చేస్తారు.

ఉ.**9.20**

శ్రీ బండారు సత్యానంద రావు(కొత్తపేట): సార్, మా గోదావరి జిల్లాలలో రెండవ పంటకు సాగునీరు లేకపోవటం వల్ల ప్రత్యామ్నాయ పంటగా మినుముల పంటను ప్రభుత్వం ప్రోత్సహించటం జరిగింది. అయితే ఖరీఫ్‌లో వేయాల్సిన ఎల్‌బీజీ 645 విత్తన వెరైటీని రబీలో సరఫరా చేయటంవల్లనూ, ఆ విత్తనాలు సరిగా మొలకెత్తకపోవటం వల్లనూ ఆ పంట వేసిన రైతులందరూ నష్టపోవటం జరిగింది. అయితే దేశవాళీ విత్తనాలు వేసిన రైతులకు పంట బాగా వచ్చిందని ఆ రైతులు చెబుతున్నారు. ఆ విషయం ప్రభుత్వ దృష్టికివచ్చిందా? అదేవిధంగా ఆంధ్ర ప్రదేశ్ సీడ్స్ కార్పోరేషన్ ద్వారా సరఫరా చేయబడిన విత్తనాల ద్వారా రైతులు ఎకరాకు పదివేల రూపాయల చొప్పున పెట్టుబడి పెట్టి నష్టపోయారు కాబట్టి దానికి ప్రభుత్వం బాధ్యత వహించి ఆ పంట వేసి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించి ఆ రైతులను ఆదుకోవటానికి తగిన చర్యలు తీసుకోవాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ వి.శివరామరాజు(ఉండి): అధ్యక్షా, ఈ సంవత్సరం వర్షపాతం తక్కువగా ఉండటం వల్ల ఉభయ గోదావరి జిల్లాలలో ప్రభుత్వం మినుముల పంటను ప్రత్యామ్నాయ పంటగా ప్రోత్సహించటం జరిగింది. అందుకుగాను ఎల్‌బీజీ 645 విత్తనాన్ని 50 శాతం సబ్సిడీతో రైతులందరికీ ఇవ్వటం జరిగింది. రైతులందరూ పంట వేసుకున్న తరువాత పల్లాకు తెగులు వచ్చి పంటంతా పూర్తిగా నష్టపోవటం జరిగింది. ఈ విషయాన్ని డిడిఆర్‌సి లో మంత్రి గారి దృష్టికి తీసుకువచ్చి తక్షణమే రైతులను ఆదుకోవలసిన ఆవశ్యకత గురించి తెలియజేయటం జరిగింది. రైతులంతా నష్ట పరిహారం కోసం ఎదురు చూస్తున్నారు. రైతులకు నష్ట పరిహారం చెల్లించి రైతులను ఆదుకునేందుకు ఏ విధమైన చర్యలు తీసుకోబోతున్నారోచెప్పాలని మీద్వారా గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీమతి వంగా గీతా విశ్వనాథ్(పిఠాపురం): థ్యాంక్యూ అధ్యక్షా, మా జిల్లాలో రెండవ పంటకు సాగు నీరు లేనందువల్ల ప్రత్యామ్నాయంగా అపరాల సాగుకు రైతులు ముందుకు వచ్చిన సందర్భంలో ప్రభుత్వంసరఫరా చేసిన ఎల్‌బీజీ 645 మినుము విత్తనాలను నాటడం వల్ల వాటికి వచ్చిన యెల్లో మొజాయిక్ వైరస్ అనే పల్లాకు తెగులు వల్ల ఆ పంట వేసిన వేల ఎకరాలలో పంట నష్టపోయిన రైతులందరూ తీవ్ర ఆందోళనతోనూ, ఆవేదనతోనూ ఉన్నారు. కాని దేశవాళీ విత్తనాలు సేకరించుకొని వేసుకున్న రైతుల పంట మాత్రం చాలా చక్కగా ఉంది కాబట్టి ఇది పూర్తిగా ప్రభుత్వం సరఫరా చేసిన విత్తనాల వల్ల వచ్చిన నష్టం. దీనికి ప్రభుత్వం పూరిగా బాధ్యత వహించాల్సిన అవసరముంది. దేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మినుము పంట సాగులో అగ్రస్థానంలో ఉందని నివేదికలు చెబుతున్నాయి. ఈ మినుము పంట నష్టం తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి మరియు గుంటూరు జిల్లాలలో మొత్తం మూడు లక్షల ఎకరాల్లో సుమారు రూ. 550 కోట్ల వరకు ఉంటుందని అంచనా వేయటం జరిగింది ఈ నష్టాన్ని అట్లాగే వదిలేయకుండా, మేం సరఫరా చేసిన విత్తనాల వల్ల కాదని చెప్పి తప్పించుకోకుండా నష్టపోయిన రైతులందరికీ నష్ట పరిహారం అందించి ఆ రైతులను ఆదుకోవాలని మంత్రి గారిని కోరుతున్నాను. ఈ సమావేశాలలోనే వచ్చిన ఒక ప్రశ్న సందర్భంగా ఈ విషయం

ప్రస్తావించినప్పుడు దానికి సంబంధించి ప్రిలిమినరి రిపోర్టు వచ్చిందని, దానిపై తాము శాటిస్ఫై అవలేదని, ఫుల్‌ఫ్లెజ్డ్ రిపోర్టు వచ్చిన తరువాత తప్పనిసరిగా దానిపై తగిన చర్యలు తీసుకుంటామని మంత్రిగారు చెప్పడం జరిగింది. జరిగిన నష్టాన్ని మంత్రి గారు కూడా జిల్లలో పర్యటించి చూడటం జంరిగింది. కాబట్టి నష్ట పోయిన రైతులకు పరిహారం చెల్లించి ఆ రైతులను ఆదుకోవాలని మీద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.(మైకు ఆగిపోయింది) అధ్యక్షా, ఒక్క నిమిషం.......

మిస్టర్ స్పీకర్ః మంత్రి గారి సమాధానం తరువాత మాట్లాడండి.....

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డిః అధ్యక్షా, దాదాపు 25 నిమిషాలు ప్రశ్నల వర్షం కురిపించారు. తూర్పు మరియు పశ్చిమ గోదావరి జిల్లాలలో ఎన్నడూలేనటువంటి బాధాకరమైన పరిస్థితి ఏర్పడింది. ఏమిటంటే గోదావరి నది క్రింద దాదాపు మూడు లక్షల హెక్టార్లలో వరి పంట వేయవలసి వుండగా సఫిషియంట్‌గా నీరు లేని కారణంగా కేవలం లక్షా 60 లేదా లక్షా 70 వేల ఎకరాల్లో మాత్రమే వరి పంట వేయడం జరిగింది. మిగిలిన ప్రాంతాలో ప్రత్యామ్నాయ పంటలు వేయాలని అప్పటికప్పుడు తీసుకున్న నిర్ణయం కారణంగా మెయిజ్ కాని, గ్రీన్‌గ్రామ్ కాని, బ్లాక్ గ్రామ్ కానీ వేయాలని రైతులలో కూడా అవేర్‌నెస్ తీసుకురావడం జరిగింది. అయితే రైతుల్లో పెద్దయెత్తున బ్లాక్ గ్రామ్ పంటకు డిమాండ్ రావడంతో వాటికి సంబంధించిన సీడ్స్ దాదాపు 14 వేల క్వింటాళ్లు సప్లయర్స్ నుండి ఇప్పించగలిగాము. ఇంకా షార్టేజ్ ఉండడం వల్లనూ, టైం కూడా తక్కువగా ఉండడం వల్లనూ గుంటూరు, కృష్ణా జిల్లాల కలెక్టర్లకు డీసెంట్రలైజ్‌చేసి, వాళ్లకే డబ్బిచ్చి రైతుల ద్వారా విత్తనాలు ప్రొక్యూర్ చేసి, సీడ్స్ కార్పోరేషన్ ద్వారా ప్రాసెస్ చేసి సీడ్స్‌ను సరఫరా చేయడం జరిగింది. ఇందులో ఎల్‌బీజీ645, టీ9,ఎల్‌బీజీ752 మరియు టిఎయు1 (అనేది కేవలం మూడు వందల క్వింటాళ్లు) .... అనే మూడు నాలుగువెరైటీలు..... ఈ విధంగా మొత్తం 33 వేల క్వింటాళ్ల విత్తనాలను 50 శాతం సబ్సిడీతో రైతాంగానికి ఇవ్వడంజరిగింది. రైతులు పంట వేసిన తరువాత దానికి ఎల్లో మొజాయిక్ వైరస్ వ్యాపించించిందని మాకు సమాచారం వచ్చిన తరువాత జిల్లాలలో డాగ్ సెంటర్స్, అక్కడి సెంటిస్ట్స్, డిపార్టుమెంటు వారు, క్షేత్రస్థాయి అధికారులు ఇది గమనించడం జరిగింది. అంతకుముందు విత్తనం వేసేటప్పుడు కూడా క్షేత్రస్థాయి అధికారులు ఆ పంట విషయంలో తీసుకోవలసిన ప్రివెంటివ్ స్టెప్స్ గురించి కూడా చెప్పడం జరిగింది. కృష్ణా, గుంటూరు జిల్లాలతో పోలిస్తే తూర్పు మరియు పశ్చిమ గోదావరి జిల్లాలో ఈ ఎల్లో మొజాయిక్ వైరస్ చాలా ఎక్కువగా వచ్చింది. జిల్లా స్థాయిలో సైంటిస్టుల నుండి, అధికారుల నుండి రిపోర్టు వచ్చిన తరువాత మళ్లీ మా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ గారికి, మా కమీషనర్ గారికి కూడా చెప్పి ఇక్కడి నుండి ఎక్స్‌పర్ట్స్ టీమ్‌ను పంపడం జరిగింది. ఫైనల్‌గా వాళ్లిచ్చిన రిపోర్టు మేరకు ఎల్లో మొజాయిక్ వైరస్ అనేది విత్తనం ద్వారా వచ్చింది కాదని, ఇది ఒక పురుగు ద్వారా, అంటే వైట్ ఫ్లై ద్వారా వచ్చేదే కాని విత్తనం ద్వారా మాత్రం వచ్చింది కాదని, విత్తనం సబ్ స్టాండర్డ్ వల్ల కాదని, ఇది ఫెయిల్యూర్ ఆఫ్ క్రాప్ వల్ల వచ్చింది తప్పితే ఎల్లో మొజాయిక్ వైరస్ వల్ల వచ్చింది కాదని వారు నిర్ధారించడం జరిగింది. సైంటిస్టులు ఇచ్చిన రిపోర్టును ఒకసారి చూస్తే తూర్పు, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం మొత్తం ఈ ఐదు జిల్లాలలోని రెండు లక్షల 56 వేల హెక్టార్లలో ఈ పంటను సాగు చేస్తే, అందులో 50 శాతానికి మించి నష్టపోయిన విస్తీర్ణం 35 వేల 410 హెక్టార్లు రైతులు నష్టపోయారు. టోటల్ ఎన్యుమరేషన్ చేయడం జరిగింది. ఆ వివరాలు కూడా వచ్చాయి అందులో తూర్పు,, పశ్చిమ గోదావరి జిల్లాలలో ఎక్కువగా ఉంది. కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాలలో చాలా నామినల్‌గా ఉంది. అయితే మొత్తం 35 వేల హెక్టార్లలో పంట నష్టం జరిగింది. అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లు ఈ ఎల్‌బీజీ645 అనేది ఎల్లో మొజాయిక్ వైరస్‌కు తట్టుకునే వంగడం కాదు. కాని కృష్ణా,

గుంటూరు జిల్లాలో ఇది 2001లో రిలీజ్ అయిన వెరైటి. దీనిని ఖరీఫ్‌లోనూ, రబీలోనూ వేస్తారు. అప్పుడప్పుడు వచ్చినా పెద్దయెత్తున నష్టం కలిగిన సందర్భాలు లేవు. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలో మొదటిసారిగా మినుము పంట సాగుచేయవలసిన అవసరం వచ్చింది. అందువల్ల సరఫరా చేయడం జరిగింది. మొన్ననే నేను, గవర్నర్ గారు, స్వామినాథన్ గారు ఆ యూనివర్సిటీకి వెళ్లినప్పుడు అడగడం జరిగింది. వాళ్లు చెప్పిందేమిటంటే ఎల్లో మొజాయిక్ వైరస్‌ను తట్టుకునే కొత్త వంగడం గత సంవత్సరమే రిలీజ్ చేశారు. అది ఎల్‌బిజీ752. ఆ విత్తనం రైతులకు అవసరమైనంత మేరకు లేదు. ఇంకా రాబోయే ఒకటి, రెండు సీజన్లలో ఈ ఎల్లో మొజాయిక్ వైరస్‌ను తట్టుకునే వంగడాన్ని రైతులకు అవసరమైనంత మేరకు తయారు చేయవచ్చు. ఇక గౌరవ సభ్యులు ఒకటి జనరల్‌గా అడిగారు. దయచేసి ప్రశ్నకు సమాధానాన్ని ఒకసారి చూసుకోమని కోరుతున్నాను.

ఉ.9.30

whether it has been brought to the notice of the Government that spurious seeds are supplied to farmers? అందుకు నేనేమి చెప్పానంటే అటువంటివి ప్రభుత్వం దృష్టికి వచ్చినపుడు చర్యలు తీసుకొంటున్నామని చెప్పాను. రెండో ప్రశ్న if so, number of cases booked and action taken by the Government in this regard. నేనేమి చెప్పానంటే ఎనిమిది మందిని అరెస్ట్ చేశామని, తొమ్మిది కేసులు పెట్టామని, అయిదుగురి లైసెన్సులు సస్పెండ్ చేశామని చెప్పాను. 1798 లక్షల విలువైన పద్దెనిమిది వేల క్వింటాళ్లను నిలుపుదల చేశామని చెప్పాను. It is in general not in particular మూడవ ప్రశ్నగా వారు ఏమి అడిగారంటే, మినుము విత్తనాలలో కల్తీ విత్తనాలు ఇచ్చారా అని అడిగారు. నేను లేదన్నాను. లేదని ఎందుకు అన్నానంటే వంగా గీతగారు ఇంతకు ముందు కూడా అడిగారు. ఆరోజు సమాధానం చెప్పలేకపోయాను. ఎందుకంటే let me get the authentic information from the University. అందుకోసం లేదని చెప్పాను. నాల్గవ ప్రశ్నగా వారేమి అడిగారంటే steps taken on spurious seeds అన్నప్పుడు it does not arise అన్నాను. అయినా, ఇది ఒక కలామిటీ. wide spreadగా అంతగా వచ్చినప్పుడు it is a calamity. వరదలు వచ్చినా, మరొకటి వచ్చినా, కరవు వచ్చినా గతంలో ప్రభుత్వం సహాయం చేసిన సందర్భాలు ఉన్నాయి. కలామిటీ రిలీఫ్ ఫండ్ నుంచి నిబంధనల ప్రకారం నష్టపోయిన రైతులకు నష్టపరిహారం తప్పకుండా ప్రభుత్వం అందిస్తుందని మీద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ రావుల చంద్రశేఖరరెడ్డి (వనపర్తి): అధ్యక్షా, పార్ట్-1లో మొదట "ఏ" మరియు "బి" ప్రశ్నలకు మంత్రిగారు సమాధానం చెప్పారు. తొమ్మిది కేసులు పెట్టామని, ఎనిమిది మందిని అరెస్ట్ చేశామని చెప్పారు. 5 లైసెన్స్‌లు తీసివేశామని చెప్పారు. ఒక విషయం మంత్రిగారి దృష్టికి మీద్వారా తెస్తున్నాను. కర్నూలు, కడప, మహబూబ్‌నగర్ జిల్లాలో వేరుసగ విత్తనానికి సంబంధించి చాలా చోట్ల అవకతవకలు జరిగినట్లుగా దాదాపు నలభైకి పైగా మండలాలలో అటువంటివి పట్టుకున్నట్లుగా తెలిసింది. రైతుల దగ్గర విత్తనాలను తక్కువ ధరకు కొని అదే విత్తనాన్ని ప్రభుత్వానికి ఎక్కువ ధరకు అమ్మి, తిరిగి రైతులకు ఆ విత్తనాలను విక్రయించడం అనేక ప్రాంతాలలో పుంఖాను పుంఖాలుగా జరిగాయి. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం ఈ విషయంలో విచారణ కూడా జరిపింది. విచారణలో వెలుగుచూసిన విషయాలు ఏమిటో చెప్పాలి. ఎంత మందిపై కేసులు పెట్టారు? ప్రత్యేకించి మహబూబ్‌నగర్, కర్నూలు, కడప జిల్లాల్లో ఈ విధంగా జరిగినట్లుగా సమాచారం ఉంది. ఈ విషయంలో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం తీసుకొన్న చొరవ గానీ, ప్రభుత్వ పరంగా మీరు

తీసుకొన్న చర్య గానీ వేరుశనగ విత్తనం విషయంలో ఏమి చేశారో ప్రభుత్వం చెప్పాలి. రైతుల దగ్గర నకిలీ స్లిప్స్‌తో తీసుకొన్న విత్తనాలను రీసైకిల్ చేయడం లాంటివి ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? వాస్తవంగా ఎన్ని కేసులు పెట్టారు? సీజర్ ఏమైనా ఉందా? వీటికి సంబంధించి సమాధానాలు చెప్పాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ టి.బాలరాజు (పోలవరం): అధ్యక్షా, మా పశ్చిమ గోదావరి జిల్లాలో గత ఏడాది కరవు, అనంతరం అధిక వర్షాలవల్ల పంట నష్టం జరిగింది. ఇప్పటివరకు ఆ విధంగా నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ అందలేదు కాబట్టి మంత్రిగారు ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని మా జిల్లాలో నష్టపోయిన పంటకు త్వరలోనే ఇన్‌పుట్ సబ్సిడీ అందించవలసిందిగా మీద్వారా కోరుతున్నాను.

శ్రీ జి.వి.ఎస్.ఆర్ ఆంజనేయులు (వినుకొండ): అధ్యక్షా, గుంటూరు జిల్లాలో అనేక చోట్ల గంగావతి కంపెనీ నకిలీ వరి విత్తనాలు అమ్మడం జరిగింది. ఈ విషయమై జిల్లా కలెక్టర్ సమక్షంలో జిల్లా అధికారులు కంపెనీ ప్రతినిధులను పిలిచి నష్టపోయిన రైతులకు ఎకరాకు ఆరు వేల రూపాయల చొప్పున నష్టపరిహారం ఇవ్వడానికి కంపెనీ అధికారులను ఒప్పించడం జరిగింది. కానీ ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా సదరు కంపెనీ చెల్లించలేదు. దానిపై ఇంతవరకు ఎలాంటి పురోగతి లేదు. అంతే కాకుండా గతంలో విత్తనాలను సరఫరా చేసే కంపెనీలతో ఎంఓయూ కుదుర్చుకునేవారు. ఆ ఒప్పందం వలన రైతులకు రక్షణ ఉండేది. ప్రైవేట్ కంపెనీలనుంచి పెద్దఎత్తున డిపాజిట్‌ను ప్రభుత్వం కలెక్ట్ చేసేది. రైతులకు ఆ విత్తనాల వలన పంట నష్టం జరిగితే ఆ డిపాజిట్ మొత్తం నుంచి రైతులకు నష్టపరిహారం చెల్లించేందుకు వీలుగా ఎంఓయూ ఒప్పందం ఉండేది. ప్రైవేట్ కంపెనీలనుంచి డిపాజిట్‌ను అందుకోసం సేకరించడం జరిగింది. అయితే ఈ మధ్య కాలంలో ప్రభుత్వానికి, విత్తన సరఫరా కంపెనీలకు మధ్య అలాంటి ఎంఓయూ లేకపోవడం వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. రైతులకు సరైన న్యాయం జరగడంలేదు, నష్టపరిహారం అందడంలేదు. నేను మీద్వారా మంత్రిగారిని కోరేదేమంటే, విత్తన కంపెనీలతో ఎంఓయూ చేసుకొని డిపాజిట్‌ను ఆయా కంపెనీల నుంచి తీసుకోవాలి. ఒకవేళ రైతులకు నష్టం జరిగితే నష్టపరిహారం అందించేందుకు అంగీకరించిన వారినే మార్కెట్‌లోకి అనుమతించవలసిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పి.రామాంజనేయులు (భీమవరం): అధ్యక్షా, పశ్చిమ గోదావరి జిల్లాలో రెండవ పంటకు నీరు అందనందున కొంత ప్రాంతంలో మినుమును సాగు చేశారు. ఆ పంటకు ఎల్లో మొజాయిక్ తెగులు సోకడం వలన పంట పూర్తిగా దెబ్బ తిన్నది. కానీ ఈ విషయంలో సభ్యులందరూ ఒక విషయాన్ని గ్రహించాలని కోరుతున్నాను. ఒక ఎకరం మినుము సాగు చేస్తే వచ్చే దిగుబడి నుంచి నలభై, యాభై వేల రూపాయల ఆదాయం వస్తుందని అంటున్నారు. నలభై, యాభై వేల రూపాయలు ఎకరం మినము ద్వారా వస్తే, పశ్చిమ గోదావరి జిల్లాలో ఒక్క ఎకరాలో కూడా వరి పంట సాగు చేయరు. సభ్యులు వాస్తవాలు మాట్లాడాలి. ఆ విధంగా ఎకరాకు నలభై, యాభై వేల రూపాయల ఆదాయం మినుము పంట ద్వారా వస్తే, ప్రతి రైతు కూడా మినుము పంట వేస్తారు తప్ప ఒక్క రైతు కూడా వరి సాగు చేయడు. మా ప్రాంతంలో ఇరవై శాతం విస్తీర్ణంలో మాత్రమే మినుము సాగు చేస్తారు. తతిమా ప్రాంతంలో వరి మాత్రమే సాగు చేస్తారు. ఈ సంవత్సరం నీరు తక్కువగా ఉండడంవలన రైతులను ప్రోత్సహించి మినుము విత్తనాలను ప్రభుత్వం సరఫరా చేసింది. నాణ్యతా లోపం ఉందనే విషయం ఇంతవరకు తెలియలేదు. ఎల్లో మొజాయిక్ వైరస్ రావడం వలన పంట నష్టపోవడం జరిగింది. గతంలో మా జిల్లాలో మంత్రిగారు సమీక్ష నిర్వహించినపుడు ఈ ప్రస్తావన రాగానే నిజానిజాలు

తెలుసుకొని రైతులకు నష్టపరిహారం ఇప్పించే ఏర్పాటు చేస్తామని చెప్పారు. దయచేసి మన సభలోని సభ్యులు వాస్తవాలు మాట్లాడాలని మరోసారి మీద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎం .ఎన్.ప్రసాదరాజు(నర్సాపురం) : అధ్యక్షా, గోదావరి జిల్లాలో డెల్టాకు సంబంధించి గోదావరి నదిలో సరిపడినంతగా నీరు లేకపోవడం వలన కొంత విస్తీర్ణంలో మినుము పంట వేయడం జరిగింది. నీరు అందించని ఆయా ఏరియాలలో హార్టికల్చర్ శాఖద్వారా మినుము, పెసర లాంటి ఇతర విత్తనాలను అందించడం జరిగింది. కానీ మినుము పంట వేసిన రైతులందరూ కూడా ఎల్లో మొజాయిక్ వైరస్ రావడంవలన తీవ్రంగా నష్టపోయారు. అందువలన ఆ రైతులను వెంటనే ఆదుకోవలసిన అవసరముంది. అదే విధంగా, ఆ ప్రాంతంలో మరో పంట సాగు చేయడానికి సరిపడినంత సమయం ఉంది కాబట్టి వారికి ఆరుతడి నీరు అందించి, వారికి మరలా ఒకసారి పిల్లిపెసర తదితర విత్తనాలను ఇచ్చి ఆ రైతులు మరో పంట వేసుకొనే విధంగా నీటిని అందించవలసిందిగా మీద్వారా కోరుతున్నాను. గత సంవత్సరం కూడా పంట నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీని ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. కానీ ఇంకా ఆ రైతులకు ఆ సబ్సిడీ అందలేదు. తప్పకుండా గతంలో ప్రకటించిన ఇన్‌పుట్ సబ్సిడీని వెంటనే రైతులకు అందజేయాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ అంబటి బ్రాహ్మణయ్య (అవనిగడ్డ): స్పీకర్ సర్, మంత్రివర్యులు వారి సమాధానంలో ఎల్లో మొజాయిక్ తెగులు విత్తనాల ద్వారా రాదని చెప్పారు. ఎల్‌బిజి 645 రకం ఎల్లో మొజాయిక్ తెగులును తట్టుకోలేదని చెప్పారు. కానీ ఎల్‌బిజి 752 రకం ఈ తెగులును తట్టుకుంటుందని చెప్పారు. విత్తనం ద్వారా ఎల్లో మొజాయిక్ తెగులు రాదని మంత్రిగారు చెబుతున్నారు. మరలా మంత్రివర్యులే ఫలానా విత్తనం అనగా ఎల్‌బిజి 645 రకం ఈ తెగులును తట్టుకోలేదని చెబుతున్నారు. ఇది కాంట్రడిక్టరీ. ఏ విత్తనం ఆ తెగులును తట్టుకుంటుంది, ఏ విత్తనం తట్టుకోలేదని కాదు. నేను కూడా రైతుగా మినుము పంటను సాగు చేస్తున్నాను. 752 రకానికి కూడా విత్తనం ద్వారా స్వల్పంగా ఎల్లో మొజాయిక్ తెగులు వచ్చింది. It may not be correct, but it is my opinion. యాభై శాతం సబ్సిడీ ద్వారా రైతులకు మీరు విత్తనాలు అందిస్తున్నప్పుడు మీరు నిర్ణయించిన ధర క్వింటాలుకు ఎంత? సుమారుగా నాలుగు వేల రూపాయలకు పైన. 3,600 రూపాయల సబ్సిడీతో రైతులు మీరు విత్తనాలు అందచేశారు. కృష్ణా జిల్లాలో అనేక చోట్ల జరిగిన సంఘటన. ఏ రేటుకు ఉన్నాయనేది మంత్రివర్యులు మీద్వారా సమాధానం ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను.

ఉ.9.40

శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ (పొన్నూరు) : స్పీకర్ సార్, ప్రత్యేకించి ఈ ప్రశ్నలో తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో రబీ పంటలో గోదావరి నీళ్లు రావు కాబట్టి alternative crops క్రింద మినుము, పెసర ఇటువంటి పంటలు వేసుకోమని ప్రభుత్వమే ప్రోత్సహించిందని మంత్రి గారు చెప్పారు. మినుము విత్తనాలు సరఫరా చేసామని చెప్పారు. మంత్రి గారి సమాధానంలోనే ఒక వైపు 645 వెరైటీ ఏదైతే ఉందో ఎల్లో మొజాయిక్ వైరస్‌ను తట్టుకోలేదని చెబుతున్నారు. కానీ మంత్రి గారు చెప్పిన సమాధానంలోనే 645 వెరైటీ ఏపీ సీడ్స్ ద్వారా మేమే సప్లై చేశామని చెబుతున్నారు. ఆ పర్టిక్యులర్ వైరస్ తట్టుకోలేనప్పుడు ఆ విత్తనాలు ఎందుకు సరఫరా చేశారనేది స్పష్టం చేయవలసిన అవసరం ఉంది. కృష్ణా, గుంటూరు జిల్లాల్లో వరి తరువాత మినుములు వేయడం ఆనవాయితీ. కానీ తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో మొట్టమొదటి సారి మినుము పంట వేయడం జరిగింది. దాదాపు 1 లక్షా 66 వేల ఎకరాల్లో ఈ పంటను వేశారు. ఆ వేసిన పంట కూడా ఎక్కువ భాగం ఏపీ

సీడ్స్ ద్వారా ఇచ్చిన విత్తనాల ద్వారా వేసిన పంట. అటువంటప్పుడు దీని మీద ప్రభుత్వానికి బాధ్యత లేదు అన్నట్లు మంత్రి గారు మాట్లాడటం సరైనది కాదు. ఎందుకంటే పెట్టుబడి పోయిందీ, రాబడీ పోయింది.

ఒక సభ్యుడు చెప్పారు, 40 వేలు వస్తే మావాళ్లు వేయరు అని చెప్పారు. మళ్లీ ఆ సభ్యుడే మా దగ్గర వరి తప్పితే ఇంకొక పంట వేయడానికి వీలు లేదని చెబుతున్నారు. వరి పంట వేయడానికి తప్పితే మినుము పంట వేయడానికి వీలు లేదు కాబట్టే ఇప్పుడు కూడా ఆ ప్రాంతాల్లో దాల్వా మాత్రమే పండిస్తున్నారు. అటువంటి ప్రత్యేకమైన పరిస్థితుల్లో మీరు విత్తనాలు సరఫరా చేసినప్పుడు ప్రభుత్వానికి బాధ్యత లేదా? మేము ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది, మీ ద్వారా ఇచ్చిన విత్తనాల వల్ల ఈ వైరస్ సోకి రైతులు నష్టపోయారు కాబట్టి ప్రభుత్వం దానికి బాధ్యత వహించి.... మంత్రి గారు ఇదేదో ప్రెస్ ద్వారా వచ్చింది మాకు బాధ్యత లేదంటున్నారు. అధ్యక్షా, నేను మంత్రి గారి దృష్టికి తీసుకు వచ్చేది, కొన్ని చోట్ల 645 అనే వైరైటీ ఖరీఫ్ వెరైటీ. కొన్ని చోట్ల ఆ విత్తనాలను ఇచ్చినందువలన నష్ట పోయారు కాబట్టి ఆ విత్తనాలు ఇవ్వకూడదని అగ్రికల్చర్ యూనివర్సిటీ వారు సజెస్ట్ చేస్తున్నారు.

MR.SPEAKER : Please conclude.

శ్రీ దూళిపాళ్ల నరేంద్ర కుమార్ : ఏపీ సీడ్స్ వాళ్లు యూనివర్సిటీకి లీగల్ నోటీస్ ఇచ్చారు. మీరు 742 ఇవ్వాల్సింది పొరపాటున 645 వెరైటీ ఇచ్చారు, మాది బాధ్యత కాదని యూనివర్సిటీ వాళ్లు రాసిన పత్రాలు ఇక్కడ ఉన్నప్పుడు, మంత్రి గారు ఈ నష్టానికి బాధ్యత వహించి ప్రభుత్వ పరంగా నష్ట పరిహారం ఇస్తారా లేదా? ఈ సభలో స్పష్టం చేయవలసిన అవసరం ఉంది. బయట స్టేట్మెంట్లు ఇవ్వడం కాదు, ఖచ్చితంగా ఈ సభలో ఒక స్టేట్మెంట్ ఇచ్చి రైతులను ఆదుకునే విధంగా ఒక స్పష్టమైన ప్రకటన చేయాలని మేము డిమాండ్ చేస్తున్నాము.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి : అధ్యక్షా, మరొకసారి కూడా నేను గౌరవ సభ్యులకు at the cost of repetition చెప్పదలచుకున్నాను. 645 అనే వెరైటీ 2001 సంవత్సరంలో విడుదలైన సీడ్. ఇద విస్తృతంగా పండిస్తున్న వెరైటీ. మా మిత్రులు నరేంద్ర కుమార్ గారికి కూడా తెలుసు. వాళ్ల జిల్లాలో గానీ, కృష్ణా జిల్లాలో గానీ, ప్రకాశం జిల్లాలో కానీ ఇక్కడంతా ఎక్కువగా పండిస్తున్నటువంటిది. ఎల్లో మొజాయిక్ ఎక్కువ susceptible. యూనివర్సిటీ వాళ్లు దానికి ప్రత్యామ్నాయమైన విత్తనాన్ని తీసుకొని రావడానికి ప్రయత్నం చేసి 752 అనే వెరైటీని గత సంవత్సరంలోనే తీసుకొని రావడం జరిగింది. ఈ 645 అనేటువంటిది though it is susceptible for yellow mosaic virus, కొంత కంట్రోల్ గానే చేసుకోగలిగారు. బాగానే వస్తున్నది. ఇప్పటికీ కూడా it is a very popular variety. ఈనాటికి కూడా రాష్ట్రంలో the most popular variety in Black Gram is 645. No one can dispute that. మనం వేస్తున్న విస్తీర్ణంలో 80 శాతం ఈ వెరైటీనే వేస్తున్నాం. It is a fact. తప్పడం లేదు. అది ఉంది కాబట్టే తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలో మొదటిసారి వేయవలసి వచ్చిందని చెప్పారు. We did promote it.

భారత ప్రభుత్వం నుంచి వచ్చిన అధికారులు కూడా ఒక ఆల్టర్నేట్ క్రాప్ అనే చొరవ దేశంలో ఎక్కడా తీసుకోలేదు, ఇక్కడ బాగా తీసుకున్నారు అనే మాట చెప్పారు. ఈ సీడ్ ప్రొక్యూర్మెంట్ రైతుల నుంచి తీసుకొని ప్రాసెస్ చేసి ఇవ్వడం జరిగింది. మాకు బాధ్యత లేదనడం లేదు. 645 వైరైటీకి ఎల్లో మొజాయిక్ వైరస్

వచ్చినా మరొకటి వచ్చినా బాధ్యత మాదే అంటున్నాం. లేకపోతే ఇంక ప్రభుత్వాలు ఉన్నదెందుకు? రైతుకు ఏదన్నా ఇబ్బంది వచ్చినప్పుడు వాళ్లకు అండగా వెళ్లి మరొకసారి దాన్ని నిరోధించ గలిగినటువంటి మరో రకమైన విత్తనాన్ని తీసుకొని రావడానికి పెద్దయెత్తున యూనివర్సిటీలకు రీసెర్చ్ కొరకు మేము సపోర్ట్ చేస్తున్నామని నేను సవినయంగా తెలియచేస్తున్నాను. That's what we are doing. మాకు బాధ్యత లేదని నేను పొరపాటున కూడా చెప్పలేదు. తప్పకుండా we will take the responsibility. How can we run away?

సబ్సిడీ ఎంతిచ్చారని పెద్దలు అడిగారు. దాదాపు 14 వేల క్వింటాళ్లు మా సీడ్ కార్పోరేషన్, ఏజెన్సీ, సప్లయర్స్ కొన్నారు. ఒక్కసారిగా వాళ్లు 9 వేలిస్తావా 10 వేలిస్తావా అని అడిగితే సీడ్ స్టాక్ లేదు. గోదావరిలో నీళ్లు రావని ఎవరూ ఊహించింది కాదు ఇన్ని లక్షల ఎకరాల్లో వేయవలసి వస్తుందని మేము కూడా ఎప్పుడూ ఊహించలేదు. మామూలుగా ప్లాన్ ఏదైతో ఉందో ఆ ప్లాన్‌కు సరిపడా సీడ్ ఉంది. 14 వేలైతే సరిపోయేది. తక్కువ వచ్చింది కాబట్టి మేము రైతుల దగ్గరకి వెళ్లవలసి వచ్చింది. ఎందుకు వెళ్లవలసి వచ్చిందంటే 7 వేలు సప్లై చేస్తామని సప్లయర్స్ బ్లాక్‌మెయిల్ చేసే పరిస్థితి వస్తే, nothing doing అని ఆ డబ్బు కలెక్టర్లకు ఇవ్వండి, కలెక్టర్లు రైతులతో కొంటారని చెబితే రూ.7 వేలతోనే రైతులతో నేరుగా కొని ఇవ్వడం జరిగింది. ఆరోజు మార్కెట్ రేటు కూడా అదే ఉంది. దాన్ని ప్రాసెస్ చేసి మేము రైతాంగానికి ఇవ్వడం జరిగింది.

వేరుశెనగ గురించి లాస్ట్ టైము కూడా వచ్చింది. మేము విజిలెన్స్‌కి అప్పజెప్పాం. విజిలెన్స్ నుంచి తొలి నివేదిక వచ్చింది. మేమేమీ రహస్యంగా దాచవలసిన అవసరం లేదు. ఒకటి, రెండు చోట్ల లారీలకు లారీలే.. లారీ నెంబరు ఉంది కానీ మేము వెరిఫై చేస్తే అది మోటర్ సైకిల్ నంబరు, ఒక ఆటో నెంబరు. ఎవరో చెబితే కాదు, మాకు విజిలెన్స్ ద్వారా తొలి సమాచారం వచ్చింది. గౌరవ ముఖ్యమంత్రి గారి దగ్గరకు నిన్నో, మొన్నో ఫైలు వెళ్లింది. మేము ఎవర్నీ ఉపేక్షించే సమస్యే లేదు. వాళ్ల మీద క్రిమినల్ చర్యలు తీసుకొంటాం. చట్టపరమైన అన్నీ చర్యలు తీసుకొంటాం. దానికి బాధ్యులైన అధికారుల మీద కూడా తప్పకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. We will not shield anybody.

రామారావు గారు, కొవ్వూరు ఎంఎల్ఏ గారు ఒక పర్టిక్యులర్ ప్రశ్న అడిగారు. సీడ్ ప్రొడక్షన్ కోసం యూనివర్సిటీ వాళ్లు తరువాత సీడ్ కార్పోరేషన్ వాళ్లు 69 క్వింటాళ్ల విత్తనం ఇచ్చారు దానికి ఎవరు కాంపెన్సేట్ చేస్తారు అని అడిగారు. గౌరవ సభ్యులకు నేను హామీ ఇస్తున్నాను. సీడ్ కార్పోరేషన్‌కి ఇప్పటికే ఆదేశాలు ఇచ్చాము. 69 క్వింటాళ్లకు సంబంధించి అక్కడ తప్పు జరిగింది. ప్రైవేట్ కార్పోరేషనే కాదు, ప్రభుత్వ కార్పోరేషన్ అయినా మేము వదిలే సమస్యే లేదు. సీడ్ కార్పోరేషన్ అయినా అక్కడ ఇవ్వవలసిన వెరైటీ కంటే ఇంకో వెరైటీ 69 క్వింటాళ్లు ఇచ్చారు కాబట్టి సదరు రైతాంగానికి ఇవ్వవలసిన వెరైటీ ఇవ్వడం జరుగుతుంది.

నకిలీ విత్తనం ద్వారా రైతు నష్టపోతే ప్రభుత్వం ఏ విధంగా ఆదుకుంటుందని గౌరవ సభ్యులు అడిగారు. గత 5, 6 సంవత్సరాలుగా రైతు ఎక్కడైతే నకిలీ విత్తనాల వల్ల మోసపోయారో అక్కడ తప్పకుండా మేము నష్ట పరిహారం ఇప్పిస్తున్నాము. ప్రైవేట్ కార్పోరేషన్ నుంచి ఇప్పిస్తున్నాం, సీడ్ కార్పోరేషన్ నుంచి ఇప్పిస్తున్నాం, ఎవర్నీ ఉపేక్షించే సమస్యే లేదు. గౌరవ సభ్యులకు నేను హామీ ఇస్తున్నాను. మీ ద్వారా రైతులను కూడా కోరుతున్నాను. దయచేసి మీరు కూడా చెప్పండి, ప్రతి రైతూ విత్తనం కానీ, పురుగు మందులు కానీ, ఎరువులు గానీ కొనే ప్రతి రైతూ విధిగా ఖచ్చితంగా బిల్లు పొందే విధంగా చూడండి. వాళ్ల దగ్గర బిల్లు ఉన్నట్లయితే అది తప్పని తేలితే యూనివర్సిటీ సైంటిస్టులను పంపుతాం, రైతు పంట వేసిన ఏ ఒక్క గింజా నకిలీ అని తేలితే ఆ రైతుకు ఈ ప్రభుత్వం అండగా ఉంటుందని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

(శ్రీ డి.నరేంద్ర కుమార్ మాట్లాడటానికి అవకాశం ఇవ్వమని కోరసాగారు)

ప్రశ్న నెం.112(1310)

MR.SPEAKER : Question No.1310 is postponed at the request of the Member. మంత్రి గారు వివరంగా సమాధానం చెప్పారు.

ప్రశ్న నెం.111(1865)(కొనసాగింపు)

శ్రీ దూళిపాళ్ల నరేంద్ర కుమార్ (మైక్ లేకుండా) : నష్ట పరిహారం గురించి చెప్పలేదు.

మిస్టర్ స్పీకర్ : చెప్పారు. మినిస్టర్ గారూ నష్ట పరిహారం గురించి చెప్పండి.

SRI N.RAGHUVEERA REDDY : I made it very clear. ఎంఎల్ఏలు ఉన్నారు, నేను కూడా క్షేత్ర స్థాయికి వెళ్లాను. అక్కడ కూడా చూసాను. రెండు జిల్లాలకు పర్సనల్‌గా మూడు రోజుల క్రిందట వెళ్లడం జరిగింది. నేను మరలా మాట్లాడితే మాటకు మాట పెరుగుతుంది గానీ గతంలో నేను రికార్డులన్నీ చూసాను. వరదలు వచ్చినప్పుడో, తుఫాన్లు వచ్చినప్పుడో, వర్షాభావం వచ్చినప్పుడో పంట నష్టపోతే ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చిన సందర్భాలు ఉన్నాయి గానీ ఈ pest attack తో వచ్చినప్పుడు ఇచ్చిన సందర్భం లేదు. అయినా కూడా కెలామిటీ రిలీఫ్ ద్వారా, it is also a calamity అని నేను నిన్ననే అధికార్లతో మాట్లాడి I had a detailed review with the Officers. ఢిల్లీలో కూడా మాట్లాడాము. కేంద్ర ప్రభుత్వం తో కూడా మాట్లాడాము. ఇదొక కెలామిటీ గానే ప్రభుత్వం గుమనించి కెలామిటీ రిలీఫ్ క్రింద వారికి ఇవ్వడానికి ఎంత అర్హత ఉందో అంత మొత్తం 35 వేల హెక్టార్లలో నష్టపోయిన ప్రతి రైతుకూ ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వడం జరుగుతుంది.

ఉ.9.50

(టి.డి.పి సభ్యులు లేచి మినిస్టర్ గారు నష్టపరిహారాన్ని గురించి చెప్పాలని కోరసాగారు)

MR.SPEAKER: All of you please resume your seats. మనం సుమారు పదిహేను నిమిషాల సమయాన్ని సంబంధిత ప్రశ్నకు కేటాయించాము. If you want to protest, you take the opportunity, otherwise you will leave it here. I think the Minister has answered elaborately. మీరు కూడా ఎలాబరేట్‌గా క్వశ్చన్స్ అడిగారు. I think more than 60, 70 సప్లిమెంటరీలు అడిగారు. I think we had enough discussion on this subject. If you want to protest, you use the opportunity and leave it here please.

శ్రీ దూళిపాళ నరేంద్ర కుమార్: అధ్యక్షా, మేము మంత్రిగారిని సూటిగా ఒక ప్రశ్న అడిగాము. 1.3.2010 తేదీన మంత్రిగారు ఫీల్డ్ విజిట్‌కి వెళ్లినప్పుడు మినుము పంటకు పల్లాకు తెగులు వచ్చినందుకు రైతులకు నష్ట పరిహారం ఇస్తామని బయట స్టేట్‌మెంటు ఇచ్చినట్లుగా పత్రికలలో వచ్చింది. మరి మంత్రి గారు

సభలోనేమో న్యాచురల్ కలామిటీ క్రింద ఇన్‌పుట్ సబ్సిడీ ఇస్తామని చెబుతున్నారు. మంత్రిగారు రైతులను అమాయకులు అనుకుంటే ఎట్లా? మంత్రి గారిని మేం స్పెసిఫిక్‌గా డిమాండ్ చేసేదేమిటంటే రైతులు ఎకరాకు అయిదు వేల రూపాయలకు పైబడి పెట్టుబడి పెట్టి నష్టపోయారు, అది కూడా గోదావరి డెల్టాలో మినుములు వేయడం మొట్ట మొదటిసారి. మీరు ఇచ్చిన విత్తనాల వల్ల రైతుల రాబడి పోయింది, లాభమూ పోయింది కాబట్టి మేం డిమాండ్ చేస్తున్నది రైతులకు నష్టపరిహారాన్ని చెల్లించమంటే మంత్రిగారు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వడమనేది చాలా ధారుణం. మంత్రిగారు రైతుల నష్టపరిహారానికి సంబంధించి బయట ఒక స్టేట్‌మెంట్ ఇస్తున్నారు, సభలో ఒక స్టేట్‌మెంట్ ఇస్తున్నారు. ఒకవైపేమో రైతులకు నష్టపరిహారం చెల్లించడం మా బాధ్యత అంటూ, రెండోవైపేమో మేమేమీ చెయ్యము, కేవలం ఇన్‌పుట్ సబ్సిడీనిస్తామంటున్నారు. మేము ఖచ్చితంగా A.P.Seeds Company నుంచి నష్టపరిహారాన్ని ఇప్పించమని డిమాండ్ చేస్తున్నాము లేదంటే ప్రభుత్వమైనా ఇవ్వాలి. ఈ విషయంపై మంత్రిగారు స్పందిస్తే సంతోషం. లేకపోతే రైతుల పేరుతో రైతు ప్రభుత్వమంటూ స్టేట్‌మెంట్లనిస్తూ నష్టపరిహారాన్నిస్తామని బయట చెప్పి, ఇప్పుడు నష్టపరిహారం గురించి ఒక్క మాట కూడా మాట్లాడకుండా చెప్పిన మాట చెప్పకుండా రైతులకు ఈ ప్రభుత్వం అన్యాయం చేస్తున్నది కనుక దానికి మేం నిరసన తెలియజేస్తున్నాము.

శ్రీ బండారు సత్యానందరావుః అధ్యక్షా, మంత్రిగారు మాట్లాడుతూ రైతులు పల్లాకు తెగులు వల్ల నష్టపోయింది విత్తనం వల్ల కాదని చెప్పడం వాస్తవం కాదు.

మిస్టర్ స్పీకర్ః ఒక్క నిమిషమండీ. అది సైంటిస్టులు చెప్పారని మినిస్టర్ గారు చెప్పారు.

శ్రీ బండారు సత్యానందరావుః మార్చి ఒకటవ తేదీన మంత్రిగారు తూర్పు గోదావరి జిల్లా పర్యటనలో మా నియోజక వర్గంలోని జొన్నాడ గ్రామాన్ని సందర్శించి మినుము పంట దెబ్బతిన్న ప్రాంతాన్ని చూడటం జరిగింది. అక్కడ రైతులతో కూడా ఇంట్రాక్ట్ అయి ఎందుకు రైతులు పంట నష్టపోయారన్న వివరాలను కూడా అడిగి తెలుసుకున్న సమయంలో శాస్త్రవేత్తలు మరియు వ్యవసాయశాఖాధికారులు కూడా వున్నారు. ఆరోజున మంత్రిగారు రైతులతో మాట్లాడుతూ జరిగిన పంట నష్టాన్ని ప్రభుత్వంతో చర్చించి తప్పకుండా రైతులకు నష్టపరిహారాన్నిచ్చి ఆదుకుంటామని చెప్పడం జరిగింది. కాని ఇప్పుడు మంత్రి గారి సమాధానంలో రైతులకు నష్టపరిహారం చెల్లించడం కాదు ఇన్‌పుట్ సబ్సిడీనిస్తామని అంటున్నారు. A.P.Seeds Corporation ద్వారా విత్తనాలు సరఫరా చేయడం వల్ల రైతులు నమ్మి రెండవ పంటను పండించుకోలేకపోయారు. అందువల్ల ప్రభుత్వం సహృదయంతో వ్యవహరించి రైతులకు నష్టపరిహారాన్ని ఇవ్వడానికి ముందుకు రాకుండా కేవలం ఇన్‌పుట్ సబ్సిడీని ఇస్తామంటే, మొక్కుబడిగా రైతుల కన్నీళ్లు తుడవడంతో సరిపెడదామనే ప్రభుత్వ ఆలోచనతో మంత్రిగారు సమాధానం ఇవ్వడం సమంజసం కాదు. తప్పనిసరిగా నష్టపోయిన రైతాంగానికందరికీ నష్టపరిహారం ప్రకటించాలని, దానికి నిర్ణయం ప్రకటించనందుకు ప్రజారాజ్యం పార్టీ తరఫున మా నిరసనను తెలియజేస్తున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డిః అధ్యక్షా, ఒక్క నిమిషం మాట్లాడేందుకు అవకాశం ఇవ్వండి.

MR.SPEAKER:- Minister Garu if you want to clarify something on a protest, usually we don't allow.

SRI N. RAGHUVEERA REDDY: No sir, let me set the records straight. అంతకు మించి ఇంకేం కాదు. సభ్యులు నరేంద్ర గారు మాట్లాడింది ఎలా వుందంటే రైతులకు విత్తనం సరఫరా చేయడమే మహాపాపం అన్నట్లుగా వారు మాట్లాడుతున్నారు. అది కరెక్ట్ కాదు. ఎందుకంటే, వాళ్ల జిల్లాకు సంబంధించి అతనికి కూడా తెలిసి 2001 సంవత్సరం నుంచి మినుము సాగు చేస్తున్నారు. ఇప్పటికి కూడా 80% అదే సాగు చేస్తున్నారు, అది బాగా సాగు వస్తున్నది. I have made it very clear East and West జిల్లాలలో మొదటిసారి పంట వేయాల్సిన పరిస్థితి వచ్చింది. అక్కడ పంట నష్టపోయిన మాట వాస్తవం కాదని నేను అనడం లేదు. మొత్తం 2 లక్షల 56 వేల హెక్టార్లలో పంట వేస్తే, నష్టపోయింది కేవలం 35 వేల హెక్టార్లు మాత్రమేనని చెప్పాను.

గతంలో కూడా ఈ విధమైన వైరసో లేకపోతే పెస్టో వచ్చిన సందర్భాలు ఉన్నాయి. నేను మొత్తం రికార్డులు వెరిఫై చేయించాను. గతంలో ఎప్పుడు కూడా ఇన్‌పుట్ సబ్సిడీ కాదు కదా రైతులకు ఏ ఒక్క సహాయం చేసినటువంటి దాఖలాలు ఇంతవరకు లేవు. First time that we are giving. ఒకవేళ మమ్మల్ని అప్రిషియేట్ చేసే మనసు మీకు లేకపోతే that is different. You cannot appreciate. కాని మేం రైతాంగం రెస్క్యూకి వెళుతున్నామనేది దయచేసి సభ్యులు గమనించాలి.

MR.SPEAKER: Question No.113(1377) Minister for Social Welfare

## ఎస్‌సి., ఎస్‌టి. ఉప ప్రణాళిక అమలు

ప్రశ్న నెం.113 (1377 )

సర్వశ్రీ డి.ఎల్. రవీంద్రా రెడ్డి, ఇ. ప్రతాప్ రెడ్డి, జె. రంగారెడ్డి – గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) ఆంధ్రప్రదేశ్‌లో ఎస్.సి, ఎస్.టి ఉప ప్రణాళికను సక్రమంగా అమలకు చేయడం లేదన్న విషయం వాస్తవమేనా;

ఆ) ఎస్.సి, ఎస్.టి ప్రణాళికను ఉపయోగించనందుకు భారత ప్రణాళిక సంఘం దోషిగా గుర్తించిన విషయం కూడా వాస్తవమేనా ;

ఇ ) అయితే, అందుకు గల కారణాలేమిటి ?

**సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్ ) :**

అ ) లేదండీ

2008 – 09 కాలంలో, రూ. 7630.42 కోట్లు. అంటే మొత్తం ప్రణాళికా వ్యయంలో 17.30 శాతాన్ని కేటాయించడమయింది. ఇది ఆదేశాత్మక కేటాయింపు అంటే 16.2 శాతం కంటే ఎక్కువగా ఉంది. కాగా, చేసిన ఖర్చు రూ. 3611.44 కోట్లు అంటే 11.63 శాతం. 2009-10 కాలంలో రూ. 5609.30 కోట్లు అంటే 15.31 శాతం నిధులను కేటాయించడమయింది. 2009 డిసెంబరు వరకు ఖర్చు చేసిన రూ. 1708.69 కోట్లు అంటే 9.53 శాతం.

అదే విధంగా, టి.ఎస్.పికి సంబంధించి 6.6 శాతం కనీస కేటాయింపును తప్పనిసరి చేయడమయింది. అయితే, 2008-2009 కాలానికి, తప్పనిసరి చేసిన దానికంటే ఎక్కువగా మొత్తం ప్రణాళికా వ్యయంలో రూ.3331.96 కోట్లు అంటే 7.57 శాతం కేటాయించడమయింది. ప్రణాళికా వ్యయంలో రూ. 2051.41 కోట్లు అంటే 6.6 శాతం ఖర్చు చేయడమయింది. 2009-10 కాలంలో, తప్పనిసరి చేసిన దానికంటే ఎక్కువగా రూ. 2480.72 కోట్లు అంటే 6.77 శాతం కేటాయింపు చేయడమయింది. 2009, డిసెంబరు నాటికి చేసిన ఖర్చు రూ. 1008.24 కోట్లు అంటే 7.21 శాతంగా వుంది.

ఆ ) లేదండీ

ఇ ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

డా. డి. ఎల్. రవీంద్రా రెడ్డి(మైదుకూరు): అధ్యక్షా, మంత్రిగారు 2008-09 సంవత్సరానికి సంబంధించి వివరాలు ఇచ్చారు. 1999 నుంచి 2009 సంవత్సరం వరకు ఎప్పుడైనా భారత ప్రణాళికా సంఘం ఎస్.సి, ఎస్.టి ప్రణాళికను ఉపయోగించనందుకు తప్పులు పట్టిందా?

రెండవది ఉప ప్రణాళికకు సంబంధించి వివిధ నియోజక వర్గాలలో ఎక్కడైనా పనులు చేపట్టారా? ఆ పనులకు సంబంధించిన వివరాలను శాసన సభ్యులకు ఇస్తారా?

శ్రీ ఎస్. వెంకట వీరయ్య(సత్తుపల్లి): అధ్యక్షా, ఎస్.సి ఉప ప్రణాళిక నిధులను పద్నాలుగు డిపార్టుమెంట్లు అసలు పట్టించుకోలేదు. గతంలో మంత్రిగారు ఎస్.సి శాసన సభ్యులతో ఒక మీటింగ్ పెట్టారు. మరి ఈరోజు పద్నాలుగు డిపార్టుమెంట్లు ఎస్.సి ఉప ప్రణాళికను పట్టించుకోకపోతే వారి మీద మీరు తీసుకున్న చర్యలేమిటి? ఉదాహరణకు వ్యవసాయానికి సంబంధించి 346 కోట్ల రూపాయలు కేటాయిస్తే అందులో 154 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు చేశారు. అదే విధంగా నీటి పారుదల రంగానికి 2,547 కోట్ల రూపాయలు కేటాయిస్తే కేవలం 554 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. ఈ రకంగా చూస్తే అసలు పద్నాలుగు శాఖలు పట్టించుకోలేదు. కొన్ని శాఖలు మాత్రం అరకొరగా ఖర్చు పెట్టారు. మరి దీని గురించి సమీక్షించడంలో ప్రభుత్వం కూడా వైఫల్యం చెందిందన్నది నా అభిప్రాయం. రాజ్యాంగం ప్రకారం ఏవైతే ఎస్.సి ఉప ప్రణాళికకు నిధులు కేటాయించాలో అవి కేటాయించకుండా హుస్సేన్‌సాగర్‌లో వేసినట్లుగా సరిచేశారు, అది కరెక్ట్ కాదు. మేం మా జిల్లాలో రివ్యూ పెట్టినప్పుడు ఆర్ అండ్ బి శాఖ వారిని అడిగితే డబ్బును హైదరాబాదు నుంచి వచ్చే నేషనల్ హైవేలో ఖర్చు పెట్టామంటున్నారు. ఒక్క ఎస్.సి వారే ఆ రోడ్ల మీద నడుస్తున్నారా? ఏ రకంగా ఎస్.సి ఉప ప్రణాళికా నిధుల ఖర్చులో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు? దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి గారు కూడా ఈ విషయమై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసి మీరు నాకు కనపడొద్దు, మీరు ఎస్.సి ఉప ప్రణాళిక నిధులను సక్రమంగా ఖర్చు చేసినప్పుడే కనబడమని అనేక సమీక్షా సమావేశాలలో చెప్పినట్లుగా వివిధ పత్రికలలో చూశాము.

ఉ.10.00

అధ్యక్షా, ఈ రోజు ఎస్.సి, ఉప ప్రణాళిక నిధులు ఎవరికైతే ఖర్చు చేయాలో వారికి కేటాయించకుండా ఆదరాబాదరగా మేము అన్ని రంగాలకు ఖర్చు చేశామని అంటారు. ఇప్పుడు ఇరిగేషన్‌కు సంబంధించి కూడా ఎస్.సి., భూములు చాలా చోట్ల వందల ఎకరాల భూములు వున్నాయి. వాటి మీద ప్రత్యేకంగా దృష్టి పెట్టి ఇరిగేషన్ డిపార్టుమెంట్ ద్వారా ఏదైతే ఎస్.సి,లకు ఉప ప్రణాళిక నిధులు కేటాయించాలో అక్కడ కేటాయించకుండా జనరల్ ప్రాజెక్టులకు కేటాయించినట్లు చూపడం కరెక్ట్ కాదు. రాజ్యాంగం ప్రకారం మిగిలిపోయిన డబ్బులను ఖర్చు చేయకుండా వుంచే విధానం వున్నది. ఈ రోజు ఎస్.సి, ఉప ప్రణాళిక క్రింద ఎంత మిగిలిపోయిన డబ్బులు వున్నాయి? వాటిని ఖర్చు చేయడం కోసం మీ దగ్గర ఏ ప్రణాళిక వుంది? ఈ యొక్క ఎస్.సి, ఉప ప్రణాళిక నిధులు ఈ సంక్షేమం మీద చర్చించే దాని కోసం ఆ రోజు మీటింగ్ పెట్టాము. కాని, దురదృష్టవశాత్తు ఆ రోజు దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారు హెలికాప్టర్ తప్పిపోయింది. అసంపూర్తిగా మీటింగ్ జరిగింది. నేను మంత్రి గారిని మీ ద్వారా అడిగేది ఈ సభలో 40 మంది పైగా ఎస్.సి., శాసనసభ్యులము వున్నాము. ఇది ముఖ్యమైన సమస్య. ఎస్.సి, ఉప ప్రణాళిక నిధులు సక్రమంగా ఖర్చు కావడం లేదు. మరొకసారి మంత్రి గారు ఈ బడ్జెటు సమావేశాలు ముగిసేలోపు ఎస్.సి., శాసనసభ్యుల యొక్క సమావేశం పెట్టి ప్రక్కదారి పట్టుతున్న నిధులు సక్రమంగా ఖర్చు చేయడం కోసం ఏ చర్యలు తీసుకుంటారో చెప్పమని మీ ద్వారా నేను కోరుతున్నాను.

శ్రీ జూలకంటి రంగారెడ్డిః అధ్యక్షా, అయిదు సంవత్సరాల ఎస్.సి., ఉప ప్రణాళికలో బడ్జెటులో కేటాయించిన నిధులు 2004 నుంచి 2009వ సంవత్సరం వరకు 15,882.38 కోట్ల రూపాయలు కేటాయించి, కేవలం 9,711.71 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు పెట్టారు. 10,207.49 కోట్ల రూపాయలు ప్రక్కదారి పట్టించారు ఇది వాస్తవమా, కాదా? ఇది తెలియజేయవల్సిన అవసరం వుంది. అదేవిధంగా ఈ రోజు ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి 20 లక్షల ఇళ్లు దళితులు ఇళ్లు కట్టుకోలేకపోయారని ప్రభుత్వాధికారులే లెక్కలు చెబుతున్నారు. కనీసం వారికి ఒక లక్ష రూపాయలు అయిన కేటాయిస్తే తప్ప వారి ఇళ్లు పూర్తి కావు. ఈ ఇందిరమ్మ ఇళ్లు దళితులకు మీరు పూర్తి చేయడం కోసం మీరు వారికి నిధులు ఎందుకు కేటాయించడం లేదు? అది కూడా తెలియజేయవల్సిన అవసరం వుంది. అదేవిధంగా హాస్టల్ విద్యార్థులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 1,200 రూపాయలు వారికి మెస్‌చార్జీలు పెంచవల్సి వుంది. అది కూడా పట్టించుకోవడం లేదు. ముఖ్యంగా వారికి కేటాయించిన నిధులు మొత్తం కూడా మురికి వాడల పేరుతో ఈ రోజు రింగ్ రోడ్డుకు 62 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు. హుడాకు 72 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు. హుస్సేన్‌సాగర్ ఆధునీకరణ కోసం 9.72 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు. హైదరాబాదు మెట్రో పొలిటన్ ఏరియాకు 21 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు. ఈ విధంగా చెప్పుకుంటూ పోతే వారికి కేటాయించిన డబ్బు 50 శాతం కూడా వాళ్ల సంక్షేమానికి ఖర్చు పెట్టకుండా, ఇతర పనులకు మీరు ఖర్చు పెడుతున్నారు. ఇది అన్యాయం దళితుల యొక్క ఓట్లు వేయించుకొని దళితులకు అన్యాయం చేసే కార్యక్రమము చేపట్టుతున్నారు. ఇది సరైనది కాదు. అదేవిధంగా ఎస్.టి., ల విషయానికి వస్తే .......

MR. SPEAKER: We had an elaborate discussion on ST Sub-Plan earlier.

శ్రీ జూలకంటి రంగారెడ్డి(మిర్యాలగూడ)ః అధ్యక్షా, ఇందులో రెండు వున్నాయి.

మిస్టర్ స్పీకర్ః తెలుసు. మొన్న ఎస్.టి., పైన We had elaborate discussion. Try to understand.

శ్రీ జూలకంటి రంగారెడ్డిః ఓ.కె., సార్, 6.6 కోట్ల రూపాయలు మీరు కేటాయించారు. వారికి నేరుగా డబ్బులు చెందడం లేదు. వారికి నేరుగా డబ్బులు చెందకుండా వారే పద్దతులలో అటూ ఇటూ ఈ డబ్బులు కూడా డైవర్ట్ చేయడమనేది జరుగుతుంది. ఎస్.సి., ఎస్.టి., లు మన రాష్ట్రములో పెద్ద సంఖ్యలో వున్నారు. వారికి కేటాయించే నిధులే బడ్జెటులో తక్కువగా వున్నాయి. ఆ కేటాయించిన నిధులు కూడా వీళ్లకు నేరుగా ఖర్చు చేయకుండా వేరే వాటికి డైవర్ట్ చేయడమనేది చాలా అన్యాయం. దీనికి సంబంధించినటువంటి వాస్తవాలను తెలియజేస్తారా, లేదా అని నేను మంత్రి గారిని మీ ద్వారా అడుగుతున్నాను.

శ్రీ ఎం. రాజేష్ కుమార్ (చింతలపూడి)ః అధ్యక్షా, 2009 డిసెంబర్ నాటికి ఎస్.సి., ఉప ప్రణాళికలో 1708.69 కోట్లు కేటాయించారు. అలాగే ఎస్.టి., ఉప ప్రణాళికలో 2009 డిసెంబర్ నాటికి చేసిన ఖర్చు రమారమి 7.21 శాతంగా వుంది. గత ప్రభుత్వాలతో చూసినా, గత సంవత్సరాలతో చూసిన ఈ చేసినా ఖర్చు చాలా సంతృప్తికరంగానే వుంది. కాని, దివంగత నేత డా.వై.ఎస్ రాజశేఖర రెడ్డి గారు.....

(తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

MR. SPEAKER: Let him conclude.

శ్రీ ఎం. రాజేష్ కుమార్ః అధ్యక్షా, కొత్తగా ఎన్నికైన సభ్యుణ్ని మాట్లాడుతున్నాను. ఒక్క నిమిషం. దివంగత నేత డా.వై.ఎస్ రాజశేఖర రెడ్డి గారు ఈ రాష్ట్రములో వున్న ఎస్.సి., ఎస్.టి., ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలందరికి 5 కోట్ల రూపాయలతో రుణాలు మంజూరు చేస్తారని చెప్పడం జరిగింది. దివంగత నేత డా.వై.ఎస్ రాజశేఖర రెడ్డి గారి ఆశయాలకు అనుగుణంగా మన ప్రభుత్వం కూడా ఎస్.సి., ఎస్.టి.,లకు ప్రత్యేకమైన ప్రణాళికలు రూపొందిస్తుంది. అందులో భాగంగానే ఎస్.సి., ఎస్.టి., ఉప ప్రణాళిక నుంచి కనీసం 500 కోట్ల రూపాయల వరకు ఎస్.సి., ఎస్.టి., ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ఖర్చు పెట్టినట్లైతే ఈ రాష్ట్రములో వున్న ఎస్.సి., ఎస్.టి., ప్రజలందరూ కూడా ఈ ప్రభుత్వానికి అండగా వుంటారని నేను తెలియజేసుకుంటున్నాను. Thank you very much.

శ్రీ పి. రాములు(అచ్చంపేట)ః అధ్యక్షా, మొత్తం బడ్జెటులో 16.2 శాతం ఎస్.సి.లకు, 6.6 శాతం ఎస్.టి.,లకు మొత్తం 22.8 శాతం కేటాయించాలి. లక్ష కోట్ల రూపాయల పైచిలుకు బడ్జెటు ఏదైతే వుందో దానిలో 22 వేల కోట్ల రూపాయల పైచిలుకు ఎస్.సి., ఎస్.టి.లకు ప్రభుత్వం ఖర్చు పెట్టాలి. ఇది ఏదో ప్రభుత్వ దయాదాక్షిణ్యం కాదు. రాజ్యాంగం ప్రకారం ఎస్.సి., ఎస్.టి.,లకు ప్రభుత్వం ఖర్చు పెట్టాలి. కాని, ఈ రోజు ప్రభుత్వం కేవలం రెండు, మూడు పద్దులకు, విద్యుత్తుకు 63 కోట్ల రూపాయలు కేటాయిస్తే ఖర్చు జీరో. అదేవిధంగా సాధారణ విద్యకు 282 కోట్ల రూపాయలు కేటాయిస్తే, 135 కోట్ల రూపాయలు ఖర్చు చేశారు. అదేవిధంగా వైద్య,ఆరోగ్య శాఖకు 213 కోట్ల రూపాయలు కేటాయిస్తే, 140 కోట్ల రూపాయలు ఖర్చు చేశారని అంటున్నారు. నేను ఒకటే మనవి చేస్తున్నాను, ఈ యొక్క ప్రణాళికలను అమలు చేయడానికి ముఖ్యమంత్రి గారు ఛైర్మన్‌గా అపెక్స్ కమిటీ వుంది. అదేవిధంగా సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి గారు ఛైర్మన్‌గా నోడల్ ఏజెన్సీకి, అదేవిధంగా గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గారు కూడా దానికి ఛైర్మన్‌గా వున్నారు. జిల్లా స్థాయి, మండల స్థాయిలలో పర్యవేక్షణ కమిటీ వున్నది. జిల్లా స్థాయిలో కాని, మండల స్థాయిలో కాని ఒక కమిటీ సమావేశమై ఈ మండలాలలో గాని, జిల్లా స్థాయిలో గాని ఈ యొక్క ప్రభుత్వ నిధులు ఎస్.సి.,లకు

కేటాయించినటువంటివి ఖర్చు చేయడానికి ఒక్క సమావేశం కూడా ఏర్పాటు చేయలేదు. దయచేసి దీనిని ప్రభుత్వం దృష్టిలో పెట్టుకోవాలి. ఇది రాజ్యాంగ ఉల్లంఘన క్రింద వస్తుంది. అదేవిధంగా జస్టిస్ పున్నయ్య కమిషన్‌ను ఆ రోజు గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వములో వున్నప్పుడు ఏర్పాటు చేశారు. ఈ యొక్క పున్నయ్య కమిషన్ రిపోర్టులను ఈ ప్రభుత్వం ఎంతవరకు అమలు చేస్తుందో దయచేసి వివరణ ఇవ్వవల్సిన అవసరం వుంది.

MR. SPEAKER: Ramulu Garu, Please conclude.

శ్రీ పి. రాములుః అధ్యక్షా, నేను కోరేది ఒకటే ఎస్.సి., ఎస్.టి. నిరుద్యోగులు ఎంతో మంది వున్నారు. ఇంకా అదే విధంగా అణగారినటువంటి ఎస్.సి., ఎస్.టి., కుటుంబాలకు ఈ ప్రభుత్వం చొరవ తీసుకొని వాళ్ల యొక్క జీవన ప్రమాణాలను మెరుగు చేయడానికి తక్షణ చర్యలు చేపట్టవలసిన కనీస బాధ్యత ఈ ప్రభుత్వానికి వుందని మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేసుకుంటున్నాను.

ఉ.10.10

శ్రీ పిల్లి సుభాష్‌చంద్రబోస్: స్పీకర్ సార్, ఈ యస్.సి., సబ్ ప్లాన్ ఇంప్లిమెంటేషన్‌లో 2004వ సంవత్సరం కంటే పూర్వం 2004వ సంవత్సరం తరువాత ఒక సంవత్సరం వరకు కూడా చాలా తక్కువ ఎక్స్‌పెండీచర్ వస్తున్న విషయం వాస్తవమే. దాని మీద షెడ్యూల్డ్ కులాలకు చెందిన శాసన సభ్యులు గానీ మరియు ఇతర సంఘాలు గానీ ఒక నోడల్ ఏజెన్సీని ఏర్పాటు చేయమని పెద్దయెత్తున ఆందోళనలు చేయడం జరిగింది. ఆ నోడల్ ఏజెన్సీని ఏర్పాటు చేసిన తరువాత ప్రభుత్వం చాలసార్లు అంటే నా స్థాయిలో అయితే దాదాపు ఆరు పర్యాయాలు, గౌరవ ముఖ్యమంత్రిగారి స్థాయిలో కూడా ఐదు పర్యాయాలు సమావేశాన్ని ఏర్పాటు చేసుకుని దాని యొక్క ఇంప్లిమెంటేషన్ పర్‌ఫెక్ట్‌గా జరగాలనే ఉద్దేశంతో అనేకమైనటువంటి ఆదేశాలను అధికారులందరికి ఇవ్వడం, దాని మీద గతంలో కంటే ఎక్కువగా, అంటే, గతంలో అయితే, 3.45, 4.18, 2.75 ఆ విధంగా చాలా తక్కువగా వుండే ఎక్స్‌పెండీచర్‌ను నోడల్ ఏజెన్సీ పెట్టిన తరువాత 2006-07వ సంవత్సరంలో 13.01 శాతం, 2007-08వ సంవత్సరంలో 14.10 శాతం, 2008-09వ సంవత్సరంలో 11.63 శాతం, 2009-10వ సంవత్సరంలో అప్‌టు డిశంబర్ వరకు 9.53 శాతం వరకు పెరిగి, కొంత పురోగతిని సాధించిన విషయం వాస్తవమే. అయితే ఇంకా కొంత
16.20 శాతం వరకు రాలేదు. ఆ విషయాన్ని మాత్రం నేను ఒప్పుకుంటున్నాను.

అదేవిధంగా ప్లానింగ్ కమీషన్ విషయంలో, ఒక రాష్ట్రాన్ని మాత్రమే తప్పు పట్టకూడదు. Planning Commission has given general guidelines to all the State Governments from time to time, not only to Andhra Pradesh Government. ప్లానింగ్ కమీషన్ ఈమధ్యనే దేశంలోని పదమూడు రాష్ట్రాలకు చెందినటువంటి ఉన్నతాధికారులతో, అంటే ప్రిన్సిపల్ సెక్రటరీ స్థాయి అధికారులతో హైదరాబాదులో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి అన్ని రాష్ట్రాలకు కలిపి ఒకే రకమైన ఆదేశాలివ్వడం జరిగింది. ప్లానింగ్ కమీషన్ వారు ఇచ్చిన కొన్ని గైడ్‌లైన్స్ ను, ఆదేశాల ప్రకారం, షెడ్యూల్డ్ కులాలకు గానీ, షెడ్యూల్డ్ తెగల విషయంలోగానీ ఖచ్చితంగా ఇంప్లిమెంటేషన్ చేయమని (స్ట్రిక్ట్‌గా అమలు) చేయమని, ప్రభుత్వం లోని కొన్ని శాఖలైన అగ్రికల్చర్, మెడికల్ అండ్ హెల్త్, సివిల్ సప్లైస్, విద్య వంటి శాఖలకు కేటాయించిన నిధులను పూర్తిగా సక్రమంగా వినియోగించమని ఆదేశాలివ్వడం జరిగింది.

గౌరవ సభ్యులు, శ్రీ డి.ఎల్.రవీంద్రారెడ్డి గారు అడిగిన ట్టు, నియోజక వర్గాల వారీగా కేటాయించిన నిధులు, ఖర్చు పెట్టిన మొత్తం శాఖల వారీగా సమాధానం ఇవ్వడానికి సాధ్యపడదు. ప్రతి డిపార్టుమెంట్‌లో అనేక మైన జనరల్ వర్క్స్ వుంటాయి. దాని ప్రకారంగా ఏ డిపార్టుమెంటు ఎంత ఖర్చు చేసిందనేటటువంటి వివరా లను ఇవ్వగలనే తప్ప, ఏ నియోజకవర్గానికి ఎంత ఖర్చు పెట్టిందనేటటువంటి వివరాలను ఇవ్వడం కష్టసాధ్యం. ఇంకా కొంత మంది గౌరవ సభ్యులు అడుగుతూ, పద్నాల్గు డిపార్టుమెంటులు తక్కువగా వున్నాయని చెప్పారు. ఆ విషయంలో గౌరవ ముఖ్యమంత్రిగారు చాలా ఖచ్చితమైన ఆదేశాలిచ్చారు. ఏ ఒక్క డిపార్టుమెంటు కూడా, షెడ్యూల్డ్ కులాలకు, షెడ్యూల్డ్ తెగల వారికి కేటాయించిన, సంబంధించిన నిధులను ఖర్చుపెట్టి వినియో గించడంలో, ఇంప్లిమెంటేషన్ చేయడంలో ఏ మాత్రం కూడా వెనుకాడకూడదని,కేటాయించిన నిధులే గాకుండా గైడ్‌లైన్స్ ప్రకారమే గాకుండా, అవసరమైతే ప్రత్యేకంగా నిధులు కేటాయించి, వినియోగించాలనే ఆలోచన చేసిన మీదటే, రాష్ట్రంలో ఈరోజు షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు చెందిన గృహ నిర్మాణం అసంపూర్తిగా ఆగిపో యాయి. గృహ నిర్మాణానికి రుణం మంజూరు చేయమంటే, బ్యాంకులు రుణం ఇచ్చేందుకు ఆలస్యం చేస్తు న్నాయి. ఇంకా కొన్ని బ్యాంకులు రుణం ఇచ్చేందుకు తిరస్కరిస్తున్నాయి. అందుకే గృహ నిర్మాణం విషయంలో ఒక్కొక్క ఇంటికి ప్రభుత్వమే ఇరవై వేల రూపాయలను గ్రాంట్ రూపేణ ఇవ్వాలని నిర్ణయించి గౌరవ ముఖ్య మంత్రిగారు అధికారులకు ఆదేశాలిచ్చారనే విషయాన్ని ఈసందర్భంగా మీద్వారా గౌరవ సభ్యులందరికి తెలియ జేస్తున్నాను.

అంతేగాకుండా విద్యకు సంబంధించి, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు చెందిన విద్యార్థులకు వారి విద్యాభివృద్ధికి కూడా ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుంటూ, ఎన్నాళ్ల నుంచో ఎవరైతే సెల్ఫ్ ఫైనాన్సింగ్ కోర్సులు చదివే విద్యార్థులందరికి కూడా, ఇప్పటి వరకు వారికి కేవలం ఇరవై వేల రూపాయలు మాత్రమే ఫీజు రీ ఎంబర్స్‌మెంట్ ప్రభుత్వం ఇచ్చేది. అలాగాకుండా, Admissions and Fee Regulatory Authority వారు ఏ కోర్సుకు ఎంత ఫీజు ఫిక్స్ చేసిందో, టోటల్ ఫీజు అంతా రీ ఎంబర్స్‌మెంట్ చేయమని గౌరవ ముఖ్యమంత్రిగారు ఇరవై రోజుల క్రితమే ఆదేశాలిచ్చారు. అందుకు అదనంగా రూ.167.00 కోట్లు ప్రభుత్వానికి ఖర్చు అవుతున్నప్పటికి కూడా వారు ఆదేశాలిచ్చారు.

తప్పకుండా నోడల్ ఏజెన్సీ విషయంలో మాత్రం టైమ్ టు టైమ్ ప్రతి రెండు మాసాలకొకసారి ప్రతి డిపార్టుమెంటు అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేయడం, అదే విధంగా షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగ లకు చెందిన గౌరవ శాసన సభ్యులతో మరియు గౌరవ విధాన మండలి సభ్యులతో సమావేశాలను ఏర్పాటు చేయడం, గత సంవత్సరం సెప్టెంబర్ రెండవ తారీఖున కూడా మరొక సమావేశాన్ని ఏర్పాటు చేసి వారితో కూడా చర్చించడం జరిగింది. రేపటి నుండి కౌన్సిల్‌కు శెలవు దినాలు కాబట్టి, గౌరవ విధాన మండలి సభ్యులకు శెలవు కాబట్టి, ఈ నెల పద్దెనిమిదవ తారీఖు దాటిన తరువాత మరల ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని యోచిస్తున్నాను. తప్పకుండా వారిని సమావేశానికి పిలిచి, అన్ని డిపార్టుమెంట్లల్లో తీసుకున్నటువంటి చర్య లను వారికి సవివరంగా వివరించడం జరుగుతుంది.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు(తుంగతుర్తి): సార్, ముఖ్యంగా గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా ఈ విషయాన్ని బాగా ఆలోచించాలి. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లోని దళితవాడలు, గిరిజనవాడలు, గిరిజనులకున్న సమస్యలు, హరిజన,గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలు ఏమిటి? ఈ సమస్యల యొక్క పరిష్కారం కొరకే

జనరల్ బడ్జెట్‌లో అయితే నిధులను ఖర్చుచేయరు కాబట్టి అందుకోసం ఒక ఉప ప్రణాళికంటూ ఒకదాన్ని ఏర్పాటు చేయాలని, తద్వారా దళితులకు మౌలిక సదుపాయాలను కల్పించి, వారి యొక్క ఆర్థిక స్థితిని మెరుగు పర్చేవిధంగా వుండాలనేటటువంటిదే దాని యొక్క ఉద్దేశం. దానికి గౌరవ ముఖ్యమంత్రి గారే ఛైర్మన్‌గా వుంటారు, చీఫ్ సెక్రటరీ గారు, సంబంధిత సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రిగార్లు సభ్యులుగా వుంటారు. ఈ రకంగా ఒక ప్రత్యేక ప్రణాళికను ఏర్పాటు చేసి, ఒక పద్దు క్రింద తయారు చేసి, దళితుల యొక్క ఆర్థిక స్థితిగతులను మెరుగుపర్చడానికి కేటాయించిన నిధులను, అది కూడా రాజ్యాంగబద్ధంగా వచ్చినటువంటి నిధులను వారి కోసం కాకుండా, పార్కులను అభివృద్ధిచేయడానికి, ప్రత్యే కంగా దళితులకు కేటాయించిన నిధులను మూసీ నది బాగుచేయడం కోసం ఖర్చుచేస్తారా?

అధ్యక్షా, మీరైన చెప్పండి. మీరు రాజకీయాలకు అతీతంగా ఒకసారి ఆలోచించండి. అసలు మూసీన దిని బాగు చేయడానికి ఈ నిధులను ప్రభుత్వం ఎందుకు కేటాయించిందో తెలియజేయాల్సిన అవసరాన్ని నేను మీద్వారా ప్రభుత్వానికి గుర్తు చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: నర్సింహులు గారు, రాజకీయాల గురించి మాట్లాడవద్దు. ఇది ఇంపార్టెంట్ సబ్జెక్టు కాబట్టి సబ్జెక్టు గురించి మాత్రమే మాట్లాడండి ప్లీజ్.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు: సార్, నేను సబ్జెక్టు గురించే మాట్లాడుతున్నాను. నేను చెప్పేదేమిటంటే, మూసీనది ఆధునీకీకరణ కోసం దళితులకు కేటాయించినటువంటి నిధులను మళ్లించవచ్చా? ఇది ఎంతవరకు సబబో తెలియజేయాల్సిందిగా నేను ముఖ్యమంత్రిగారిని మీద్వారా అడుగుతున్నాను. అంతేకాదు, రెగ్యులర్‌గా ఈ విధంగా జరుగుతూనే వున్నది. దళితుల నిధులను రింగ్‌రోడ్ అభివృద్ధికి కేటాయించి వినియోగిస్తున్నారు. అదేవిధంగా ఉస్సేన్ సాగర్ ప్రక్షాళన కొరకు, పార్కుల అభివృద్ధి కొరకు నిధులను ఖర్చు చేస్తున్నారు. ఈరోజున ఏ దళితుడి పిల్లలు, ఏ గిరిజనుడి పిల్లలు ఏ పార్కులకు వెళ్లి ఆటలాడుకుంటున్నారు. ఈరోజున తినడానికి తిండికి లేక కాలువ ప్రక్కన వున్న మోరీల మధ్యన బతుకుతూ, అనేక సమస్యలతో సతమవుతూవున్నటువంటి దళితుల యొక్క ఆర్థిక స్థితిని మెరుగుపరచమని నిధులను ప్రభుత్వం కేటాయిస్తే, ఆ నిధులను మళ్లీ ప్రభు త్వమే వేరే విధంగా ప్రక్కదోవ మళ్లించి, పార్కుల అభివృద్ధికి ఖర్చుచేసి, దళితుల అభివృద్ధి కోసం ఖర్చుపెట్టిన ట్టుగా చూపడం ప్రభుత్వానికి ఏ విధంగా సమంజసమో తెలియజేయాల్సిందిగా నేను మీద్వారా కోరుతున్నాను.

అధ్యక్షా, మీరు ఒక విషయాన్ని గమనించాలి. హాస్టళ్లలో వుంటూ చదువుకుంటున్న దళితుల యొక్క పేద విద్యార్థులకు, ప్రస్తుతమున్న ధరలకు అనుకూలంగా నిధులను కేటాయించమని కోరినప్పటికీ ఈ ప్రభుత్వం పట్టించుకోదు. ఇంకో విషయం కూడా ఈ సందర్భంగా గమనించాలి. వ్యవసాయ అనుబంధమైనటు వంటి సంస్థలకు రూ. 346.00కోట్లు కేటాయించారు. కేటాయించిన నిధుల్లో కేవలం రూ.154.00 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. ఇది ఎంతవరకు సమంజసం సార్?

అదేరకంగా గ్రామీణాభివృద్ధి కోసం రూ.537.00 కోట్లు కేటాయించారు. అందులో కేవలం రూ.485.00 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు. అదేవిధంగా గిరిజనులకు సంబంధించి రూ.173.00 కోట్లు కేటా యించి, రూ.80.00 కోట్లు మాత్రమే ఖర్చు చేసిందీ ప్రభుత్వం. ఈ రకంగా మీరు ఏ రకంగా చూసుకున్నప్ప టికీ, విద్యుత్‌కు సంబంధించి రూ. 63.00 కోట్లు కేటాయించినప్పటికీ, ఒక పైసా కూడా ఖర్చు చేయలేదు. అదే

విధంగా వైద్య, ఆరోగ్యానికి సంబంధించి రూ. 213.00 కోట్లు కేటాయించారు. అందులో కేవలం రూ.116.00 కోట్లు మాత్రమే ఖర్చుచేశారు. ఏ విధంగా గిరిజనులకు, దళితులకు ప్రభుత్వపరంగా న్యాయం జరుగుతుందో ముఖ్యమంత్రిగారు ఆలోచన చేయాలి. మిగితా డిపార్టుమెంట్ల విషయం వేరు సార్.

ఇంతకు ముందు గౌరవ సభ్యులు, శ్రీ డి.ఎల్. రవీంద్రారెడ్డిగారు మరియు శ్రీ జూలకంటి రంగా రెడ్డిగారు కూడా తెలియజేశారు. నేను ఒకటే కోరుతున్నాను. మీరు ఏ, ఏ డిపార్టుమెంట్లల్లో ఉప ప్రణాళిక పద్దు క్రింద గానీ, అదే విధంగా యస్.సి.కాంపోనెంట్ ప్లాన్ క్రింద కేంద్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి నిధులతోగానీ, దళితులకు కేటాయించిన నిధుల్లో ఏ మేరకు ఏ ఖర్చులకు నిధులను వినియోగించింది. ప్రభుత్వం వివరంగా వర్క్సు వారీగా ఈ సభ ముందుంచుతారా? ఏ డిపార్టుమెంటులో, ఏ పనికి నిధులను ఉపయోగించారో, వర్క్సు వారీగా, ప్రత్యేకించి ఐటెమ్ వారీగా వివరాలను ఈ సభ ముందుంచుతారా, తెలియజేయాల్సిందిగా మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. దయచేసి మీరు ఒక విషయాన్ని గమనించాలి. కనీసం కేటాయించిన నిధుల్లో సగం మేరకైనా కూడా ప్రభుత్వం ఖర్చు పెట్టడం లేదు.

కేంద్ర ప్రభుత్వం ఐ.ఏ.వై.స్కీమ్ క్రింద ఇచ్చినటువంటి నిధులను కూడా రాష్ట్ర ప్రభుత్వం జనరల్‌గా గ్రామీణాభివృద్ధికి సంబంధించిన పనులకు మళ్లించి చేతులుదులుపుకుంటున్నది. ఇది న్యాయం కాదు. నేను ఒకటే మనవి చేస్తున్నాను. ప్రభుత్వం పద్దుల వారీగా సభకు వివరించండి. ప్రభుత్వం కడప జిల్లాలోని పులివెందుల అభివృద్ధి కొరకు రూ.4.00 కోట్లు కేటాయించారు. ఇది ఏ రకంగా కరెక్టు?

**ఉ.10.20**

ఇది ఏ రకంగా కరెక్టు? దళితులను ఎంతకాలానికి అభివృద్ధిలోకి తెస్తారు? వాళ్లు ఎంతకాలం మీ చుట్టూ తిరగాలి?

(సభ్యులు డా.ఎస్. శైలజానాథ్ మాట్లాడటానికి ప్రయత్నించారు.)

అయ్యా, శైలజానాథ్ గారూ మీరు అడ్డం వస్తున్నారంటే మనిద్దరం కొట్లాడుకున్నామా? వేరే వాళ్లను డిస్టర్బు చెయ్యమనండి.

మిస్టర్ స్పీకర్ : నర్సింహులు గారూ, మీ తర్వాత శైలజానాథ్ గారిని మాట్లాడటానికి పిలిచాను. మీతో కొట్లాడటానికి కాదు. మీ తర్వాత మాట్లాడటానికి లేచారాయన.

శ్రీ మోత్కుపల్లి నరసింహులు : సార్. అర్థం చేసుకోండి. నేను కూడా గత 25 సంవత్సరాల నుంచి ఈ సభలో అనేక విషయాలు సభ దృష్టికి తెస్తున్నాను. పార్టీ వ్యవహారం కంటే కూడా వ్యవస్థను కాపాడుకోవలసిన అవసరం ఉంది. ఈ రోజు ప్రభుత్వపరంగా, రాజ్యాంగబద్ధంగా మా హక్కులను కాపాడుకోవలసిన ధర్మం ఇక్కడున్నటువంటి ప్రతి దళితుడు, గిరిజనుడు, పేద వర్గాలకు చెందిన వాడి మీద ఉంది. అది మా విధి సార్. దయచేసి ఒకటే అడుగుతున్నాను, ఇప్పటికైనా ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంటే పద్దుల వారీగా ఏ డిపార్టుమెంటులో ఎంత డబ్బు కేటాయించారు, ఏ వర్కుకి ఎంత కేటాయించారు, వర్క్సు వారీగా లెక్కల్ని ఈ సభలో పెట్టాలని కోరుతున్నాను.

సార్, హాస్టలు బిల్డింగ్సు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఆనాడు ఎన్‌టి రామారావు గారు గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసి, పేద పిల్లల కోసం మేలు చేసిన విషయం గుర్తు చేస్తున్నాను. సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటుకు సంబంధించిన అన్ని బిల్డింగ్సును కట్టించే ఏర్పాటు చేయండి. అలాగే ఈ రోజు ఇళ్ల సార్. లక్ష రూపాయలకు ఇల్లు కావడం లేదు. వేరే వాళ్లు వేరు, ఎస్‌సి, ఎస్‌టిలు వేరు.

MR. SPEAKER: Please resume your seat. శైలజానాథ్ గారూ.

శ్రీ మోత్కుపల్లి నరసింహులు : నేను ఒక్కటే అడుగుతున్నాను ముఖ్యమంత్రి గారిని. పెద్దాయన. ఈ సభలో నాలుగు కాలాల పాటు దళితులు గుర్తు పెట్టుకోవాల్సిన పనుల విషయంలో మమ్మల్ని అందరినీ పిలిచి, అవసరమైతే చర్చ పెట్టి, పద్దుల వారీగా, డిపార్టుమెంటు వారీగా నిజంగా నిధులు ఖర్చు అవుతున్నాయా లేదా చెప్పాలి. ఇప్పటి వరకూ ఖర్చు కావడం లేదు. 25 శాతం డబ్బులు కూడా ఖర్చు కాక, వేరే డిపార్టు మెంట్సుకు మళ్లిస్తున్నారు. ముఖ్యమంత్రి గారు ఆలోచించి, పద్దుల వారీగా, ఐటెమ్ వారీగా సభకు తెలియజే యాలని డిమాండు చేస్తున్నాను.

డా. ఎస్. శైలజానాథ్ (సింగనమల): అధ్యక్షా, ప్రభుత్వానికి కొన్ని సూచనలు. అనవసరంగా నన్ను లాగి నందుకు నర్సింహులు గారికి కూడా కొన్ని సూచనలు. నాకు దయచేసి పది నిమిషాలు మైకు కట్ చెయ్యకుండా టైము ఇవ్వండి సార్. సబ్జెక్టు పూర్వాపరాలు మాట్లాడాల్సిన అవసరం ఉంది.

ఎస్‌సి, ఎస్‌టి సబ్ ప్లాను గురించి చిత్తశుద్ధిగా ఆలోచించిన కాలం అంటూ వుంటే అది కేవలం వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారి కాలమే నని గుర్తుంచుకోవాలి సార్. ఎపెక్సు కమిటీ గాని, లేక నోడల్ కమిటీ గాని ఏర్పాటు చేసి ఆ విధంగా ఖర్చులు పెంచే విధంగా అడుగులు వేసినది కూడా ఈ కాంగ్రెసు పార్టీ ప్రభుత్వమేనని గుర్తు పెట్టుకోవాలి. అధ్యక్షా, ఈ అన్యాయాన్ని ఆపండి. ఈ రోజు ఒక లక్షా 30 వేల కోట్ల రూపాయలకు పైగా బడ్జె టులో పెట్టడం, అటూ ఇటూగా రూ.25 వేల కోట్లు ఎస్‌సి, ఎస్‌టి సబ్ ప్లానుకు రావాలి. గతంలో ఏం జరిగింది? మాట్లాడకూడదనుకున్నాను గానీ ఎక్కువ భుజాలు తడుముకుంటూ వుంటే కొద్దిగానైనా నొప్పి తగ్గిద్దామని అధ్య క్షా. ఏ రోజూ కూడా ఎస్‌సి, ఎస్‌టిల వెల్ఫేర్ గురించి మాట్లాడని వాళ్లు అనేక విషయాలను ....

( తెలుగుదేశం పక్షం నుంచి తీవ్ర అభ్యంతరాలు )

మిస్టర్ స్పీకర్ : కూర్చోండి దయచేసి.

డా.ఎస్. శైలజానాథ్ : సలహాలు చెప్పవచ్చు గానీ, ముఖ్యమంత్రి గారి వైపు చెయ్యి చూపిస్తూ ఏమిటిది అధ్యక్షా? ఈ రోజు లెక్కలు చూపిస్తున్నాయి. వివిధ డిపార్టుమెంట్సు ఏవైతే ఎస్‌సి లకు డైరెక్టుగా సంబంధం లేని పనులలో డబ్బులు కేటాయించిన విషయం మన కళ్ల ముందు కనిపిస్తున్నది వాస్తవం అధ్యక్షా. దయచేసి నేను అధికారులను కోరుతున్నాను.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (కుప్పం): It is not correct to run the House on these lines. క్వశ్చనవరులో పాత పెర్ఫార్మెన్సు గురించి మాట్లాడుతున్నారు. మాట్లాడదాం. ఆంధ్రప్రదేశ్ అవతరణ నుంచి దళితులకు ఎవరు ఏం చేశారో చర్చించడానికి మేం సిద్ధంగా వున్నాం. ధైర్యం వుంటే రమ్మనండి గానీ, ఇలా బురద జల్లే కార్యక్రమానికి మీరు ఎలవ్ చేయకండి.

MR. SPEAKER: The first Demand is Social Welfare and you can debate on that during that time..అని చెప్పాను. కూర్చోండి. నేను మీ పైన ఎలిగేషను ఏమీ చేయలేదు. మీరు వినండి. మీరు వినకుండా మాట్లాడితే ఎట్లా? మీరొకటి మాట్లాడితే వారొకటి మాట్లాడతారు. ఫైనల్‌గా నాకు ప్రాబ్లెం వస్తుంది. అందుకనే మీరు మాట్లాడేటప్పుడు సబ్జెక్టుకు కన్‌ఫైన్ కండీ అని రిక్వెస్టు చేశాను.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : నర్సింహులు గారు ఏం మాట్లాడేరో, శైలజానాథ్ గారు ఏం మాట్లాడేరో మీరు రికార్డులు తెప్పించి చూసి, రూలింగ్ ఇవ్వండి,

మిస్టర్ స్పీకర్ : నేను మీకు అవకాశం ఇస్తాను అని చెబుతున్నాను. it is a general ruling. ఫస్టు డిమాండు సోషల్ వెల్ఫేర్‌దే. ఆ డిమాండులో మీరు మాట్లాడుకోండి. అందరూ మాట్లాడుకోండి. మనం సబ్జెక్టుకు న్యాయం చెయ్యాలి. ఏ విధంగా చేయాలో ఆలోచన చేయండి. That is my request.

డా. ఎస్. శైలజానాథ్ : పెద్దలు బాబు గారికి థేంక్స్ అధ్యక్షా, సలహా ఇచ్చినందుకు. పాటిస్తాను. ఇప్పుడు డైరెక్టుగా మంత్రి గారిని ప్రశ్న అడుగుతున్నాను, వారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను. 2004 తర్వాత ఎస్‌సి, ఎస్‌టి సబ్ ప్లాను కింద ఖర్చు పెట్టబడిన వాటి వివరాలు ఏమిటి? అంతకు ముందు 10 సంవత్సరాలలో ఖర్చు పెట్టబడిన వాటి వివరాలు ఏమిటి? అంతే కాకుండా ఎస్‌సి వెల్ఫేర్‌లో హాస్టలు సీట్సు, ఫీజు రీయింబర్సుమెంట్సు, ఫీజలు నిమిత్తం 2004 తర్వాత ఖర్చు పెట్టబడిన వాటి వివరాలు ఎంత? అంతకు ముందు 10 సంవత్సరాలలో ఖర్చు పెట్టబడినది ఎంత? అంతే కాకుండా, ఎపెక్సు కమిటీ ఎవరి హయాములో ఏర్పాటు చేశారు? అలాగే నోడల్ కమిటీ ఎప్పటి నుంచి డిమాండు ఉంది? అంతే కాకుండా ఎస్‌సి, ఎస్‌టిలకు డైరెక్టుగా సంబంధం లేని ప్రాంతాలలో ఖర్చు పెట్టబడ్డ నిధులెన్ని? ఎస్‌సి, ఎస్‌టి లకు డైరెక్టుగా సంబంధం వున్న ప్రాంతాలలో ఖర్చు పెట్టబడ్డ నిధులెన్ని? అంతే కాకుండా రెండు సలహాలు మంత్రి గారికి చెబుతున్నాను. ఈ నోడల్ కమిటీకి చట్టబద్ధత కల్పించే అవకాశాన్ని పరిశీలించమని కోరుతున్నాను. అట్లాగే ఎవరైతే ఇచ్ఛాపూర్వకంగా కావాలని ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్‌ను ఇంప్లిమెంట్ చేయని అధికారులు ఉంటారో వారు దోషులని తేలితే తీసుకున్న చర్యలు ఏమిటి? తీసుకోబోయే చర్యలేమిటి?

ఈ సందర్భంగా నేను ప్రత్యేకంగా చెప్పదలచుకున్నాను. ముఖ్యంగా ఎవరైనా సరే రాజకీయాలకు అతీతంగా మాట్లాడతామని మొదలు పెట్టి, ఏ మాత్రం కూడా ఎస్‌సి, ఎస్‌టిల వెల్ఫేర్ గురించి పట్టించుకోకుండా, వాళ్ల చదువులను పట్టించుకోకుండా, హాస్టళ్లలో తింటున్నారో లేదో పట్టించుకోకుండా ఉన్న వాళ్లు సలహాలు ఇచ్చే ముందు తమని తాము సరిదిద్దుకోమని కోరుతున్నాను అధ్యక్షా.

ఉ.10.30

డా. భానోతు చంద్రావతి (వైరా) : అధ్యక్షా, 2009-10వ సంవత్సరానికి గాను 9.53 శాతం ఖర్చు చేయడం జరిగిందని మంత్రిగారి సమాధానం ద్వారా తెలుస్తోంది. ఈ ఖర్చు చేయకుండా ఉన్న సొమ్ముని వేరే పథకాలకు డైవర్ట్ చేశారా? చేయకపోతే ఎప్పుడు ఖర్చు చేస్తారు? నోడల్ ఏజన్సీల ద్వారా ఎస్.సి. ఎస్.టి. సబ్‌ప్లాన్ యింప్లిమెంటేషన్ చేస్తున్నట్లు చెప్పారు. ఈ నోడల్ ఏజన్సీల్లో మెంబర్స్‌గా, మండల స్థాయిలో ఉన్న ఎస్.సి. ఎస్.టి. ప్రజా ప్రతినిధులను తీసుకొన్నారా లేదా? ఇప్పుడు వారిని తీసుకొంటే, ఈ నోడల్ ఏజన్సీ ద్వారా ఖర్చు చేసే సొమ్ము క్రింది స్థాయి వరకు, ఎస్.సి., ఎస్.టి. లు ఉన్న ఏరియాల్లో కరెక్టుగా అందే అవకాశం ఉంటుంది. ఈ ఎస్.సి. ఎస్.టి. సబ్ ప్లాన్‌లో ఉన్న సొమ్ముని రింగు రోడ్లకు, హై వేలకు డైవర్ట్ చేస్తున్నారని తెలిసింది. అది ఎంతవరకు కరెక్టు. ఎస్.సి.ఎస్.టి. లు తిరుగుతారు కాబట్టి రోడ్లు వేస్తున్నారా? ఎస్.సి. ఎస్.టి.లు ఉన్న తండాలు కానీ, గిరిజన గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేని పరిస్థితుల్లో ఉన్నాయి. రిండురోడ్డు తదితరాలకు ఈ సొమ్ముని వినియోగించకుండా, ఎక్కడైతే ఎస్.సి., ఎస్.టి.లు ఉంటున్నారో అక్కడే ఖర్చు చేసి అభివృద్ధిచేయాలని కోరుతున్నాను.

శ్రీ గొల్ల బాబూరావు (పాయకరావుపేట): అధ్యక్షా, అందరం పార్టీలకు అతీతంగా ఆలోచించాల్సిన విషయం ఇది. సభలో ఉన్న సభ్యులందరికీ నా మనవి ఏమంటే, డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారి పుణ్యమా అని 'జీవిత భద్రత' 'ఆరోగ్య భద్రత' అని పేద ప్రజలకు అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని తెలియజేస్తున్నాను. ఈ రోజున, కాయలు ఉన్న చెట్టుకే రాళ్లు కొడతారు. రాళ్లు కొట్టవద్దని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఆంధ్ర ప్రదేశ్ లో ఆన్యువల్ ప్లాన్ ప్రకారం 12 వేల కోట్ల రూపాయలు రావాల్సి ఉంది. ఈ సంవత్సరం ఈ రూ.12వేల కోట్లకు గాను కనీసం ఎంతవరకు మీరు మంజూరు చేయగలరో స్పెసిఫిక్‌గా చెప్పాలని కోరుతున్నాను. ఏ ఏ డిపార్ట్‌మెంట్స్‌లో ఎంత సొమ్ము ఖర్చు పెట్టారు, ఎంత మంది దళితులు లబ్ది పొందారు, వంటి వివరాలు వారం పది రోజుల్లో వివిధ శాఖల నుండి తెప్పించుకొని గౌరవ సభాపతి గారి సమక్షంలో పెట్టాలని కోరుతున్నాను. ఆంధ్ర ప్రదేశ్ లో ఉన్న దళితులు, పేద ప్రజలు ఆశతో ఎదురు చూస్తున్నారు కాబట్టి, ఈ విషయమై ఎక్కువ సమయాన్ని కేటాయించి, పూర్తి స్థాయిలో చర్చించి, పేద ప్రజలకు న్యాయం చేయాలని కోరుతున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి (అంబర్‌పేట): అధ్యక్షా, స్వాతంత్ర్యం సిద్ధించి 63 సంవత్సరాలైనా దళితులకు సంబంధించి చేస్తున్న కేటాయింపులు వారికి సరిగా అందడం లేదు. ఎస్.సి, ఎస్.టి. సబ్ ప్లాన్ క్రింద నిధులు కేటాయించి అమలు చేయాలని అనుకొన్నాము. గ్రామీణ ప్రాంతాల్లోని అనేక దళిత వాడల్లో కనీస సౌకర్యాలు నేటికి కూడా లేవు. దళిత వాడల్లో రోడ్లు, వీధి దీపాలు, కమ్యూనిటీ హాళ్లు లేకుండా ఉన్న ప్రాంతాలను ప్రభుత్వం ఎన్నింటిని గుర్తించింది? హుస్సేన్ సాగర్, అవుటర్ రింగ్ రోడ్డు పనులకు ఈ సొమ్ముని డైవర్ట్ చేస్తున్నారని తెలిసింది. ఇది అన్యాయం. పట్టణ ప్రాంతాల్లో, మునిసిపాలిటీల్లో దళితుల పిల్లలు, పేద విద్యార్థులు గవర్నమెంట్ పాఠశాలల్లో 90 శాతానికి పైగా చదువుతున్నారు. ఈ పాఠశాలల్లో కనీస సౌకర్యాలు లేవు. ఈ స్కూల్స్ అభివృద్ధికి ఈ నిధులను మళ్లించి ఎందుకు ఖర్చు చేయడం లేదని అడుగుతున్నాను. 1981వ సంవత్సరం నవంబరు 3వ తేదీన ప్రభుత్వం 170 నెంబరు జీ.ఓ., ని జారీ చేయడం జరిగింది. ఈ జీ.ఓ. ప్రకారం ప్రధాన కార్యదర్శి గారి ఆధ్వర్యంలో ఒక కమిటి ఉంది. ఆ కమిటి ప్రతి మూడు మాసాలకు ఒక పర్యాయం జిల్లాల వారిగా దళితులకు ఖర్చు చేస్తున్న నిధుల విషయమై సమీక్ష చేయాల్సి ఉంది. ఈ సమీక్షలు రెగ్యులర్‌గా జరుగుతున్నాయా లేదా చెప్పాలి.

శ్రీ కె. చిరంజీవి(తిరుపతి) :అధ్యక్షా, నిజం మాట్లాడుకోవాల్సివస్తే, 'దళితుల చేయూతతోనే ఏ పార్టీ అయినా రాజ్యాధికారంలోకి వస్తుంది. అధికారంలోకి వచ్చినటువంటి పార్టీ ఆ దళితులకు ఎంత చేయూతను ఇస్తున్నదని అడుగుతున్నాను. దళితులను అభివృద్ధిలోకి తీసుకురావడానికి ఎన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నారన్న విషయాన్ని చూస్తే, ఎన్నో సంవత్సరాలుగా వారికి తీవ్రమైన అన్యాయం జరుగుతున్న మాట వాస్తవం. దీన్ని ఎవరూ కాదనలేరు. బడ్జెట్‌లో రాజ్యాంగ బద్ధంగా వారికి 24 శాతం నిధులను కేటాయించాల్సిన అవసరం ఉంది. వారు నోరు లేని వారు. పేద వారు. వారి హక్కులను వారు రాబట్టుకోలేని బలహీనులన్న ఉద్దేశ్యంతో వారికి కేటాయించాల్సిన నిధులను దారి మళ్లిస్తున్నారు. వేరే వాటికి ఉపయోగిస్తున్నారు. ఇది ఎవరూ కాదనలేరు. ఎవరూ సపోర్టు చేయలేరు. నోరు లేని వీరికి అన్యాయం చేయడం ఎంతవరకు సమంజసం ?

MR.SPEAKER : You can have an elaborate discussion on demands.

శ్రీ కె. చిరంజీవి :అధ్యక్షా, ఇక్కడ ఎవరూ సపోర్టు చేసుకోకూడదు. జరుగుతున్నది ' yes మేము వారికి అన్యాయం చేస్తున్నాం, అది కరెక్టు చేసుకొంటాం' వారికి న్యాయం చేయాలన్న తపన మాకు ఉన్నది అన్న చిత్తశుద్ధితో ఇక్కడ డిస్కషన్ జరగదు. ఉదాహరణకు మన దగ్గర బలహీన వర్గాల సాధికారత కమిటీ ఉన్నది. 1993 నుండి 2003 వరకు రూ.13వేల కోట్లు వారికి చెందాల్సింది, చెందనీయకుండా దారి మళ్లించారని అన్నారు. అదే ఆనవాయితీ, అదే సంస్కృతి అదే అన్యాయం నేటికీ కొనసాగుతూ వచ్చింది. నేటి వరకు పూర్తి స్థాయిలో వారికి ఏమీ చేయడం లేదన్నది సత్యం. ఈ విషయంలో వాదోపవాదాలు ఇవన్నీ అనవసరం. జరుగుతున్న తప్పుని ఇప్పటికైనా సరిదిద్దుకొని, బలహీన వర్గాల వారికి అన్యాయం జరగకుండా చూడండని కోరుతున్నాను. ఉదాహరణకు ఎస్.సి. ఎస్.టి. హాస్టళ్లను చూస్తే హృదయ విదారకంగా ఉంటున్నాయి. కడుపు తరుక్కుపోతోంది. విద్యార్థి, విద్యార్థినులకు పౌష్టికాహారం లేదు. వసతులు లేవు. వారు నోరు తెరిచి అడగలేరు. వారికి ఏ రకంగా న్యాయం చేస్తారు? పౌష్టికాహారం అందించడానికి ఏ రకమైన చర్యలు తీసుకొంటారు. చిత్తశుద్ధితో, మానవీయ కోణంలో ఆలోచించి న్యాయం చేయాలని నేను కోరుతున్నాను.

శ్రీ నారా చంద్రబాబునాయుడు : అధ్యక్షా, ఇంతకు ముందు ఏ విధంగా ఇస్తున్నది లెక్కలతో సహా చెప్పారు. ఇది రాజకీయ ఉపన్యాసం కాదు. నేను ఎందుకు అబ్జక్ట్ చేశానంటే, పాత పర్ఫార్మెన్స్‌కి సబంధించిన అంశాలన్నీ బడ్జెట్‌లో మాట్లాడుకోవచ్చు. పొలిటికల్ విమర్శలు చేసుకోవచ్చు. కానీ, అధికార పార్టీల వారు క్వశ్చన్స్ అడగనీయకుండా కొత్త ట్రెండ్‌ని డెవలప్ చేశారు. ఏదో కావాలని, మెంబర్స్‌ని....

(అంతరాయం)

ముఖ్యమంత్రిగారు ఉన్నారు. వారు సమాధానం చెప్పారు. ఏవిధంగా ఖర్చు చేస్తున్నారంటే, మీ ఎకనామిక్ సర్వే రిపోర్టులోని పేజీ నెం.152 ప్రకారం " The SC, ST total outlay మొన్న డిసెంబరు వరకు is 1708.69 crores అంటే 1/3కూడా మూడు క్వార్టర్స్‌లో మీరు ఎఛీవ్ చేయకుండా, ఏ విధంగా సమర్థించుకొంటారో మంత్రిగారే చెప్పాలి. ఔటర్ రింగ్ రోడ్డుకి ఎస్.సి. ఫండ్స్ వెళ్లడం, హుస్సేన్ సాగర్‌లో పెట్టడం, అనేక విధాలుగా డైవర్ట్‌చేయడం ఎంతవరకు సమంజసం అని అడుగుతున్నాను. 50శాతం ఎస్.సి.లకు ఇళ్లు కట్టాలని స్పష్టంగా చెప్పారు. మీరు 40 లక్షలో, 30 లక్షలో కట్టామని చెపుతున్నారు. అందులో 50 శాతం ఉన్నారా అని అడుగుతున్నాను. మీరు లెక్క ఇస్తారా? మీరు లెక్కలు ఇవ్వండి. అప్పుడు

తేలిపోతుంది. మీరు టోటల్‌గా వాయిలేట్ చేస్తూ, మేము ఏవో సజషన్స్ ఇస్తుంటే, ఎదురుదాడి చేయడం సరి కాదు. అందుకనే, ముఖ్యమంత్రి గారు ఎస్.సి.,ఎస్.టి. ఎమ్.ఎల్.ఏ.లతో మీటింగ్ పెట్టండి. సబ్ ప్లాన్ విషయం డిపార్ట్‌మెంట్స్ వారీగా చెప్పండి. వారి సజషన్స్ తీసుకొని,ఈ బడుగు వర్గాల వారు ఎవరైతే ఉన్నారో వారిని కొంత వరకైనా ఆదుకొనే ప్రయత్నం చేయండి.

ఉ. 10.40

ఎప్పుడో 2004 కంటే ముందు విషయాలు డిస్కస్ చేయాలంటే మాకేమీ అబ్జెక్షన్ లేదు. లేకపోతే మీ నాయకులను పొగుడుకోవాలంటే మాకేమీ అబ్జెక్షన్ లేదు. మేం దానికి వ్యతిరేకం కాదు. చాలా ప్లాట్‌ఫారమ్స్ వున్నాయి. ఇక్కడ జరగాల్సింది షెడ్యూల్డు కులాలకి, తెగలకి న్యాయం జరగాలి. అది జరగడం లేదు. కావాలంటే మీరు మీటింగు పెట్టండి. ఆ మీటింగులో మేం మీరు చేసిన తప్పులన్నిటినీ మీకు చూపిస్తాం . మీరు వాటిని సరిదిద్దుకోవాలని మరొక సారి ప్రభుత్వానికి విజ్ఞప్తి జేస్తున్నాము.

శ్రీ పిల్లి సుభాస్ చంద్ర బోసు: అధ్యక్షా, చాలా ప్రశ్నలు అడిగారు. I will try to answer all the questions to the best of my knowledge. ఈ నోడల్ ఏజెన్సీల గురించి తమకు ముందే తెలియజేయడం జరిగింది. 2006 సంవత్సరానికి ముందు ఈ నోడల్ ఏజెన్సీలను పెట్టక ముందు ఎక్స్‌పెండిచర్ ప్రాపర్‌గా ఖర్చు కావడం లేదనే ఉద్దేశ్యంతో , ఆనాటి మన దివంగత ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజ శేఖర రెడ్డి గారు ఈ నోడల్ ఏజెన్సీలను పెట్టిన తర్వాత టైం టు టైం మేం మానిటరింగ్ చేయడం, ఎక్స్‌పెండిచర్ కూడా ప్రాపర్‌గా చేయడం .......

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు: అధ్యక్షా, ( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : నర్సింహులు గారూ You please see, you have asked a question. You can't dictate to the Hon'ble Minister how he should answer. You don't have patience. You are a senior MLA. Please resume your seat.

శ్రీ పిల్లి సుభాస్ చంద్రబోస్: అధ్యక్షా, ఈ నోడల్ ఏజెన్సీలను పెట్టి, వాటిని టైం టు టైం మానిటరింగ్ చేయడం, దాని ఎక్స్‌పెండిచర్‌ను కూడా ప్రాపర్‌గా ఖర్చు చేయాలన్న ఉద్దేశ్యంతో 789 అనే అకౌంటును పెట్టి దానిని మానిటర్ చేస్తున్నాము. గౌరవ సభ్యులు చాలామంది ఈ నోడల్ ఏజెన్సీలను పెట్టక ముందున్న వున్న ఎక్స్‌పెండిచర్ ఏమిటని అడిగారు. పెట్టక ముందు, పెట్టిన తర్వాత వున్న ఎక్స్‌పెండిచర్ ఏమిటని కూడా వారు అడిగారు. వాటన్నింటినీ కూడా తమ ముందుంచ వలసిన అవసరం ఎంతైనా వుంది.

హౌసింగ్, పబ్లిక్ హెల్త్, యానిమల్ హస్బెండరీ , రూరల్ డెవలెప్‌మెంట్ తదితర డిపార్ట్‌మెంట్సు కొన్ని వున్నాయి. అవన్నీ ప్రజాహిత కార్యక్రమాలను ఎక్కువగా చేయవలసిన డిపార్ట్‌మెంట్సు. రూరల్ డెవలెప్‌మెంట్ డిపార్ట్‌మెంట్ 18.84 పర్సెంట్ , యానిమల్‌హజ్బెండరీ అయితే,20.32 పర్సెంట్, హౌసింగ్ అయితే, 25.18

పర్సెంట్, స్కూల్ ఎడ్యుకేషన్ 17.35 పర్సెంట్, పబ్లిక్ హెల్త్ అయితే 51.46 పర్సెంట్ ఈ విధంగా అవసరమైతే, ప్రాధాన్యం వున్న డిపార్ట్‌మెంట్సుకు కొంచెం ఎక్కువగానే వారికి ఖర్చు చేయడం జరుగుతుంది.

ఒక విషయాన్ని తమ దృష్టికి తీసుకువస్తున్నాను. మా పార్టీఅధికారంలో వున్నప్పుడు గాని, లేనప్పుడు గాని ,విజయాలను సాధిస్తున్నప్పుడు గాని, పరాజయాలను చవి చూస్తున్నప్పుడు గాని, ఎప్పుడూ కూడా మాకు అండగా తోడుగా వుండేవారు షెడ్యూల్డు కాస్ట్, షెడ్యూల్డు తెగలకు చెందినవారు. అందుచేత వారికి నిధులు మంజూరు చేయడంలో గాని, ఖర్చు చేయడంలో గాని మేం ఏ మాత్రం కూడా వెనుకాడలేదనే విషయాన్ని తమ దృష్టికి తీసుకు వస్తున్నాను.

ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు, రాక పూర్వం నుంచి కూడా ఖర్చు చేసిన, చేస్తున్న ఎక్స్‌పెండిచర్ గురించి తెలియజేయవలసిందిగా గౌరవ సభ్యులు శైలజానాథ్ గారు అడిగారు.

అధ్యక్షా, 1997-98 లో వోస్లీ 5.96 పర్సెంట్, 1998-99 లో 11.38 పర్సెంట్ , 1999-2000లలో 3.45 పర్సెంట్,2000-01 లో 4.18 పర్సెంట్, 2001-02లో 2.71 పర్సెంట్, 2002-03 లో 10.20 పర్సెంట్, 2003-04 లో 12.52 పర్సెంట్, 2004-05 లో 10.09 పర్సెంట్, 2005-06 లో 8.52 పర్సెంట్, నోడల్ ఏజెన్సీలను పెట్టిన తర్వాత 2006-07 లో 13 పర్సెంట్, 2007-08 లో 4.10 పర్సెంట్, 2008-09 లో 11.63 పర్సెంట్, ఈ సంవత్సరం డిసెంబర్ వరకూ 9.53 పర్సెంట్. ఈ విధంగా నోడల్ ఏజెన్సీలను పెట్టిన తర్వాత ఎప్పటికప్పుడు మేము మానిటరింగ్ చేయడం వల్ల ఆశాజనకమైన ఫలితాలు వస్తున్నాయనే విషయాన్ని కూడా తమ దృష్టికి నేను తెస్తున్నాను.

గౌరవ సభ్యులు శైలజా నాథ్ గారు అనుకుంటా స్కాలర్‌షిప్స్ గురించి అడిగారు. ఈ స్కాలర్‌షిప్స్ మీద 2003-04 లో ఎస్‌సి,ఎస్‌టి,బిసి లకు కేవలం రూ. 3 వేల 8.39 కోట్లను మాత్రమే ఆరోజు స్కాలర్‌షిప్స్ యిస్తూ వుంటే, ఈ వేళ ఎస్‌సి,ఎస్‌టి,బిసి లు,ఇబిసి లకు అందరికీ కూడా రూ. 2 వేల883.27 కోట్లు యివ్వడం జరుగుతోంది. ఇంత పెద్ద ఎత్తున షెడ్యూల్డు కులాలకు గాని,ఇతర బడుగు వర్గాల వారి విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తున్న విషయం తమ దృష్టికి తీసుకు వస్తున్నాను.

గౌరవ సభ్యులు చిరంజీవి గారితో సహా చాలా మంది సభ్యులు విద్యాభివృద్ధి విషయంలో గాని, యింకా అనేక మైన విషయాలలో సలహాలు యివ్వడమే కాకుండా, జరుగుతున్న అభివృద్ధి పట్ల వారు సంతృప్తిని వ్యక్తం చేయకపోవడం పట్ల నేను కొంచెం బాధపడుతున్నాను అధ్యక్షా.

బడ్జెట్ ఎలకేషన్‌ను ఒకసారి చూసినట్లైతే 1999-2000 నుండి, 2003-04 వరకూ కేవలం 5 సంవత్సరాలలో రూ.3 వేల 51 కోట్లు మాత్రమే బడ్జెట్ ఎలకేట్ చేస్తే 2004-05 నుంచి 2009-10 వరకూ రూ. 8,984 కోట్లు ఎలకేట్ చేయడం జరిగిందనే విషయం గౌరవ సభ దృష్టికి నేను తమ ద్వారా తీసుకు వస్తున్నాను అధ్యక్షా.

ఇక హాస్టల్స్ విషయం చూసినట్లైతే, 2004 సంవత్సరంలో ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేసరికి 2,312 ఎస్‌సి హాస్టల్సు వున్నాయి అధ్యక్షా. No new Hostels were sanctioned during the period

between 1999 and 2004. మరి 2004 లో మేం అధికారంలోకి వచ్చిన తర్వాత 46 కొత్త హాస్టల్సును ప్రారంభించడం జరిగిందనే విషయాన్ని తమ దృష్టికి తీసుకు వస్తున్నాను. ఇప్పుడు 2,358 హాస్టల్సు వున్నాయి. అంతకు ముందు అంటే 2004 సంవత్సరంలో 2,312 హాస్టల్సు వుండేవి. 2004 లో 78 కాలేజ్ హాస్టల్స్ వుండే వి. ఆ అయిదు సంవత్సరాలలో ఒక్క కాలేజీ హాస్టల్‌ను కూడా ప్రారంభించలేదు అధ్యక్షా. 2004 లో మేం అధికారంలోకి వచ్చిన తర్వాత 46 కాలేజీ హాస్టల్సును ప్రారంభించడం. 2005-06 లో 23 న్యూ కాలేజీ హాస్టల్సును ప్రారంభించడం జరిగింది. అంతేకాకుండా,2009 -10 సంవత్సరంలో 400 కాలేజీ హాస్టల్సును ఎస్‌సీలు, ఎస్‌టిలకు ప్రారంభించడం యిది రాష్ట్ర చరిత్రలోనే ఒక రికార్డు అధ్యక్షా.

అదే విధంగా మెస్ చార్జీలను పెంచాలని అన్నారు. మెస్ చార్జీలను కూడా రెండు సార్లు పెంచడం జరిగింది అధ్యక్షా. 2006-07 లో 25 శాతం, 2008-09 లో 40 శాతం, మొత్తం 65 శాతం మెస్ చార్జీలను కూడా పెంచడం జరిగింది అనే విషయాన్ని నేను తమ దృష్టికి తీసుకు వస్తున్నాను అధ్యక్షా.

అంతేగాకుండా విద్యార్థులకు యిచ్చే స్కాలర్‌షిప్స్ విషయానికి వస్తే థర్డ్ క్లాస్ టు సెవెంత్ క్లాస్ రూ. 270 వుండేది, యిప్పుడు పెంచడం ద్వారా అది రూ. 475 అయింది. అదే విధంగా రూ. 330 వుండే 8 వ తరగతి నుంచీ పదవ తరగతి వరకూ రూ. 530 వరకూ పెంచడం జరిగింది.

అదే విధంగా హాస్టలక్సు రిపేర్సు చూసినట్లైతే సంవత్సరానికి ఒక కోటి రూపాయలు మాత్రమే 1999 -2000 నుంచీ 2003-04 వరకూ కేటాయిస్తే, దానిని మేము గత 5 సంవత్సరాలలో రూ. 98 కోట్ల 25 లక్షలకు ఫర్ రిపేర్సుకు మనం ఖర్చు పెట్టడం జరిగింది అధ్యక్షా. ఇంకా కాస్మటిక్ చార్జీలను పెంచడం జరిగింది. అదే విధంగా బెడ్డింగ్ మెటీరియల్ చూసినట్లైతే గతంలో రెండు సంవత్సరాలకు ఒకసారి బెడ్ షీట్ యివ్వడం జరిగేది. ఇప్పుడు ప్రతి సంవత్సరం కూడా ఒక బెడ్‌షీట్ యివ్వడం జరుగుతోంది. ఇదివరలో రెండు జతల బట్టలు మాత్రమే విద్యార్థులకు యిస్తూ వుండే వారు. ఇప్పుడు దానిని 4 జతల బట్టలు విద్యార్థులకు యిస్తున్నాము.

ఇదివరకు ఎనిమిదవ తరగతి నుంచి పదవ తరగతి వరకూ విద్యావాలంటీర్స్‌నే అసలు అపాయింట్ చేయలేదు. ఇప్పుడు apart from Tutors, 4,973 మంది విద్యా వాలంటీర్సును మేం అపాయింట్ చేయడం జరిగిందని కూడా తమ ద్వారా తెలియజేస్తున్నాను.

అదే విధంగా 77 ఇంటిగ్రేడ్ హాస్టల్సును కూడా మనం నిర్మాణం చేయడం జరిగింది. ఇదివరకు అలా నిర్మించాలన్న ఆలోచనే కలుగలేదు. అలాగే 200 మంది హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్సు పోస్టులను కూడా ఫిలప్ చేయవలసిందిగా సర్వీసు కమీషను వారికి మేం రాయడం జరిగింది. వారు నోటిఫికేషన్ కూడా ఇష్యూ చేయడం జరిగింది.

అలాగే తెలివైన విద్యార్థులు ఎవరైతే వున్నారో వారందరినీ రెప్యూటెడ్ కార్పొరేట్ కాలేజీలలో జాయిన్ చేయాలంటే అవకాశం కల్పించే విధంగా నిర్ణయం తీసుకోవాలన్న ఆలోచన యిదివరకు లేదు. గత సంవత్సరమే ప్ర ప్రథమంగా అవకాశం కల్పించాలన్న విధంగా నిర్ణయం తీసుకోవడం జరిగింది. గత సంవత్సరం

8,325 మంది విద్యార్థులను  ఆ విధంగా రిప్యూటెడ్ జూనియర్ కాలేజీలలో చేరిస్తే, ఈ సంవత్సరం 16 వేల మంది విద్యార్థులను ఆ కాలేజీలలో చేర్చడం జరిగింది.

అలాగే విద్యార్థుల ఆరోగ్యపరమైన విషయాలలో చూస్తే, 2 లక్షల  75 వేల మంది హాస్టల్ బోర్డర్స్  వుంటే, వారందరికీ కూడా  రూ. 88 లక్షలు మెడీ క్లైమ్  ఇన్స్యూర్ చేయడం జరిగింది.  అలాగే తీవ్రమైన అనారోగ్యం వున్నట్లైతే  అలాంటి వారి కోసం మొన్ననే ముఖ్యమంత్రి గారి రిలీఫ్ ఫండ్ నుంచి  రూ. 4 లక్షల 36 వేల ను విద్యార్థులకు మంజూరు చేయడం జరిగిందనే విషయాన్ని కూడా తమ దృష్టికి తీసుకు వస్తున్నాను అధ్యక్షా.

ఉ.10.50

ఎస్.సి. పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్స్‌మీద ఇదివరలో రూ.176 కోట్లు ఉండేది.  దానిని రూ.600 కోట్లవరకు పెంచటం జరిగింది.  వారికి స్కాలర్‌షిప్ మంజూరుచేయటానికి కుటుంబ ఆదాయం సీలింగ్ రూ.38,000గా ఉండేది.  కుటుంబ ఆదాయం సీలింగ్ లిమిట్‌ను మేము లక్ష రూపాయలకు పెంచటం జరిగింది.  హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో అడ్మిషన్స్ ఇప్పిస్తున్నాము.  ఒక్కొక్క ఎస్.సి., ఎస్.టి. విద్యార్థికి రూ.18,000 చొప్పున చెల్లించి అడ్మిషన్ ఇప్పించటం జరుగుతోంది.  గత ప్రభుత్వంతో పోల్చిచూస్తే ఎస్.సి.ల అభివృద్ధికి, వారి విద్యాభివృద్ధికి ఎన్నడూ ఈ ప్రభుత్వం వెనుకంజ వేసిన ప్రశ్నే లేదు.  హౌసింగ్‌గురించి ఇప్పుడే చెప్పాను.  ఎస్.సి.లకు బ్యాంకులు ఋణ మంజూరీలో ఆలస్యం చేస్తున్నారు కాబట్టి వారి ఇళ్ల నిర్మాణం సక్రమంగా జరిపించాలనే ఉద్దేశ్యంతో ఋణంగాకాకుండా గ్రాంట్‌గా ఒక్కొక్క ఇంటికి రూ.20,000 ఇవ్వటం జరుగుతోంది.  రొటీన్‌గా ఇచ్చేదానికి అదనంగా దీనిని అందచేస్తున్నాము.  షెడ్యూల్డ్ కులాల సంక్షేమ, విద్యాభివృద్ధి, ఆర్థికాభివృద్ధి విషయాలలో ఈ ప్రభుత్వం ఎక్కడా వెనుకంజ వేయటంలేదు.  నేను ఇచ్చిన ఫిగర్స్ చూస్తే ఈ విషయం తెలుస్తుంది.  ఇవన్నీ నగ్న సత్యాలు.  ఆనాటికీ, ఈనాటికీ ఎంతో తేడా ఉంది.  గౌరవసభ్యులందరితో నేను మరల సమావేశం ఏర్పాటుచేస్తాను.  వారి సలహాలు తీసుకుంటాను.  ప్రభుత్వం తరపున ఎప్పటికప్పుడు మానిటర్ చేస్తున్నాము.  వీరి సంక్షేమానికి అత్యధిక నిధులు కేటాయించాలనే కమిట్‌మెంట్ మాకు ఉన్నది. మేమ మరల అధికారంలోకి రావటానికి కారణం అదే.  మా కమిట్‌మెంట్‌ను మేము నెరవేరుస్తున్నాము.

శ్రీ నారా చంద్రబాబునాయుడు:  అధ్యక్షా, నోడల్ ఏజన్సీ ఛైర్మన్ ముఖ్యమంత్రిగారు.  నా అభియోగం చాలా స్పష్టంగా ఉన్నది.  మీరు ఎస్.సి., ఎస్.టి. సబ్‌ప్లాన్ అంతా డైవర్ట్ చేస్తున్నారు.  మేమేదో వేగ్‌గా కూడా చెప్పటంలేదు.  చాలా స్పష్టంగా చెప్పాము.  హుస్సేన్‌సాగర్‌కు రూ.9.72 కోట్లు, హుడాకు రూ.72 కోట్లు, రింగ్ రోడ్డుకు రూ.62 కోట్లు, అదేవిధంగా రూరల్ డెవలప్‌మెంట్‌కు రూ.791 కోట్లు ఇచ్చి వారి ఇష్ట ప్రకారం ఎక్కడ ఫార్వాడ్ కేస్ట్‌వారుంటే అక్కడే ఖర్చుపెట్టారు.  దళితవాడలలో కరెంట్ ఛార్జీలు కడతామని రూ.77 కోట్లు ట్రాన్స్‌కోకు అప్పచెప్పారు.  నాకు అర్థంకాదు, కృష్ణపట్నానికి కూడా ఈ డబ్బులు తీసుకెళ్లి రూ.56 కోట్లు అక్కడ ఖర్చుపెట్టారు.  ఇవన్నీ వాస్తవాలు అవునా, కాదా?  రాష్ట్రం అంతా చర్చనీయాంశంగా ఉన్నది.  ఇప్పుడు ఇళ్ల విషయం చెప్పారు.  తెలుగుదేశం పార్టీ హయాంలో ఎస్.సి.లకు 50% కోటా పెట్టాము.  10 ఇళ్లు కడితే అందులో 5 ఇళ్లు ఎస్.సి.లకు కట్టాలి.  ఈరోజు మీ మంత్రిగారు చెప్పిన సమాధానం ప్రకారం 25% ఖర్చుపెట్టామన్నారు.  ఆ జి.ఓ.ను కూడా మీరు వయొలేట్ చేశారు.  అది కూడా స్పష్టంగా ఉన్నది.  హైదరాబాద్ చుట్టుప్రక్కల ఉన్న ఎస్.సి.లకు గతంలో డి.కె.టి. పట్టాలు ఇచ్చారు.  ల్యాండ్ విలువ పెరిగితే ఆ పెరిగిన విలువను

ఎస్.సి.లు అనుభవించకూడదని ఆ పట్టాలు కూడా కేన్సిల్‌చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారులకు ఈ ప్రభుత్వం అప్పచెప్పింది. ఇది వాస్తవం.

MR. SPEAKER: Leader of the Opposition, you are on protest.

శ్రీ నారా చంద్రబాబునాయుడు: అధ్యక్షా, నేను ఒక్కటే ప్రభుత్వాన్ని రిక్వెస్ట్ చేస్తున్నాను. ఈ రోజు ప్లాన్‌లో గొప్పగా చెప్పారు. 2004-05లో రూ.652 కోట్లు, 2005-06లో రూ.1006 కోట్లు, 2006-07లో రూ.981 కోట్లు, 2007-08లో రూ.1890 కోట్లు, 2008-09లో రూ.5,887 కోట్లు, మొత్తం కలిపి ఈ 5 సంవత్సరాలలో మీరు సబ్‌ప్లాన్ కోసం కేటాయించింది 12.7%. అందులో ఖర్చుపెట్టింది 7.75%. మీరు చూపించిన డబ్బులలో ఖర్చుపెట్టకుండా ఒక్క ఎస్.సి.లకే రూ.10,207 కోతపెట్టారు. ఇది చాలా స్పష్టంగా ఉన్నది. మీరు బడ్జెట్‌లో మాత్రం చూపుతున్నారు. యాక్చ్యువల్‌గా ఖర్చుచేయటంలేదు. బడ్జెట్ ఎస్టిమేట్స్‌లో కోత పడితే వెల్ఫేర్‌కు, సంక్షేమానికి కోతపడుతుంది. మీరు పేదవారికి చూపించే ఈ యాటిట్యూడ్‌కు................

MR. SPEAKER: Please conclude.

శ్రీ నారా చంద్రబాబునాయుడు: అధ్యక్షా, మిమ్మల్ని నేను ఒకటి అడుగుతున్నాను. మంత్రిగారు సమాధానం చెప్పినప్పుడు ఒన్ అవర్ మాట్లాడతారు.

MR. SPEAKER: Importance of the subject ను దృష్టిలో ఉంచుకుని I have given chance for good number of clarifications. The Minister has to give answer to all the clarifications.

శ్రీ నారా చంద్రబాబునాయుడు: ఆయనకు అంత అవకాశం ఇచ్చినప్పుడు, 1999నుండో లేక అంతకంటే ముందునుండో వారు ఇప్పుడు మాట్లాడారు. అంత ప్రిపేర్డ్‌గా ఉన్నారు. ప్రస్తుతం ఫిగర్స్‌కాకుండా అంతకుముందువన్నీ మాట్లాడే పరిస్థితికి వచ్చారు. నేను మీద్వారా ఒకటి అడిగాను. డిసెంబర్‌వరకు 32% మాత్రమే ఎస్.సి., ఎస్.టి. సబ్‌ప్లాన్‌లో మీరు ఖర్చుపెట్టారు. ఇది వాస్తవం అవునో, కాదో చెప్పమనండి. 1/3rd కూడా ఖర్చుపెట్టకుండా తప్పించుకోవటానికి ప్రయత్నం చేస్తున్నారు. ముఖ్యమంత్రిగారు నోడల్ ఏజెన్సీ ఛైర్మన్ కాబట్టి ఎస్.సి., ఎస్.టి. ఎమ్.ఎల్.ఎ.లను పిలిపించి హెడ్‌వారీగా గత సంవత్సరం, ఈ సంవత్సరం ఇంతమేరకు ఖర్చుపెట్టాము, ఎక్కడా డైవర్షన్ కాలేదని మీరు నిరూపించండి. మీరు నిరూపించకుండా, ఒక మీటింగ్ కూడా పిలవకుండా ఎస్.సి.లకు, ఎస్.టి.లకు అన్యాయం చేస్తున్నారు కాబట్టి తెలుగుదేశంపార్టీ తరపున దీనిని తీవ్రంగా భావిస్తూ నిరసన వ్యక్తంచేస్తూ వాకౌట్ చేస్తున్నాము.

(ఈ సందర్భంగా తెలుగుదేశంపార్టీ శాసనసభ్యులు సభనుండి వాకౌట్ చేశారు.)

శ్రీ గుండ మల్లేష్ (బెల్లంపల్లి): అధ్యక్షా, మన రాష్ట్రంలో ఎస్.సి., ఎస్.టి.లు 2 కోట్లకు పైగా ఉన్నారు. ఇది ఎస్.సి., ఎస్.టి.లకు సంబంధించిన ముఖ్యమైన సమస్య. వారికి ప్రేమ లేదని నేను అనటంలేదు. కాని నిధులు కేటాయించటంలో బాధ్యతారాహిత్యాన్ని ప్రదర్శిస్తున్నారు. గత శాసనసభలో రాజశేఖరరెడ్డిగారు

ఉన్నారు. నోడల్ ఏజన్సీ కావాలని ఇక్కడనుండి మాట్లాడాము, బయట పోరాటాలు జరిగాయి. నోడల్ వ్యవస్థ వచ్చింది, అది అమలుజరగటంలో విఫలమైనది. జస్టిస్ పున్నయ్య సిఫారసులు అమలుచేయటంలేదు. మన హౌస్‌లోనే ఒక కేబినెట్ మంత్రి కోనేరు రంగారావు కమిటి ఎస్.సి., ఎస్.టి.ల కోసం చేసిన సిఫారసులను అమలుచేయటంలేదు.

MR. SPEAKER: You are on protest.

శ్రీ గుండ మల్లేష్ : సబ్‌ప్లాన్ అమలుజరగటంలేదు. మహిళా సాధికారికతకు సంబధించిన విషయంలో, ఎస్.సి. మరియు ఎస్.టి.లకు పావల వడ్డీ ఇచ్చే విషయంలో చర్యలు తీసుకోవటంలేదు. మోసపూరితమైన విధానాలు అమలవుతున్నాయి. గౌరవ ముఖ్యమంత్రిగారు సీనియర్, అన్నీ తెలిసిన ముఖ్యమంత్రి రోశయ్యగారు ఉన్నారు. వారు స్పందించి జిల్లా ఎమ్.ఎల్.ఎ.లతో ఎట్లా అయితే సమీక్షా సమావేశాలు జరుపుతున్నారో అదేవిధంగా ఎస్.సి., ఎస్.టి.లతో ఒక సమావేశం ఏర్పాటుచేసి దీనిమీద నిర్దిష్టంగా, ప్రణాళికాబద్ధంగా చేయకపోతే కష్టం అవుతుంది. కాగితాలమీద అంకెలగారడీ చేసి మోసంచేసే విధానానికి నిరసనగా మా పార్టీ తరపున వాకౌట్ చేస్తున్నాము.

(ఈ సందర్భంగా సి.పి.ఐ. పార్టీకి చెందిన గౌరవసభ్యులు వాకౌట్ చేశారు.)

శ్రీ గంటా శ్రీనివాసరావు(అనకాపల్లి): ఎస్.సి., ఎస్.టి.లకు సంబంధించి రాజ్యాంగం ప్రకారం ఎస్.సి.లకు 16.2%, ఎస్.టి.లకు 6.6% ఖర్చుపెట్టవలసిన నిధులు ఖర్చుచేయటంలేదు. కేటాయింపులు, ఖర్చులు చూసుకుంటే సంబంధం లేకుండా ఉన్నది. కేటాయింపులు గొప్పగా, ఖర్చులు కేటాయింపులతో సంబంధం లేకుండా ఉంటున్నది. ఎస్.సి., ఎస్.టి.లు ఉండే ప్రాంతాలలో వారి అభ్యున్నతికి ఈ నిధులు ఖర్చుచేయకుండా ప్రక్కదారి పట్టిస్తూ అవుటర్ రింగ్‌రోడ్డుకో, మూసి నదికో, హుస్సేన్‌సాగర్‌కో లేక వేరే ప్రాంతాలకో ఖర్చుపెడుతూ ఎస్.సి., ఎస్.టి.లకు అన్యాయం చేస్తున్న విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినా సరిచేసుకోవటంలేదు. మరల రేపు చేసే ఖర్చు విషయంలోనైనా ఈ విధంగా చేయకుండా, ఆయా వర్గాల వారి ప్రయోజనాలకే ఖర్చుచేస్తామనే నిర్ణయం తీసుకుంటామనే మాట ప్రభుత్వం తరపునుండి రానందుకు ప్రజారాజ్యం పార్టీ తరపున నిరసన తెలియచేస్తున్నాము.

(ఈ సందర్భంగా ప్రజారాజ్యంపార్టీకి చెందిన గౌరవసభ్యులు నిరసన వ్యక్తంచేసిన అనంతరం తమ తమ సీట్లలో ఆసీనులయ్యారు.)

శ్రీ జి. కిషన్‌రెడ్డి: మన రాష్ట్రంలోగాని, దేశంలోగాని దళితులు, గిరిజనులు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఇంకా నిర్లక్ష్యానికి గురవుతున్నారు. వారి కోసం కేటాయిస్తున్న వేల కోట్ల రూపాయలు దుర్వినియోగం అవుతున్నాయి, దారి మళ్లిస్తున్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ లక్ష్యాలను మనం చేరుకోలేకపోతున్నాము. అధికారులు, మంత్రులు దృష్టిపెట్టి ఏ నిధులైతే వారి సంక్షేమంకోసం ఖర్చుచేయాలో ఆ మేరకు చేయలేకపోతున్నారు.

ఉ.11.00

అనేకరకాలుగా పోరాటాలు చేసిన తరువాత సుమారు ఈ రోజు దళితులకు, గిరిజనులకు 23 శాతం నిధులు కేటాయిస్తున్నప్పటికి ఆ నిధులు సరైన పద్ధతిలో ఖర్చు చేయలేకపోతున్నారు. కాబట్టి వారికి న్యాయం జరగడం లేదు. వారి యొక్క సామాజిక సమస్యలు, మౌలిక సమస్యలు, కనీస సౌకర్యాలు పరిష్కారం చేయలేకపోతున్నాము. దానిలో వైఫల్యం చెందాం కాబట్టి ఈ శాసనసభలో గత 5 సంవత్సరాలుగా అనేకసార్లు దీని గురించి చర్చించుకున్నాము. అయినా, వారికి న్యాయం జరగడం లేదు. కాబట్టి ప్రభుత్వ వైఖరికి నిరసనగా బిజెపి పార్టీ తరపున వాకౌట్ చేస్తున్నాను.

( శ్రీజి.కిషన్ రెడ్డి వాకౌట్ చేశారు. )

శ్రీ జూలకంటి రంగారెడ్డిః మన రాష్ట్రంలో ఎస్సి, ఎస్టి వారు రెండుకోట్ల మంది ఉన్నారు. మీరు పొద్దున లేస్తేనే ఇందిరమ్మ రాజ్యం అంటారు. ఇందిరమ్మగారే 1980లో ఎస్సి, ఎస్టి సామాజిక వర్గాలకు పూర్తిగా న్యాయం జరగలేదనే ఉద్దేశ్యముతో వారు నివసిస్తున్న వాడలలో వ్యక్తిగతంగా వారి ఆర్థికపరిస్థితిని మెరుగుపరచడానికి ప్రత్యేకంగా కొన్ని పథకాలు తీసుకురావడం జరిగింది. ఇందిరాగాంధీ గారి ఆశయాలను అణగతొక్కే పద్ధతిలో వారికోసం ఖర్చు చేసే నిధులను పక్కదారి మళ్లిస్తున్నారు. ఆ విధంగా చేయడం చాలా అన్యాయం . రాష్ట్రంలో కాని, జిల్లాల్లో కాని ఈ పథకాలు సరిగా అమలు అవుతున్నాయా, లేదా? జిల్లా కలెక్టర్, చీఫ్ సెక్రటరీ అధ్యక్షతన కమిటీలు వేశారు. కాని వారు ఎక్కడా రెవ్యూ చేయడం లేదు. హాస్టల్స్‌లో మేము పడుకున్నాము. హాస్టల్ విద్యార్థులు చాలా నికృష్టమైన జీవితాలు అనుభవిస్తున్నారు. వారికి కనీస వసతులు లేవు. మెస్‌ఛార్జీల విషయంలో మేము అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానాలు రాలేదు కాబట్టి ప్రొటెస్ట్ చేస్తూ మా పార్టీ తరపున వాకౌట్ చేస్తున్నాము.

( శ్రీజూలకంటి రంగారెడ్డి వాకౌట్ చేశారు. )

డా. ఎన్.జయప్రకాష్ నారాయణ(కూకట్‌పల్లి)ః దళితవర్గాల సమస్య పుట్టుకతోనే వివక్షత ఉన్న సమస్య. వేలాది సంవత్సరాలుగా ప్రపంచంలో ఎక్కడా లేని రీతిలో ఈ దేశంలో పుట్టుకతోనే మీ బ్రతుకింతే అని శాసించిన కారణంగా రాజ్యాంగంలో ఏర్పాటు చేసుకున్నాము. ఈ వివక్ష పోవాలంటే ఏ తల్లి గర్భాన పుట్టిందనే తేడా లేకుండా అందరితో సమానంగా విద్య, మంచి ఆరోగ్యం, సంపద, నైపుణ్యం అందాలి. కాని అంకెల గారడి మనం చూస్తున్నాము. ఓటు బ్యాంకులాగా వాడుతున్నాము. ఎస్సి, ఎస్టిలకు ఇన్ని ప్రయోజనాలు చెబుతున్నప్పటికీ ఆ వర్గాలలో పేదరికం పోలేదు. విధానాలలోనే ఈ తీవ్రమైన లోపాన్ని నిరశిస్తూ సభలో కూర్చుంటున్నాను.

శ్రీ పిల్లి సుభాష్‌చంద్రబోస్ః అధ్యక్షా, చాలా దురదృష్టం . షెడ్యూల్డ్ కులాల వారి విద్యాభివృద్ధికి వారి యొక్క రైట్స్ ప్రొటెక్ట్ చేయడానికి పెద్దయెత్తున్న ఈ ప్రభుత్వం కృషి చేస్తున్నది. వారి పరిపాలన సమయంలో ఏ మాత్రం కూడా దృష్టి పెట్టకుండా మమ్ములను విమర్శించడం చాలా దురదృష్టం . సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన వివరాలు ఇప్పుడే తమ సమక్షంలో ఉంచడం జరిగింది. ఆనాటికి, ఈనాటికి పోల్చి చూస్తే నక్కకు, నాగలోకానికి ఉన్న ంత తేడా ఉంది. నేను ఆర్థిక శాస్త్రం చదువుకోలేదు, ఆర్థికనిపుణుడిని కాదు. ఏదేశంలో అయినా, రాష్ట్రంలో అయినా ఎలకేషన్ చేసిన మొత్తం ఖర్చు పెట్టే విధానం జరుగుతుంది. వారు ఎప్పుడైనా ఆ విధంగా చేసి ఉంటే నేను బహిరంగంగా క్షమాపణ చెబుతాను. అటువంటి ప్రయత్నమే వారు

చేయలేదు. ఇంత పెద్దయెత్తున ఎస్‌సిల విద్యాభివృద్ధికి కృషి చేస్తుంటే మాకు పేర్లు పెట్టడం అనేది కేవలం బురదచల్లడం తప్ప ఇంకొకటి కాదు. వారిఎక్స్‌పెండిచర్, మా ఎక్స్‌పెండిచర్ లేకపోతే వివర్శించవచ్చు. హాస్టల్సు ఏర్పాటు విషయంలో, విద్యార్థుల స్కాలర్‌షిప్స్ విషయంలో, సంక్షేమ కార్యక్రమాల, అభివృద్ధి కార్యక్రమాల విషయంలోనూ ఎక్కడా పొంతన లేదు. కొన్ని కార్యక్రమాలు వారికి స్ఫృహ కూడా రాలేదు. అటువంటి కార్యక్రమాలు అమలు చేస్తున్నప్పటికీ ప్రతిపక్షంగా అభినందించమని అనడం లేదు, విని ఊరుకుంటే బాగుండేది వారు ఆ విధంగా కూడా చేయలేదు.

హౌసింగ్ విషయంలో 50 శాతం కేటాయించామని చెబుతున్నారు. కాని మేము హౌసింగ్, రేషన్‌కార్డ్స్, పెన్షన్సు మొదలైన వాటి విషయంలో వెనుకబడిన కులాలకు, ఆర్థికంగా వెనుకబడిన వారికి అందరికీ శాచురేషన్ మోడ్‌లో వెళుతున్నాము తప్ప ఇంకొకటి కాదు. వారు 50 శాతం ఇచ్చామని గొప్పగా చెప్పడం ఆలోచనారాహిత్యం తప్ప మరొకటి కాదు. మేము ట్రాన్స్‌పరెంట్‌గా ఉన్నాము. ప్రతి సంవత్సరం షెడ్యూల్డ్ కులాలకు చెందిన శాసనసభ్యులతో, శాసనమండలి సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి, మా అధికారులను పిలిపించి అవసరమైన కార్యక్రమాలు చేయడానికి చర్యలు చేపట్టాము. మొన్న సెప్టెంబర్ 2వ తేదిన వారందరితో మీటింగ్ కూడా పెట్టాము. మరల రేపు 18వ తేది తరువాత వారందరితో సమావేశం ఏర్పాటు చేయాలని శాసనసభ్యులకు చెప్పడం జరిగింది. షెడ్యూల్డ్ కులాల నిధులను ఖచ్చితంగా అమలు చేయాలని ఆలోచనా దృక్పథం కలవాడిని. ఈ విషయం గురించి అధికారులతో టైమ్ టు టైమ్ ఇన్‌సిస్ట్ చేయడం జరుగుతుంది. వారి రైట్స్ ప్రొటెక్ట్ చేయడం కోసం ప్రయత్నం చేస్తున్నాము.

వారి ప్రభుత్వం హయాంలో 8 సబ్ కోర్టులు మాత్రమే ఉన్నాయి. కాని ఇప్పుడు 23 సబ్‌కోర్ట్సు స్థాపించాము. అట్రాసిటీస్ జరిగినప్పుడు దానిలో సత్వరమైన న్యాయం జరగాలని ఆవిధంగా ఏర్పాటు చేయడం జరిగింది. రిపీటెడ్‌గా వాటి గురించి సమావేశాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. షెడ్యూల్డ్ కులాల అట్రాసిటీస్ ఎక్కువగా ఎక్కడ జరుగుతున్నాయో ఆ ప్రాంతాలలో స్పెషల్ పోలీస్ స్టేషన్సు పెట్టడం జర్తిగింది. 25 ఇంపార్టెంట్ కేసులను ఐడెంటిఫై చేసి వాటిలో 12 కేసులకు స్పెషల్‌పి.పి.లను ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ విధంగా వారికి అనేకరకాల కార్యక్రమాలు చేస్తున్నాము. ఈ ప్రభుత్వాన్ని అభినందించవలసింది పోయి, కనీసం చూసి ఊరుకుంటే సంతోషించే వాడిని. 2007వ సంవత్సరంలో నోడల్ ఏజన్సీలను ప్రారంభించడానికి ముందు డైవర్షన్ జరిగినా, నోడల్ ఏజన్సీలు ఏర్పాటైన తరువాత డైవర్షన్ జరగకుండా ఖచ్చితంగా నిబంధనలు ప్రకారం వారి నిధులు వారికి ఖర్చు పెట్టడానికి మేము సకల చర్యలు తీసుకుంటున్నాము.

ఉ 11.10

డా. జె. గీత (సమాచారశాఖమంత్రి) : అధ్యక్షా, ఇంత సుదీర్ఘమైన చర్చ జరిగింది. సంబంధిత మంత్రిగారు అన్ని వివరాలు అంకెలతో సహా వారి సమయంలో ఏం జరిగింది, మన టైంలో ఏం జరిగింది అని అన్నీ వివరించినా కూడా వాకౌట్ చేశారంటే నాకు అసలు అర్థం కావడం లేదు. పూర్తిగా రాజకీయ లబ్ధి తప్ప ఇంకేమీ కనబడడం లేదు. వీళ్లు చేసినటువంటి ఈ ఒక్క చర్య రాష్ట్రంలో ఈ ప్రోగ్రాం చూస్తున్నటువంటి మన యస్‌సి, యస్‌టిలు ఎవరూ మురిసిపోరు. మురిసిపోయే అవకాశం లేదు. వీళ్లు వున్న హయాంలో, వీళ్ల టైంలో 9 సంవత్సరాలు ఏం చేశారు వీళ్లు? 9 సంవత్సరాలు ఏమీ చేయకుండా మేము చేస్తుంటే మళ్లీ కూడా మమ్ములను వేలెత్తి చూపడం అంటే ఎవరూ దీనిని సహించేది లేదు. అది కాకుండా నేను అడుగుతున్నాను.

This is something I would like to say: "Those who live in glass houses cannot throw stones at others". అని ఒక సామెత వుంది. ఈ రోజు మనం అంకెలతో సహా చూస్తున్నాము. ఎంత పెద్ద మార్పు వచ్చింది. ఈ రెండూ కూడా అపెక్స్ బాడీ గాని, నోడల్ ఏజెన్సీ గానీ వేసింది మన టైంలోనే. ముఖ్యమంత్రి గారు కూడా రెండు మీటింగ్‌లు పెట్టారు. పెట్టి, ప్రతి ఒక్క బడ్జెట్ ఎలొకేషన్ మీటింగ్‌లో కూడా సంబంధిత అధికారులను పిలుచుకొని ఎలాంటి స్కీమ్స్‌కు మనం ఎంత ఎలొకేట్ చేయాలని చెప్పి వారు కేటాయించారు. మంత్రిగారి సమర్థమైనటువంటి సమాధానానికి మేమంతా కూడా వారిని హర్షిస్తున్నాము, వారిని అభినందిస్తున్నాము. యస్‌సిలకు, యస్‌టిలకు ఏమైనా న్యాయం జరిగింది అంటే ఎప్పుడూ కూడా కాంగ్రెస్ ప్రభుత్వాలు వున్నప్పుడే జరిగిందని చెప్పి ఖరాఖండీగా చెప్పి నేను ముగిస్తున్నాను.

డా. కె. రోశయ్య (ముఖ్యమంత్రి): ఇంత ప్రధానమైన సమస్య ప్రశ్న, జవాబుల సందర్భంలో రావడం విచారిస్తున్నాను. ఎవరికైనా ఆసక్తి వుంటే దీనిని ఒక స్పెషల్ డిబేట్ క్రింద తమరి పర్మిషన్ తీసుకొని హౌస్‌లో డీటైల్డ్‌గా డిస్కస్ చేసి వుంటే చాలా గౌరవప్రదంగా వుండేది. అలాంటి ప్రయత్నం చిత్తశుద్ధితో చేసి వుంటే నా వరకు నేను సంతోషించేవాడిని. మామూలుగానే ఈ వర్గాల పట్ల, యస్‌సి, యస్‌టి, మైనారిటీలు, ఇతర బలహీన వర్గాల పట్ల నాకు చాలా అభిమానం వుంది, నాకు చాలా అభిమానం వుందని గుండెలు గుద్దుకుంటే, చంకలు ఎగురవేస్తే రాదు అది. ఇది ఆచరణలో వుండాలి. ఒక్కటే మనవి చేస్తున్నాను. ఈ బలహీన వర్గాల పట్ల సామాజికంగా శక్తి కలిగినటువంటి వారు దురాగతాలకు పాల్పడుతూ వుంటే వాళ్లు మామూలు కోర్టులలోకి వెళితే వాళ్ల జీవితాంతం కూడా ఫైట్ చేయలేని పరిస్థితి వుంది. యస్‌సి ఎట్రాసిటీస్ యాక్ట్ అని తీసుకువచ్చి వాళ్లకు రక్షణ కల్పించాలని, రక్షణ కల్పించేది కూడా సిఆర్‌పిసిలో వున్నటువంటి కండిషన్స్ కంటే బలమైన కండిషన్స్ పెట్టి వాళ్లు సమాజంలో తలెత్తుకొనేలా చేయాలి, వాళ్లను న్యూనతగా చూడబడకూడదు, అందరి కంటే సమానమే కాదు, అందరి కంటే స్పెషల్ హక్కులు ఇవ్వాలని చట్టం తెచ్చింది శ్రీమతి ఇందిరా గాంధీ గారు. అందువల్ల అసలు కమిట్‌మెంట్ వున్న పార్టీని ఇట్లా మాట్లాడడం న్యాయం కాదు. నేను మాట్లాడుతూ వుంటే వాళ్లు ఇట్లా మాట్లాడుతూ వుంటే గౌరవనీయులైన నర్సింహులు గారు క్వొశ్చన్ అవరా, డిబేట్ జరిగిందా నేను ఇక్కడ కూర్చొని వుంటే నాకు అర్థం కానటువంటి పరిస్థితి వచ్చింది. దాని తరువాత ఇవతల నుండి శైలజానాథ్ గారో, ఎవరో మాట్లాడుతూ వుంటే చంద్రబాబు నాయుడు గారు ఇంటరాక్ట్ అయ్యి ఇది డిబేట్‌గా మారుస్తున్నారని అన్నారు. పక్కన కూర్చున్నప్పుడు వారికి ఒక్క మాట చెప్పి వుంటే చాలా సంతోషించేవాడిని ఇది క్వొశ్చన్ అవర్, క్వొశ్చన్ అవర్‌గా జరుపుకుందామనే మాట. నేను గానీ, మరొకరు గానీ చంద్రబాబు నాయుడు లాంటి వాళ్లకు క్వొశ్చన్ అవర్‌ను క్వొశ్చన్ అవర్‌గా జరుపుకుందామండీ అనే మాట చెప్పవలసి రావడం చాలా బాధ వేస్తుంది. నేను ఒక్కటే కోరుతున్నాను. ఇంతసేపు డిస్కషన్ చేశాము, ఇది సముచితమేనా? మిగతా ప్రశ్నలు ఏమిటి? ఈ సమస్యకు వున్నటువంటి ప్రాధాన్యత దృష్ట్యా వారికి నిజంగా, రియలిస్ట్‌క్‌గా ఈ సమస్యను చర్చించాలని వుంటే ఒక నోటీసు ఇస్తే ఎవరు కాదన్నారు? బిఏసిలో కూడా చెబుతున్నాము. ఏ సమస్య తీసుకువచ్చినా ప్రభుత్వం వెనుకాడదు. సంబంధిత మంత్రిగారు కూడా చాలా వివరం ఇచ్చారు. సర్, మనిషి నేను పొడవు అనడానికి నా పక్కన వున్నటువంటి ధర్మాన ప్రసాదరావుని చూపించి 5 అడుగుల 9 అంగుళాలు వున్నాడు, రోశయ్య గారు 2 అంగుళాలు పెచ్చు వున్నాడు అంటే పొడవెంతో, ఎత్తు ఎంతో తెలుస్తుంది. కంపారిజన్ అంటే ఏదో వాళ్ల పీరియడ్‌లో చెయ్యలేదని తప్పు పట్టడం కాదు. చెయ్యనటువంటి వాళ్లు ఇవాళ పెద్దగా నోరు పెట్టుకొని వారే వాళ్ల కోసం పుట్టినట్లుగా, వారి సేవలో తరించేటట్లుగా మాట్లాడుతూ వుంటే వాస్తవం చెప్పవలసి వస్తుంది. కొన్నిసార్లు వాస్తవాలు వినడానికి కఠినంగా వుంటాయి. ఇది సరైన పద్ధతి కాదు. వారి నిబంధనల ప్రకారంగా సభ నడిపించడానికి ప్రతిపక్షం, ప్రధాన ప్రతిపక్షం అందరూ కూడా కలిసిరావాలి.

ఇంకా మా పార్టీ తరపున, మా పార్టీ తరపున అంటే నేను అడుగుతున్నాను. వాళ్ల పార్టీ ఎంతమంది వున్నారు, ఏమిటని? ఒక్కొక్కళ్లు వున్నవారు కూడా మా పార్టీ తరపున మేము వాకౌట్ చేస్తున్నామని చేసేటప్పుడు మీ పార్టీ తరపున ఎంతమంది వున్నారని అడిగితే ఒక్కళ్లు వున్నారు. సో, అధ్యక్షా ఇవాళ ప్రశ్న, జవాబులాగా నేను కూడా దీనిని టైం లాగదలచుకోలేదు. అది నాకు సబబు అనిపించడం లేదు. నేను ఒక్కటే కోరుతున్నాను. ఇలాంటి సమస్య ఏదైనా వుంటే ఇప్పటికే ఈ కొద్ది మాసాలలోనే నేను రెండు ప్రత్యేక సమావేశాలు పెట్టి 2010-11 బడ్జెట్ ప్రిపరేషన్ ముందు కూడా ఆ శాఖలవారితో మాట్లాడి జాగ్రత్తగా తీసుకోండి అని అనేకమైన సూచనలు చేయడం జరిగింది. ఇంకా ఎక్కడైనా సర్దుబాటు చేయవలసి వుంటే మేము మొరటుగా వ్యవహరించే వాళ్లము కాదు, సర్దుబాటు చేయవలసిన అవసరం వుందని సూచన వచ్చినప్పుడు పాజిటివ్‌గా పరిశీలించి బడ్జెట్‌లో ప్రొవిజన్ ఎగ్జాక్ట్‌గా లేకపోయినా, ఇంకా కావాలంటే అడిషనల్‌గా ఇచ్చి అయినా ఈ వర్గాల సముద్ధరణ కోసం ప్రయత్నం చేయడం మా ప్రభుత్వ కర్తవ్యం. అది మా బాధ్యతగా చేస్తాము. అంతేగానీ ఏ తల్లి కూడా నా పిల్లవాడికి అన్నం పెట్టాను, అన్నంలో పెరుగు వేశాను, కూర వేశాను అని ఎవరూ చెప్పుకోరు. అలాగే మేము చేశాము ఇది, మేము చేశాము ఇది అని చెప్పుకొనే దానికి ప్రయత్నం చేయడం లేదు. ఎప్పుడు చెప్పవలసి వస్తుందంటే పొరుగున వున్న ఆవిడ మా ఇంటిలో మా పిల్లల గురించి వాపోతూ వుంటే అమ్మా, నీకింత వాపోయే బాధ అక్కరలేదు, మా పిల్లలను మేము బాగానే చూసుకుంటున్నాము అని చెప్పడం కోసమే ఈ ప్రయత్నం చేస్తున్నాము.

## బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన

ప్రశ్న నెం.114 (1696)

శ్రీ జి. కిషన్ రెడ్డి – గౌరవనీయులైన సహకార, కార్మిక, ఉపాధికల్పన శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

(అ) చదువును కొనసాగించకుండా వేలాదిమంది పిల్లలు కార్మికులుగా పనిచేస్తున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయితే, చట్టానికి వ్యతిరేకంగా కార్మికులుగా పనిచేస్తున్న పిల్లల జిల్లావారీ సంఖ్య ఎంత;

(ఇ) బాల కార్మికుల చట్టాన్ని కట్టుదిట్టంగా అమలుపరచడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి?

**సహకార, కార్మిక, ఉపాధికల్పన, ఫ్యాక్టరీలు, బాయిలర్ల శాఖ మంత్రి ( శ్రీ రాంరెడ్డి వెంకట రెడ్డి ):**

(అ) కాదండీ.

(ఆ) జిల్లావారీ వివరాలను సభకు సమర్పించడమవుతుంది. బడి మానివేసిన బడిపిల్లలు (2009-10 జిల్లా వారీ) వివరాలను సభా సమక్షంలో వుంచడమయింది. (అనుబంధం-1)

(ఇ) కేంద్ర ప్రతిపాదిత పథకం క్రింద నేషనల్ ఛైల్డ్ లేబర్ ప్రాజెక్టు పాఠశాలలను అన్ని జిల్లాలలో ఏర్పాటు చేయడమయింది.

ఎంసి మెహతా Vs స్టేట్ ఆఫ్ తమిళనాడు, ఇతరుల డబ్ల్యుపి.నెం.465/86లోని గౌరవ సుప్రీంకోర్టు ఆదేశాలను పురస్కరించుకొని తప్పుచేసిన యజమానుల నుండి రూ.55,36,743/-లను వసూలు చేసి పునరావాసం కల్పించిన బాల కార్మికుల సంక్షేమం కోసం జిల్లా బాల కార్మిక పునరావాసం-కం-సంక్షేమ నిధికి జమచేయడం జరిగింది.

ఇప్పటివరకు 5,157 ప్రాసిక్యూషన్లను ప్రారంభించడం జరిగింది.

రూ. 70,77,710/-ల మొత్తాన్ని కనీస వేతనాలలో తేడా నిమిత్తం అవార్డు చేసి, కార్మిక శాఖ సిబ్బంది నిర్వహించిన ఓపెన్ కోర్టులలో వసూలు చేయడం జరిగింది.

జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులతోపాటు జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో 'బడిబాట' కార్యక్రమాన్ని 2009, జూన్ 12 నుండి 27 వరకు నిర్వహించడమయింది. ఈ కార్యక్రమంలో బాల కార్మికుల ఉపాధికి వ్యతిరేకంగా ముమ్మర ప్రచారాన్ని చేయడమయింది. పట్టణ, గ్రామీణ ప్రాంతాలలోని ప్రతి ప్రముఖ ప్రదేశాలలో స్టిక్కర్లను అంటించడం, విస్తృతమైన ప్రచారాన్ని చేపట్టడం జరిగింది.

కార్మిక శాఖ, బాల కార్మిక వ్యవస్థను రూపుమాపడానికి నిరంతరం ప్రత్యేక డ్రైవ్‌లను నిర్వహిస్తూ, రక్షణా చర్యలను చేపడుతున్నది.

ఉ.11.20

శ్రీ జి.కిషన్ రెడ్డిః అధ్యక్షా, ఇది ఒక సామాజికమైన సమస్య. మంత్రి గారిచ్చిన సమాధానంలో పొందుపరిచినట్లు బడి మానేసిన పిల్లలలో ఆరు నుండి 14 సంవత్సరాల మధ్య ఉన్న వారి సంఖ్య పూర్తిగా వాస్తవ విరుద్ధం. దానిని నేను డిస్‌ప్యూట్ చేయదలచుకోలేదు. మంత్రి గారు ముందే చెప్పారు. ఉదాహరణకు శ్రీకాకుళంలో 674 మంది బడి మానేసినవారున్నట్లు చెప్పారు. ఇది పూర్తిగా ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంటుకు సంబంధించిన విషయం కాని వారికి(కార్మిక మంత్రి గారికి) సంబంధం లేని విషయం. కాబట్టి నేను దాని గురించి వదిలేస్తున్నాను. 2002లో ఇదే అసెంబ్లీలో మనం బాల కార్మిక వ్యవస్థను నిషేధిస్తూ ఒక చట్టంచేయడం జరిగింది. కేంద్రం కూడా 2002లో 86వ కాన్‌స్టిట్యూషన్ అమెండ్‌మెంట్ చట్టం ద్వారా నిర్బంధ ప్రాథమిక విద్య చట్టం చేయడం జరిగింది. అదే విధంగా 2008లో Right to free and compulsory education for children bill కూడా తీసుకొచ్చి అమలు చేస్తున్నాం . ఈరోజు నేను డ్రాపవుట్స్ సంఖ్య చెబుతాను. ఐదో క్లాసు లోపల 19 శాతం బాలురు, 18 శాతం బాలికలున్నారు. ఏడో తరగతి లోపల 30 శాతం బాలురు, 35 శాతం బాలికలు, పదో తరగతి లోపల 62 శాతం బాలురు, 64 శాతం బాలికలున్నారు. అదే విధంగా యస్సీలను తీసుకుంటే ఐదో క్లాసు లోపల 21 శాతం బాలురు, 20 శాతం బాలికలున్నారు. యస్టీలు ఐదో క్లాసు లోపల 43 శాతం బాలురు, 49 శాతం బాలికలు, పదో తరగతి లోపల యస్సీలు 48 శాతం బాలురు, 70 శాతం బాలికలు,

యస్టీల సంఖ్య 81 శాతం బాలురు, 83 శాతం బాలికలున్నారు. ఈరోజు వీళ్లంతా ఎందుకు బాల కార్మికులుగా మారిపోతున్నారు?

మిస్టర్ స్పీకర్: కిషన్ రెడ్డి గారూ, మీ దగ్గరున్న వివరాలు మినిస్టర్ గారికివ్వండి....

శ్రీ జి.కిషన్ రెడ్డి: పట్టణ ప్రాంతాలలోని షాపుల్లోనో, ఆఫీసుల్లోనో బాల కార్మికులుగా పని చేస్తున్న వారి సంఖ్యను పరిగణన లోకి తీసుకున్నంత మాత్రాని ఈ వ్యవస్థ మారదు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చెప్పినట్లు child who drops out and remains out of the school is a child labour. కాబట్టి డ్రాపవుట్స్‌కు సంబంధించి ఏ రకమైన చర్యలు తీసుకుంటున్నారు అన్నది ముఖ్యం.

(అధికార పక్ష సభ్యుల నుంచి అవాంతరాలు)

మిస్టర్ స్పీకర్: కిషన్ రెడ్డి గారూ క్వశ్చన్‌కు పరిమితమై మాట్లాడండి.....

శ్రీ జి.కిషన్ రెడ్డి : బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన అన్నది ఒక సామాజిక సమస్య తప్ప ఇది ఏ ఒక్క రాజకీయ పార్టీకి సంబంధించిన సమస్య కాదు. ఈరోజున బాల కార్మికులుగా మారుతున్న దళిత, గిరిజనులకు సంబంధించిన సమస్యగా తప్ప దీనిని రాజకీయ దృక్పథంలో చూడకూడదని కోరుతున్నాను. ఈరోజున ప్రాథమిక పాఠశాలలు 2128 బస్తీలలో లేవు. అదే విధంగా బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన జరగాలంటే ఏదో పరిశ్రమలలోనో, ఇళ్లల్లోనో లేక ఆఫీసుల్లోనో పని చేస్తున్న బాల కార్మికులను ఆ పని చేయకుండా నిరోధించే చట్టాన్ని మనం సరిగా అమలు చేయడం లేదు. కాబట్టి అదొక్కటే సమస్య పరిష్కారానికి ఉపయోగపడదు. ఈరోజు గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలు కూలీ పనుల కోసం పట్టణాలకు తమ పిల్లల చదువులను కూడా వదిలేసి వస్తున్నారు, ఆ పిల్లలు ఈవేళ పరిశ్రమలలోనో, ఇళ్లల్లోనో లేక ఆఫీసుల్లోనో పని చేస్తున్నారు. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్‌కు వెళ్లి చూస్తే వేలాది మంది బాల కార్మికులు మనకు కన్పిస్తారు.

మిస్టర్ స్పీకర్: క్వశ్చన్ పైనే అడగండి. Confine yourself to question.

శ్రీ జి.కిషన్ రెడ్డి : కాబట్టి బాల కార్మికులలో చాలా మంది స్కూల్ డ్రాపవుట్స్ వున్నారని, ఆ సంఖ్యను తగ్గించడం కోసం ప్రభుత్వం ఏరకమైన చర్యలు తీసుకుంటుందో చెప్పాలని కోరుతున్నాను. ఈరోజు మిడ్ డే మీల్స్ స్కీము చాలా స్కూళ్లలో సరిగా అమలు జరగడం లేదు. దాని అమలుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నం ఏమిటి? ఈరోజు చాలా స్కూల్స్ అద్దె భవనాలలో నడుస్తున్నాయి. హైదరాబాదు లాంటి నగరాలల్లోనే ప్రభుత్వ స్కూళ్లలో కనీస సౌకర్యాలు లేని పరిస్థితి వుంది. దీని పరిష్కారం కోసం ప్రభుత్వం ఏ రకమైన చర్యలు తీసుకుంటుంది? ఈరోజు చాలా స్కూళ్లలో చదువు వదిలేసి బాల కార్మికులుగా వున్న వారు గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన వారే. వాళ్ల పిల్లలను స్కూల్స్‌లో చేర్పించాలంటే బర్త్ సర్టిఫికేట్లు అడుగుతున్నారు. గ్రామీణ ప్రాంతాలలో బర్త్ సర్టిఫికేట్లు తీసుకునే అవకాశాలు చాలా తక్కువ. వాళ్లు వలస వచ్చి ఏడు, పది సంవత్సరాల మధ్య కాలంలో స్కూళ్లల్లో చేర్పించడానికి టి.సి. లు అడుగుతున్నారు, ఈ అవకాశం కూడా వాళ్లకు లేదు. ఈవిధంగా చిన్న చిన్న విషయాల కారణంగా వాళ్లను స్కూళ్లలో చేర్చుకోకుండా వారి విద్యావకాశాలను deny చేస్తున్నది. కాబట్టి దీనిపై మనమందరమూ ఆలోచించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ రాంరెడ్డి వెంకట్‌రెడ్డి : అధ్యక్షా, తమకు తెలుసు, ప్రత్యేకంగా ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత రాజీవ్ విద్యా మిషన్ క్రింద ఆరు నుంచి పధ్నాలుగు సంవత్సరాలలోపు బాలలందరికీ వంద శాతం ప్రాథమిక విద్య

కల్పించడం జరుగుతోంది. అదే విధంగా ఈ కార్యక్రమాన్ని Education Guarantee Scheme క్రింద ప్రవేశపెట్టడం జరిగింది. అదే విధంగా బడులు లేని చోట పిల్లల కోసం బడులు నడుపబడుతున్నాయి. గౌరవ సభ్యులు అడిగినట్లు ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు నుంచి వివరాలు సేకరించి వారికి పంపడం జరుగుతుంది. అదే విధంగా బడికి వెళ్లని బాలలకు లేదా బడికి వెళ్లి మధ్యలో మానేసిన బాలల కోసం బ్రిడ్జ్ కోర్సులు నడుపబడుతున్నాయి. అంటే ఆర్‌బిసి లు వీధిబాలలకు మరియు అనాథ బాలలు, కుటుంబాన్ని విడిచిపెట్టి పారిపోయి వచ్చిన బాలల కోసం ఇవి నడుపబడుతున్నాయి. అదే విధంగా నాన్-రెసిడెన్షియల్ బ్రిడ్జ్ కోర్సులను తక్కువ కాలంలో బడి మానేసిన పిల్లల కోసం కూడా సాధారణ పాఠశాలలకు పంపడానికి ప్రయత్నం జరుగుతోంది. ఈ ఆర్‌బిసి లలో సంవత్సరానికి రూ. 10వేల చొప్పున, యన్‌ఆర్‌బిసి లలో సంవత్సరానికి రూ. 3వేల చొప్పున ఒక్కొక్కరికి ఖర్చవుతుంది. ఆర్‌బిసి, యన్‌ఆర్‌బిసి లలో పది నెలల శిక్షణ ఇచ్చిన అనంతరం సాధారణ రోజువారి బడిలో చేర్పించి వారికి ప్రత్యేకంగా హాస్టల్ సదుపాయం కూడా కల్పించబడుతుంది. అదే విధంగా ఆర్‌బిసిలు, యన్‌ఆర్‌బిసి లు – యన్‌జీఓలు మరియు యంఇఓ ల ద్వారా జిల్లా గ్రాంట్-ఇన్-ఎయిడ్ ఇన్‌ఛార్జ్ కమిటీ తో ఇవి నడుపబడుతున్నాయి. అదే విధంగా యంఇఓల నియంత్రణలో ఈ కేంద్రాలు నడుస్తున్నాయి. వీటిని ప్రాజెక్టు అధికారులు మంజూరు చేస్తే, యంఇఓల నియంత్రణలో పని చేస్తాయి. 2008-09 లో ఇచ్చిన సర్వే ప్రకారం 1,71,414 మంది బాలలు బడికి దూరంగా వున్నారు. జిల్లా మరియు మండల స్థాయిలో విద్య, రెవెన్యూ, పంచాయితీరాజ్, పోలీసు శాఖల అధికారులతో కల్గిన టీము ఆధ్వర్యాన ఈ కార్యక్రమాలను క్షేత్ర స్థాయిలో అమలు చేయడం జరుగుతుంది.

అదే విధంగా కిషన్‌రెడ్డి గారు అడిగినట్లు జిహెచ్‌యంసి పరిధిలో కూడా ఈ స్కూల్స్ నడుపబడుతున్నాయి. రంగారెడ్డి మరియు హైదరాబాదు జిల్లాలలో 120 స్కూల్స్‌ను ప్రవేశపెట్టడం జరిగింది. అదే విధంగా బడిబాట కార్యక్రమంలో ఇప్పటి వరకు 58530 మంది పిల్లలను చేర్పించడం జరిగింది. దయచేసి మీద్వారా సభకు మనవి చేస్తున్నదేమంటే, సర్పంచులు మొదలు, యంపిపిలు, జడ్పీ ఛైర్మన్లు, శాసన మరియు పార్లమెంటు సభ్యులు అందరూ దీనికి తోడ్పాటును ఇస్తే ఈ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన పూర్తిగా చేయవచ్చు. అదే విధంగా మొత్తం 2,39,572 మంది పిల్లలను National Labour Project క్రింద స్కూల్స్‌లో చేర్పించడం జరిగింది.

(గౌరవ ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా నేను కోరేది ఒకటే. ప్రతి గ్రామంలోనూ ఒక కౌన్సెలింగ్ సెంటర్ పెట్టాలి.

MR.DEPUTY SPEAKER: You are talking about Primary School.

శ్రీ జి.కిషన్ రెడ్డిః అదే అధ్యక్షా, పేద కుటుంబాల్లోని పిల్లలు బాలకార్మికులుగా మారకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలి. ప్రతి గ్రామంలోనూ బడికి వెళ్లని, లేదా బడి మానేసిన ప్రతి పేదవారిని బాల కార్మికులుగా గుర్తించాలి. వారికి ప్రతి గ్రామంలోనూ ఒక కౌన్సిలింగ్ సెంటరును ఏర్పాటు చేసి, ఆ కుటుంబానికి వున్న లోపాల గురించి, ఇబ్బందుల గురించి, ఎందుకు స్కూల్స్ మానేస్తున్నారనే విషయాన్ని కనుక్కొని, వాళ్ల పిల్లలను స్కూళ్లు మానేయకుండా తప్పనిసరిగా స్కూల్‌కు పంపించే విధంగా చర్యలు తీసుకోవలసిన అవసరం వుంది. ఆవిధంగా చేస్తే గానీ బడి మానేసిన పిల్లలు బాల కార్మికులుగా మారకుండా వుండే అవకాశం వుంది.

ఈ ఛైల్డ్ లేబర్‌కు సంబంధించి బాలల కోసం మనం కేటాయిస్తున్న బడ్జెటు చాలా తక్కువగా వుంది. ఆ డబ్బు కూడా ఖర్చు గాకుండా దుర్వినియోగం అవుతోంది. కాబట్టి ఈ బాల కార్మికులకు సంబంధించిన కేటాయింపులను వివిధ పద్దుల క్రింద సరైన పద్ధతిలో ఖర్చు అయ్యేటట్లు చూడడానికి ఒక కమిషన్ పెట్టి , అవి సరైన పద్ధతిలో ఖర్చు అవుతున్నాయా లేదా ప్రభుత్వం, ముఖ్యమంత్రిగారు జోక్యం చేసుకుని దాన్ని పరిశీలన చేయవలసిన అవసరం వుంది. ఇది ప్రపంచవ్యాప్తంగా వుంది. ఆయా దేశాల వారు యునిసెఫ్ ఆధ్వర్యంలో చర్యలు తీసుకోవడం జరుగుతోంది. స్వర్గీయ రాజశేఖర్ రెడ్డిగారున్నపుడు ఇదే అసెంబ్లీలో బాల కార్మిక వ్యవస్థపైన యునిసెఫ్ ఆధ్వర్యంలో ఒక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. యునిసెఫ్ వారు బాల కార్మిక నిర్మూలన కోసం మన శాసనసభ్యులను గానీ, రాజకీయ పక్షాలు గానీ, ప్రభుత్వం గానీ, ప్రభుత్వ యంత్రాంగం గానీ అందరూ కలిసికట్టుగా ప్రయత్నించడం కోసం ప్రభుత్వం మరింత చొరవ తీసుకోవాలని మీద్వారా కోరుతున్నాను.

ఉ.11.30

శ్రీ రాంరెడ్డి వెంకటరెడ్డి : అధ్యక్షా, కొంత మంది గ్రామాలలోని రైతులు కూడా పొలం పనులకు వారి వెంట పద్నాలుగు సంవత్సరాలు నిండని వారి పిల్లలను కూడా తీసుకవెళతారు. బడి బాట కార్యక్రమాలు చేపడుతున్నాం కానీ కిషన్‌రెడ్డిగారు చెప్పింది వాస్తవం కాదనడానికి వీలు లేదు. కిషన్‌రెడ్డిగారు ప్రస్తావించిన అంశాన్ని ముఖ్యమంత్రిగారితో సంప్రదించి ఏవిధంగా చేయాలో తప్పకుండా ఆలోచించి చేస్తాం. వారిని కూడా ముఖ్యమంత్రిగారి వద్దకు తీసుకవెళ్లి ఆ కార్యక్రమాన్ని ఏవిధంగా చేయాలో తప్పకుండా చేస్తామని మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : మినిస్టర్ గారూ, యూనిసెఫ్ మిలీనియం డెవలప్‌మెంట్ గోల్స్‌లో భాగంగా we had legislators forum, we have recommended that. You sit with Hon'ble Chief MInister and discuss. We will go on to the next question. Now, Minister for Revenue.

## రాష్ట్రంలో పడవ ప్రమాదాలు

ప్రశ్న నెం.115(1876)

సర్వశ్రీ పి.వెంకటేష్(రాజానగరం), వి.రామకృష్ణ బాబు (విశాఖపట్నం ఈస్ట్), టి.వి.రామారావు, జి.రామానాయుడు(మాడుగుల), వి.జోగేశ్వరరావు – గౌరవనీయులైన రెవిన్యూ, సహాయ, పునరావాస శాఖ మంత్రిగారు దయచేసి ఈకింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలో అనేక పడవ దుర్ఘటనలు జరుగుతున్నాయన్న విషయం వాస్తవమేనా;

ఆ) పడవ దుర్ఘటనలు జరగకుండా చూడడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమిటి;

ఇ) తాండవ నదిలోను, నర్సాపురం వద్ద గోదావరి నదిలోను ఇటీవలి దుర్ఘటనల బాధితులకు ప్రభుత్వం అందిస్తున్న సహాయం ఏమిటి?

**రెవిన్యూ, సహాయ, పునరావాస శాఖ మంత్రి (శ్రీ ధర్మాన ప్రసాదరావు) :**

అ) అవునండీ.

ఆ) దుర్ఘటనలకు కారణాలను విచారించి నిరోధక చర్యలను సూచించడానికి మెజిస్ట్రీరియల్ విచారణకు ఆదేశించడమైంది.

జిల్లాలలో నాటు పడవలను నడపడాన్ని నిషేధించడమయింది. రెవిన్యూ, పోలీసు అధికారులు గట్టి నిఘా ఉంచారు.

పశ్చిమ గోదావరి జిల్లాలో ప్రజల రవాణా కోసం నదిలో అనధీకృత పడవలను, లాంచీలను అనుమతించవద్దని సాగునీటి శాఖను ఆదేశించడమయింది.

లైసెన్స్‌లేని పడవలను సీజ్ చేసి, ప్రజల రవాణాకు అనుమతించరాదు.

జిల్లాలో పడవ దుర్ఘటనలు, ఏవేని ఇతర ప్రమాదాలు జరిగే అవకాశాన్ని పరిగణనలోకి తీసుకుంటూ ప్రత్యేకంగా జిల్లా ప్రమాదాల నివారణ ప్రణాళికలను రూపొందించి అమలుపరచాలని కలెక్టర్లను ఆదేశించడమయింది.

స్థానిక ప్రజలు, ఎన్‌జీఓలు, అధికారులు, ఎన్నికైన ప్రజాప్రతినిధులు మున్నగువారికోసం భేద్య ప్రాంతాలలో సామర్థ్య పెంపుదల చర్యలను చేపట్టడమవుతుంది.

ఇ) పయోజనులకు సంబంధించి, ఈ రెండు ప్రమాదాలలో మృతులపై ఆధారపడిన వారికి ఆపద్బంధు,

సిఎంఆర్ఎఫ్ నుండి ఒక్కొక్కరికి ఒక లక్ష రూపాయలను మంజూరు చేయడమయింది.

పయోజనులు కానివారిపై ఆధారపడినవారికి సిఎంఆర్ఎఫ్ కింద ఒక్కొక్కరికి రూ.50,000/-లను మంజూరు చేయడమయింది.

శ్రీ జి.రామానాయుడు : అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెబుతూ లైసెన్సులు లేని పడవలను రద్దు చేయడంతోబాటు గట్టి నిఘా ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. రెండోది, బాధితులకు నష్టపరిహారంగా ఆపద్బంధు పథకం కింద యాభై వేల రూపాయలు, ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి యాభై వేల రూపాయలు మాత్రమే ఇచ్చి ప్రభుత్వం తను బాధ్యతలను వదిలించుకొని చేతులు దులుపుకొనే విధంగా ఉంది. మా మాడుగుల నియోజకవర్గంలో నాలుగు డ్యామ్‌లు ఉన్నాయి. నాలుగు డ్యాములలో కూడా ప్రయాణికులు నీటిలో ప్రయాణించవలసిన అవసరముంది. అర కిలోమీటరు దూరం వెళ్లవలసిన వారు కూడా పడవ సౌకర్యం లేక దాదాపుగా ఏడెనిమిది కిలోమీటర్ల దూరం ప్రయాణించవలసిన అవసరం వస్తుంది. సాక్షాత్తూ దివంగత ముఖ్యమంత్రిగారు రైవాడ గ్రామానికి గతంలో వచ్చినపుడు ప్రజల సాక్షిగా చెప్పారు. మీకు మెరుగైన పడవలను ప్రభుత్వమే సమకూరుస్తూ ఉందని, మీరు అధైర్య పడవద్దు అని ముఖ్యమంత్రిగారు అక్కడ గిరిజనులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈరోజు ప్రభుత్వం బాధిత కుటుంబాలకు కేవలం లక్ష రూపాయలు ఇచ్చి చేతులు దులుపుకోవడం అన్యాయం. గోదావరి నదిలో, తాండవ రిజర్వాయర్‌లో రెండు రోజుల వ్యవధిలో జరిగిన ప్రమాదాలు కేవలం చిన్న పడవల వలన మాత్రమే జరిగాయి. నేను ప్రభుత్వాన్ని ఒకటే అడుగుతున్నాను. ప్రయాణీకులకు ప్రత్యామ్నాయం కల్పించవలసిన అవసరం ఉందని నేను ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

చనిపోయిన వ్యక్తి కుటుంబీకులకు ఒక్కొక్కరికి అయిదు లక్షల రూపాయలను ఎక్స్‌గ్రేషియాగా ఇవ్వాలని, వారి కుటుంబంలోని ఒక వ్యక్తికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కోరుతున్నాను. కానీ జరిగిన సంఘటనల పట్ల ప్రభుత్వ స్పందన ఎలా ఉందంటే, ప్రమాద సంఘటన ఉదయం పది గంటలకు జరిగితే, ప్రభుత్వ యంత్రాంగం కానీ, అధికారులు కానీ సాయంత్రం నాలుగు గంటలకు సంఘటనా స్థలికి చేరుకోవడం చాలా అధ్వాన్నంగా ఉంది. దయచేసి ప్రభుత్వం ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని మేం డిమాండ్ చేస్తున్నాం.

(తెదేపా సభ్యులు శ్రీ ఎ.రేవంత్ రెడ్డి మాట్లాడే అవకాశం ఇవ్వాలని కోరసాగారు)

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, రాష్ట్రంలోని పెద్ద నదులలో పడవలు నడుపుకోవడానికి ఇరిగేషన్ డిపార్టుమెంట్ లైసెన్స్‌లు జారీ చేసే విధానం మన రాష్ట్రంలో అమలులో ఉంది. ప్రతి సంవత్సరం ఇలాంటి లైసెన్సులను రెన్యూవల్ చేసేటప్పుడు, ఆయా పడవలు, లాంచీలలో ప్రయాణీకులను అనుమతించడానికి అనుకూలంగా ఉన్నాయా, లేవా అని ఆయా ఇంజనీర్లు చెక్ చేసి, అప్పటికప్పుడు లైసెన్స్‌లను రెన్యూ చేసే విధానం ఉంది. తాండవ రిజర్వాయర్‌లో అలాంటి పడవలు..........

(అంతరాయం)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : మంత్రిగారు చెప్పే సమాధానం మీరు వినండి. కూర్చోండి రామారావుగారూ.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, అలాంటి రిజర్వాయర్లలో కొన్ని సందర్భాల్లో చేపలు పట్టడానికి ఉపయోగించే పడవలను ప్రయాణీకులను చేరవేస్తున్నందున అవి ప్రమాదాలకు గురైన సందర్భాల్లో ఆయా సంఘటనలు జరిగినట్లుగా జిల్లా నుంచి వచ్చిన రిపోర్టులో ఉంది. అందుచేత ఇలాంటివి ఇక ముందు నడపకుండా ఉండడానికి పోలీసు మరియు రెవిన్యూ విభాగాలకు గట్టి నిఘా చర్యలు తీసుకోమని చెప్పడం జరిగింది. కొన్ని సందర్భాల్లో నది ఉన్న చోట్ల ఆవలివైపుకు రోడ్డు వంతెన లేదు. అందువలన నదిలో దిగిపోతే ప్రమాదం జరుగుతుంది. అంత మాత్రం చేత బ్రిడ్జి కట్టలేదని ప్రభుత్వాన్ని తప్పు పట్టలేం. అభివృద్ధి నెమ్మదిగా జరుగుతుంది. ఒక నదిపైన 15 బ్రిడ్జిలు కట్టాలంటే గత అరవై సంవత్సరాలలో నాలుగు పూర్తి చేశాం. ఇంకా కట్టవలసిన అవసరముంది. ఎక్కడ నది ఉంటే అక్కడ దిగిపోతామని అంటే ప్రమాదం జరుగుతుంది. ఆయా ప్రాంతాల్లో ఉండే ప్రజలను ఎడ్యుకేట్ చేయాలి. స్థానిక సంస్థలు కూడా చూస్తుండాలి. అంతే తప్ప, కేవలం ప్రభుత్వాధికారులు కొంత మందితో అది సాధ్యం కాదు. తాండవ రిజర్వాయర్ జిల్లాలో ఎక్కడో మారుమూలలో ఉంది. అక్కడ ప్రభుత్వాధికారులు ప్రతి రోజూ మానిటర్ చేయడానికి సాధ్యపడదు. ప్రాక్టికల్‌గా సభ్యులు ఆలోచించాలని కోరుతున్నాను. లైసెన్స్‌లు ఉన్న పడవలు లేనందున ఈ సంఘటన జరిగినట్లుగా ప్రభుత్వం దృ ష్టికి వచ్చింది. ఎక్స్‌గ్రేషియా పెంచమని సభ్యులు కోరారు. ప్రభుత్వం లక్ష రూపాయలు పరిహారంగా ఇచ్చింది. సిఎంఆర్ఎఫ్ నుంచి యాభై వేల రూపాయలు, ఆపద్బంధు పథకంకింద యాభై వేల రూపాయలు ఇవ్వడం జరిగింది. ఆపద్బంధు పథకంకింద బాధితులకు చెల్లించే యాభై వేల రూపాయలకు అవసరమైన ప్రీమియంను ప్రభుత్వం చెల్లిస్తుంది. అందువలన ఇన్సూరెన్స్ కంపెనీలు ఆ పథకం కింద చెల్లింపు చేస్తున్నాయి. అటువంటి సందర్భాల్లో యూనిఫాంగా ఇవ్వడానికి ప్రభుత్వమే ప్రీమియంను చెల్లిస్తుందనే విషయాన్ని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను. మరణానికి అయిదు లక్షల రూపాయలుగా విలువ కట్టలేం. పది లక్షలు ఇచ్చినా ప్రాణానికి

విలువ కట్టలేం. ప్రభుత్వం సావకాశంగా కావలసిన సహాయం వారికి అందిస్తుంది. స్థానికంగా ఉండేవారు అటువంటి ప్రమాదాలు జరగకుండా ప్రజలకు అవగాహన పెంచేలా చేయాల్సి ఉంటుందని మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

MR.DEPUTY SPEAKER : Now Question No.1554, Minister for Animal Husbandry.

(తెదేపా సభ్యులు శ్రీ వి.రామకృష్ణబాబు నుంచి అంతరాయం)

రామకృష్ణబాబు గారూ, ఒక్క నిమిషం. ఇపుడు మంత్రిగారు ఇక్కడే ఉన్నారు. Any of you can certainly have an individual request with him. The Minister will be here.

## పశుసంవర్థక శాఖలో నాణ్యతగల మందుల కొనుగోళ్లు

ప్రశ్న నెం.116(1554)

శ్రీ జూలకంటి రంగారెడ్డి – గౌరవనీయులైన పశు సంవర్థక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య పరిశ్రమల శాఖమంత్రిగారు దయచేసి ఈకింది సమాచారం తెలియజేస్తారా;

అ) పశు సంవర్థక శాఖ, మందుల నాణ్యతను పరిశీలించిన తరువాత మాత్రమే రేటు కాంట్రాక్టుపై ఔషధాలను కొనుగోలు చేస్తున్నదా;

ఆ) లేనట్లయితే, నాణ్యమైన ఔషధాలను మాత్రమే కొనుగోలు చేస్తున్నామనే విషయాన్ని ఏవిధంగా నిర్ధారిస్తారు;

ఇ) నాణ్యమైన ఔషధాలను కొనుగోలు చేయడానికి ప్రభుత్వం కార్యవిధానాన్ని నవీకరిస్తుందా;

ఈ) అయితే, వాటి వివరాలు ఏమిటి?

**పశు సంవర్థక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య పరిశ్రమల శాఖమంత్రి (శ్రీ కొలుసు పార్థసారథి) :**

అ) మందుల కొనుగోలుకు ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలు, నిబంధనలకు అనుగుణంగా ఉన్న కంపెనీల నుంచి కొనుగోలు చేయబడుతున్నాయి.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఇ) ప్రస్తుతం ఉన్న పద్ధతుల్లో లోపం లేదు కాబట్టి అటువంటి ఆలోచన లేదు.

ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ జూలకంటి రంగారెడ్డి : అధ్యక్షా, ప్రతి సంవత్సరం కూడా పశువులు, గొర్రెలు, మేకలు ఇవన్నీ కూడా సీజనల్‌గా చనిపోవడం జరుగుతున్నది. వీటికి వాడే మందులు, ఇచ్చే ఇంజక్షన్లు నాణ్యమైనవి కాకపోవడంతో వాడినా గానీ పశువులు, గొర్రెలు, మేకలు చనిపోతున్నాయి. మీరు ప్రతి సంవత్సరం ఇరవై కోట్ల రూపాయలు వీటికొరకు కేటాయించి ఖర్చు చేస్తున్నారు.

ఉ.11.40

రూ.20 కోట్లతో మీరు మందులు కొనేటప్పుడు అవి పనికొస్తాయా లేదా, నాణ్యమైనవా కాదా, కల్తీ మందులా మీరు అవన్నీ పరిశీలించి నిర్ధారించిన తరువాతనే ఖరీదు చేస్తున్నారా లేదా అని మేమడుగుతున్నాం. దానికి ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు, లేదని అన్నారు. రూ.20 కోట్లు ఖర్చు పెడుతున్న మాట వాస్తవమేనని మంత్రి గారు ఒప్పుకొన్నారు. కానీ మిగతా వాటికి మాత్రం మంత్రి గారు సమాధానం చెప్పలేదు. రైతులు మాత్రం ఎక్కడకు వెళ్లినా అడుగుతున్నారు. ఈ ఇంజెక్షన్లు తీసుకు వస్తున్నాం, మందులు వాడుతున్నాం కానీ ఇవి సరిగా పనిచేయడం లేదు, ప్రతి సంవత్సరం వందలాది పశువులు, మేకలు చనిపోతున్నాయి, ఈ మందులు పనిచేయడం లేదు, కల్తీ మందులుగా ఉన్నాయని రైతులు గగ్గోలు పెడుతున్నారు. గౌరవ మంత్రి గారు మేమడిగిన దానికి సరైన సమాధానం చెప్పలేదు. మీరు ఏ రకంగా ఆ మందులు కల్తీవి కావని నిర్ధారిస్తున్నారు, కల్తీవి కావని చెప్పడానికి మీరు చేపడుతున్న నియమ, నిబంధనలు ఏమిటి అని అడుగుతున్నాను. దానికి మంత్రి గారు సమాధానం చెప్పమని కోరుతున్నాను.

MR.DEPUTY SPEAKER : Minister garu, specifically, on the first point.

శ్రీ కొలుసు పార్థ సారధి : అధ్యక్షా, మేము మందులు కొనుగోలు చేసేటప్పుడు కొన్ని నిబంధనలు అనుసరించి కొన్ని రెప్యూటెడ్ ఫర్మ్స్‌ని సెలక్ట్ చేస్తాం. ఆ సెలక్షన్‌లో కూడా ఒక టెక్నికల్ కమిటీ వేసి, అందులో డైరెక్టర్, యానిమల్ హస్బెండరీ, డ్రగ్ అథారిటీస్, ఫార్మకాలజిస్టు వీళ్లందరితో కమిటీ ఏర్పాటు చేసి కొంటున్నాము. తప్పకుండా ఏ మందలు ఇచ్చినా కూడా వాళ్ల దగ్గర శాంపుల్స్ తీసుకొని వాటిని ఎప్పుడు కావాలనుకుంటే అప్పుడు క్రాస్ చెక్ చేయడానికి వీలుగా మా దగ్గర కూడా శాంపుల్స్ పెడుతున్నాము. సభ్యులు పర్టిక్యులర్‌గా ఏ వ్యాధి గురించీ చెప్పలేదు గానీ ఫుట్ అండ్ మౌత్‌కి, ఎఫ్ఎండీకి, డీవార్మింగ్‌కి డ్రగ్ ఇన్స్పెక్టర్ల దగ్గర డ్రగ్ ఎనాలసిస్ చేసిన తరువాతనే ఈ మందులు కొనుగోలు చేస్తాము. వారు పర్టిక్యులర్‌గా ఏదన్నా విషయం మా దృష్టికి తీసుకొని వస్తే దాని గురించి స్పెసిఫిక్‌గా చెబుతాను.

MR.DEPUTY SPEAKER : Question No.1340 Minister for Revenue.

(శ్రీ జూలకంటి రంగారెడ్డిచే అంతరాయం)

రంగారెడ్డి గారూ, డ్రగ్స్ గురించి స్పెసిఫిక్‌గా మీ దగ్గరేమన్నా సమాచారం ఉంటే దయచేసి మంత్రి గారికి ఇవ్వండి. He will examine. Now just leave it. మినిస్టర్ గారూ ఒక్క నిమిషం.

శ్రీ జూలకంటి రంగారెడ్డి : సార్, పశు సంపదను కాపాడుకోవలసిన బాధ్యత మన పైన ఉన్నది. ఈ పశు సంపద విషయంలో సంబంధిత ఆసుపత్రులలో డాక్టర్లు లేరు, సిబ్బంది లేరు. చాలా ఇబ్బందికరంగా ఉన్నది.

MR.DEPUTY SPEAKER : You can't club this. మందుల గురించి మీరు అడిగారు.

శ్రీ జూలకంటి రంగారెడ్డి : సార్, అందుకనే ఈ డాక్టర్లు, సిబ్బందిని నియమించే విషయంలో తగిన ప్రాధాన్యత ఇవ్వాలి. ఎందుకంటే డాక్టర్లు, సిబ్బంది లేకుంటే మందులు ఇచ్చి ఏమి ప్రయోజనం? కాబట్టి డాక్టర్లను, సిబ్బందిని నియమించడానికి వెంటనే చర్యలు చేపట్టండి. రైతులు చాలా నష్టపోతున్నారు.

MR.DEPUTY SPEAKER : I see a contradiction here. You want that how can you use the medicines without doctors.

శ్రీ కొలుసు పార్ధ సారధి : అధ్యక్షా, మేము పశు సంపదను పరిరక్షించడానికి అన్ని చర్యలూ తీసుకొంటున్నాము. ఇందాక గౌరవ శాసన సభ్యులు రూ.20 కోట్లు మాత్రమే మందుల కొరకు వాడుతున్నారని చెప్పారు. మేము రూ.30 కోట్లు ఖర్చు పెడుతున్నాం. డాక్టర్ల గురించి చెప్పారు. మన రాష్ట్రంలో దాదాపు ఆరేడు వందల డాక్టర్ పోస్టులు ఖాళీలున్నాయి, ఇది వాస్తవమే. కాకపోతే అపాయింట్ చేయడానికి రాష్ట్రంలో క్వాలిఫైడ్ డాక్టర్లు ఎవరూ లేరు. దీన్ని దృష్టిలో పెట్టుకొనే రాజశేఖర్‌రెడ్డి గారు రెండు కాలేజీలు అదనంగా ప్రొద్దుటూరు, కోరుట్లలో స్టార్ట్ చేశారు. ఈ బ్యాచ్ కోర్సు పూర్తి చేయడానికి ఇంకా రెండు, మూడు సంవత్సరాలు పడుతుంది. అయినా, కాంట్రాక్ట్ బేసిస్ మీద ఇతర రాష్ట్రాల నుంచి కూడా టెంపరరీగా అపాయింట్ చేసుకోవడానికి అవకాశం ఉందని మేము ఆలోచిస్తున్నాము. దీనికి అదనంగా రిటైర్ అయిన వాళ్లు ఎవరు వచ్చినా వాళ్లకు మంచి రెమ్యునరేషన్ ఇచ్చి ప్రభుత్వం అపాయింట్ చేసుకోవడానికి సిద్ధంగా ఉంది. పశు సంపదను రక్షించడానికి అన్ని చర్యలూ తీసుకొంటున్నాము.

MR.DEPUTY SPEAKER : Question No.117(1340), Minister for Revenue.

## పట్టణ భూగరిష్టశాఖలో అవకతవకలు

ప్రశ్న నెం.117(1340)

శ్రీ పి.శంకరరావు (సికింద్రాబాద్ కంటోన్మెంటు) – గౌరవనీయులైన రెవెన్యూ, సహాయ, పునరావాస, పట్టణ భూ గరిష్ట పరిమిత శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) రాష్ట్రంలోని హైదరాబాదు, గుంటూరు, విజయవాడ, విశాఖపట్నం, ఇతర పట్టణాలలోని పట్టణ భూ గరిష్ట పరిమితి (యుఎల్‌సి) అధికారులు, పట్టణ భూ గరిష్ట పరిమితి క్రింద అదనపు భూమిని ఆక్రమించుకునే ఆక్రమణదారులతో కుమ్మక్కై కోట్లాది రూపాయలు ఆర్జించిన విషయం వాస్తవమేనా ;

ఆ) పట్టణ భూ గరిష్ట పరిమితి క్రింద అదనపు భూములను క్రమబద్ధీకరించుకోవడం కోసం నకిలీ ధృవీకరణ పత్రాలను సమర్పిస్తున్న విషయం వాస్తవమేనా ; దీనివల్ల ప్రభుత్వ ఖజానాకు భారీ నష్టం కలుగుతుందన్న విషయం వాస్తవమేనా ;

ఇ) విశాఖపట్నంలోని పట్టణ భూ గరిష్టపరిమితికి చెందిన అప్పటి ప్రత్యేక అధికారి ఇట్టి అవినీతి కార్యకలాపాలలో పాల్గొన్నారన్న విషయం కూడా వాస్తవమేనా ;

ఈ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

రెవెన్యూ, సహాయ, పునరావాస, పట్టణ భూ గరిష్ట పరిమిత శాఖ మంత్రి (శ్రీ ధర్మాన ప్రసాదరావు):

అ) లేదండీ.

ఆ) లేదండీ.

ఇ) విశాఖపట్నంలోని పట్టణ భూ గరిష్ట పరిమితికి చెందిన అప్పటి ప్రత్యేక అధికారిపై ఉన్న కొన్ని ఆరోపణలు విచారణలో ఉన్నాయి.

ఈ) విశాఖపట్నంలోని పట్టణ భూ గరిష్ట పరిమితికి చెందిన ప్రత్యేక అధికారి కార్యాలయంలోని కొన్ని ఫైళ్లు / రికార్డులను నిఘా, అమలు శాఖ అధికారులు పరిశీలించి, వారికి తిరిగి ఇవ్వడం జరిగింది. తదనుసారంగా, ఫైళ్లను అవినీతి నిరోధక శాఖ పరిశీలించి, విశాఖపట్నంలోని పట్టణ భూ గరిష్ట పరిమితికి చెందిన అప్పటి ప్రత్యేక అధికారిపై తొమ్మిది అక్రమాలను ఆపాదిస్తూ, భూ పరిపాలన ప్రధాన కమీషనరుకు నివేదికను సమకూర్చడమయింది. రికార్డుల పరిశీలన తరువాత విశాఖపట్నంలోని అవినీతి నిరోధక శాఖ ఇన్‌స్పెక్టరుకు 26.05.2009 తేదీన భూ పరిపాలన ప్రధాన కమీషనరు ఒక నివేదికను పంపారు. తదుపరి, అవినీతి నిరోధక శాఖ నివేదిక / కనుగొన్న అంశాలు అందవలసి వుంది.

డా. పి.శంకరరావు : అధ్యక్షా, అసెంబ్లీలో ఏ ప్రశ్న వేసినా లేదండీ, లేదండీ అనడం చాలా కామన్ అయిపోయింది. చాలా విచారకరమైన విషయం. మనం ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చి పరిష్కారం చేయడానికి ఇక్కడకు వచ్చాం. కానీ ఇక్కడకు వచ్చిన తరువాత నో, నో అని సమాధానం ఇవ్వడం చాలా దురదృష్టకరం. పట్టణ భూ గరిష్ట పరిమితి చట్టాన్ని వయొలేట్ చేస్తూ హైదరాబాదు నగరంలో నవాబ్ సాలార్‌జంగ్‌కు సంబంధించిన భూములు, నిజాంకు సంబంధించిన భూములు, మిగతా ఎంతో మంది జమిందార్ల యొక్క భూములను ఎంతో మంది ల్యాండ్ లార్డ్స్ సీలింగ్ చట్టానికి వ్యతిరేకంగా గత సంవత్సరం ఫిబ్రవరి నెలలో హైదరాబాద్ కలెక్టరేట్‌లో అందరు అధికార్లను పిలిపించి అక్కడ ఫైల్ క్లియర్ చేసిన విషయం మీద మీరు ఎంక్వైరీ చేయించాలి. దీని వలన ఆరోజు 2 వేల ఎకరాల పైన అంటే సుమారుగా రూ.20 వేల కోట్లు....హైదరాబాద్ చుట్టు ప్రక్కలా అంటే గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఎక్కడా కూడా ఎకరానికి కోటి రూపాయల కన్నా తక్కువ లేదు. కొన్ని చోట్ల సుమారు పది కోట్ల రూపాయల వరకు కూడా ఉన్నది. దాని మీద ఎంక్వైరీ చేయించాలి. సీలింగ్ చట్టాన్ని ఎవరు వయొలేట్ చేశారు, ఎవరు నిజమైన వారసులు, ల్యాండ్ సీలింగ్ చట్టం వచ్చిన తరువాత వందలాది ఎకరాలు ఇవ్వడానికి వీలు లేదు అధ్యక్షా, మీకు కూడా బాగా తెలుసు. ఆ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటే సర్కారుకు సుమారు రూ.20 వేల కోట్లు లేదా రూ.25 వేల కోట్లు ఆదాయం వస్తుంది. ప్రభుత్వం చేపట్టిన ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు ఇది ఉపయోగపడుతుంది.

నేను మంత్రి గారికి ఇంతకు ముందు కూడా చెప్పాను. స్పీకర్ గారు ఉన్నప్పుడు వారికి కూడా చెప్పి వారి అనుమతితో, మీరు లేదు అనకుండా డిపార్టుమెంట్‌తోనన్నా ఎంక్వైరీ చేయించండి. మరలా హౌస్ కమిటీ అంటే బాగుండదు. కాబట్టి డిపార్ట్‌మెంటల్ ఎంక్వైరీ చేయించండి. వాస్తవమా కాదా? ల్యాండ్ సీలింగ్ చట్టం వచ్చిన తరువాత పోయిన నెలలో ఒకేరోజు ఎన్ని వందల ఎకరాలు, ఎన్ని కోట్ల రూపాయలు..... నా నియోజక వర్గంలో సికింద్రాబాద్ కంటోన్మెంట్‌లో, బోయినపల్లి దగ్గర, మడ్‌ఫోర్ట్ దగ్గర.....

శ్రీ జి.కిషన్‌రెడ్డి (మైక్ లేకుండా) : మా నియోజక వర్గంలో కూడా అట్లానే జరిగింది.

డా. పి.శంకరరావు : ఏది ఏమైనా కాంట్రోవర్సీ కాదు. ప్రభుత్వం చాలా పారదర్శకంగా పని చేస్తున్నది. మన ముఖ్యమంత్రి రోశయ్య గారు చాలా మంచి పాలనను ప్రజలకు ఇవ్వడానికి కృషి చేస్తున్నారు. దీన్ని ఎంక్వైరీ చేయించండి. దీని వెనుక ఎంత పెద్ద అధికారి ఉన్నా, ఎవరున్నా ప్రజల ముందు పెట్టండి. మీరు స్వాధీనం చేసుకొని ప్రభుత్వానికి రెవెన్యూ వచ్చే విధంగా కృషి చేయాలని నేను మీ ద్వారా మంత్రి గారికి మనవి చేస్తున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : సార్, అర్బన్ ల్యాండ్ సీలింగ్ అండ్ రెగ్యులేషన్ యాక్ట్ అనేది 1975 లో వచ్చింది. అప్పటికి ఈ చట్టం కింద సర్ప్లస్ వచ్చిందంతా తీసుకున్నటువంటి కార్యక్రమం మొన్న ఈ మధ్య యాక్టు రిపీల్ చేసేంత వరకూ చేశాము. అర్బన్ ల్యాండ్ సీలింగ్ యాక్ట్ అనేది ఇప్పుడు లేదు. గౌరవ సభ్యులు చెబుతున్నది జమిందారీకి సంబంధించినది, ఈనాములకు సంబంధించినది కూడా ప్రస్తావన చేశారు. స్పెసిఫిక్ ఎలిగేషన్ పెట్టారు. అవన్నీ ఎస్టేట్ ఎబాలిషన్, ఈనామ్ ఎబాలిషన్ ఇట్లాంటి యాక్టు కింద వచ్చినటువంటివి వీటిని పరిశీలించాల్సి ఉంటుంది. వారు స్పెసిఫిక్‌గా రెండు, మూడు ఇస్యూల్లో ఇట్లా చేశారని చెబుతున్నారు. సర్వే నెంబర్లతో సహా, రైతులతో సహా వివరాలు ఇస్తే దర్యాప్తు జరిపించడానికి ప్రభుత్వానికేమీ అభ్యంతరం లేదు. ఎవరైనా అధికారి అందులో తప్పుడు ఆర్డర్లు ఇచ్చి ఉంటే, చట్టానికి వ్యతిరేకంగా ఎక్కడైనా నిర్ణయాలు తీసుకొని ఉంటే ఆ చట్టం క్రింద చర్యలు తీసుకోవడం జరుగుతుంది. కానీ అర్బన్ ల్యాండ్ సీలింగ్ యాక్టు అనేది మాత్రం రాష్ట్రంలో రిపీల్ అయిపోయింది. కాబట్టి ఆ యాక్టు మీద ఇప్పుడు ఎక్సర్‌సైజ్ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వానికి అవకాశం లేదు. ఇతర యాక్టుల కింద ఏముంది, ఎవరికిచ్చారు, అనర్హులెవరన్నా ఉన్నారా మొదలైన విషయాల మీద దర్యాప్తు చేయించడానికి ఉన్నతాధికారులతో దర్యాప్తు జరిపించి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

ఉ.11.50

(అధికార పక్ష సభ్యుడు శంకర్‌రావు గారి నుంచి అంతరాయం)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: శంకర్‌రావు గారూ ఒక్క నిమిషం. నేను చెప్పేది వినండి. మీరు ఏదైతే అంశం గురించి మాట్లాడారో, మంత్రి గారిని దానికి సంబంధించి ఇంక్వైరీ వేయమన్నారో, దానికి సంబంధించిన సమాచారం ఇస్తే తప్పనిసరిగా డిపార్టుమెంటల్ ఇంక్వైరీ చేయిస్తామని మంత్రిగారు హామీ ఇచ్చారు.

శ్రీ ముద్దు కృష్ణమ నాయుడు (నగరి)(మైకు లేకుండా ): అధ్యక్షా, క్వశ్చన్‌ను పోస్ట్‌పోన్ చేయాలని అడిగాం. కోట్లాది రూపాయలు నష్టపోతున్నారు కనుక ఒక హౌస్ కమిటీ వేయండి సార్. ఇంతకు ముందు స్పీకర్‌గారు దాదాపు 11.30 వరకు అడీషనల్ సప్లిమెంటరీలు ఇచ్చారు.

MR.DY.SPEAKER: Muddu Krishnama Naidu Garu you have other forms in which you can come on this subject. Please sit down.

(శ్రీ జి. కిషన్ రెడ్డి గారిచే అంతరాయం )

MR.DY.SPEAKER: Kishan Reddy Garu you will get an opportunity now. After tea-break it is your opportunity. You can talk. Please sit down.

( శ్రీ ముద్దుకృష్ణమనాయుడు, శ్రీ జి. కిషన్ రెడ్డి గార్లచే అంతరాయం )

MR.DY.SPEAKER: The time is up. There are no more supplementaries. Please sit down. We have to finish it off. We have lot of agenda today. Please sit down.

Next question No.118(1859) Minister for Health and Family Planning.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటి ఆరోగ్య కేంద్రాలకు మందులు

ప్రశ్న నెం. 118(1859)

**సర్వశ్రీ** ఎ. వెంకట ప్రవీణ్ కుమార్ రెడ్డి(తంబళ్లపల్లె), ఎం. నర్సింహులు, కె. నారాయణ రెడ్డి(మార్కాపురం), పల్లె రఘునాథరెడ్డి, ఎస్. వెంకట వీరయ్య – గౌరవనీయులైన ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటి ఆరోగ్య కేంద్రాల కోసం మందుల కొనుగోలుకు సంబంధించిన బడ్జెటును తగ్గించిన విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, అందుకుగల కారణాలేమిటి?

**ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ దానం నాగేందర్ ) :**

అ ) లేదండీ

ఆ ) ఈ ప్రశ్న ఉత్పన్న కాదు.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి: స్పీకర్ సార్, ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ నుండి ప్రైమరీ మరియు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లకు మందుల కొనుగోలు నిమిత్తం మూడు నెలలకొకసారి ఎంత బడ్జెట్‌ను కేటాయిస్తున్నారు? పెరుగుతున్న వ్యాధుల దృష్ట్యా దీన్ని పెంచే ఆలోచన ఏమైనా వున్నదా ? ప్రభుత్వం ప్రజారోగ్యంపై చిన్నచూపు చూస్తుందన్న ఆందోళన ప్రజలలో వున్నది. కేరళలో ఆరోగ్య రంగంపై 11% ఇస్తున్నారు. తమిళనాడు 8% ఇస్తున్నారు. కర్నాటక 9% ఇస్తున్నారు. మన ప్రభుత్వం ఆరోగ్య రంగానికి చాలా తక్కువ శాతాన్ని కేటాయిస్తున్న మాట వాస్తవమా, ఆరోగ్య రంగానికి ఎంత కేటాయిస్తున్నారనేది మంత్రి గారు చెప్పాలి.

రెండవది నిబంధనల ప్రకారం వైద్య విధాన పరిషత్తులో 140 రకాల మందులను సరఫరా చేయాలి. కాని పది శాతం మందులు కూడా ఆసుపత్రులలో లేని మాట వాస్తవమా ?

అదే విధంగా ప్రైమరీ హెల్త్ సెంటర్లలో గాని, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో గాని అతి ముఖ్యమైన, అత్యవసరమైన యాంటీ రాబిస్ వెనం గాని, యాంటీ స్నేక్ వెనం గాని బడ్జెట్ పరిధిలో ఉండటం వల్ల వాటికి వ్యయం ఎక్కువయ్యే దానివల్ల తక్కువ మోతాదులో నిర్వహిస్తున్నారు. బడ్జెట్ నుంచి మినహాయించి పాము కాటుకు గాని కుక్క కాటుకు గాని బలవుతున్న పేద రోగులను కాపాడే ఆలోచన ఈ ప్రభుత్వం చేస్తున్నదా?

అదే విధంగా ప్రైమరీ హెల్త్ సెంటర్లలో ECG మిషన్లు గాని X-Ray ప్లాంట్లు గాని దిష్టి బొమ్మల్లా నిరుపయోగంగా, తుప్పు పట్టి ఉన్నాయి. వాటిని ఉపయోగించడానికి టెక్నీషియన్లు లేరు. వీటినేమైనా ప్రజలకు ఉపయోగపడే విధంగా...............

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ః మీరు అడిగిన ప్రశ్ననేమో మెడిసిన్స్ గురించి. మీరు ECG machines గురించి అడిగితే ఎట్లా? మినిస్టర్ గారి దగ్గర సమాధానం వుండాలి కదా.

శ్రీ పల్లె రఘునాథరెడ్డిః అధ్యక్షా, రిలేటెడ్ క్వశ్చనే. ఇండియన్ హెల్త్ స్టాండర్డ్స్ ప్రకారం ఒక పిహెచ్‌సి కి ఇద్దరు డాక్టర్లు కావాలి. కనీసం ఒక డాక్టరు కూడా లేరు. జి.ఓ.నెం. 217 ప్రకారం రూరల్ ఏరియాలలోని పిహెచ్‌సిలలో అపాయింట్ అయిన వారికి రూ.11,500/- జీతం ఇస్తున్నారు. వైద్య విద్యను అభ్యసించిన అభ్యర్థులకు అది ఏ మాత్రం సరిపోవడం లేదు. కనీసం మారుమూల ప్రాంతాలలో డాక్టర్లను నియమించే ఆలోచన ఈ ప్రభుత్వానికేమైనా ఉన్నదా?

శ్రీ దానం నాగేందర్ః అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగినట్లు ప్రతి క్వార్టరుకు సుమారు 32 కోట్ల రూపాయలను APHMHIDC కి రిలీజ్ చేయడం జరుగుతుంది. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించి 2003-2004 సంవత్సరంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు 62.69 అప్పట్లో వారు ఇవ్వడం జరిగింది. డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా వచ్చిన తర్వాత 2008-2009 సంవత్సరంలో 164.7 కోట్ల రూపాయలను ఇవ్వడం జరిగిందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. 2009-2010 సంవత్సరంలో 1,128. 81 కోట్ల రూపాయలను కేటాయించడం జరిగింది.

గౌరవ ముఖ్యమంత్రి రోశయ్య గారు ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో 2010-2011 సంవత్సరానికి 185.82 కోట్ల రూపాయలను ప్రతిపాదించడం జరిగింది. డైరెక్టర్ ఆఫ్ హెల్త్ పర్యవేక్షణలో ఉన్నటువంటి 50 పిహెచ్‌సిలు, అదే విధంగా 171 సిహెచ్‌సిలు, 12,522 సబ్ సెంటర్లు , 68 హాస్పటల్‌లు, 115 డిస్పెన్సరీలు, 33 మొబైల్ యూనిట్స్, 26 సబ్సిడరీ హెల్త్ సెంటర్లు, 64 అర్బన్ హెల్త్ సెంటర్లు కొనుగోలు కొరకు 2005-2006 సంవత్సరంలో 46 కోట్లు, 2007-2008 సంవత్సరంలో 70 కోట్లు, 2008-2009 సంవత్సరంలో 77 కోట్లు రూపాయలను కేటాయించడం జరిగింది. ఈ నిధులే కాకుండా కమిషనర్, వైద్య విధాన పర్యవేక్షణలో గ్రామీణ ప్రాంతాలలో వున్న 121 సిహెచ్‌సిలకు గాను 2009-2010 సంవత్సరంలో 9.4 కోట్ల రూపాయలను కేటాయించడం జరిగింది. ఈ మందులను కేటాయించడం పిహెచ్‌సిలు, సిహెచ్‌సిలకు వచ్చే పేషంట్లకు ఉన్న జనాభాను దృష్టిలో వుంచుకొని ప్రతిపాదించడం జరిగింది. పిహెచ్‌సిలకు, సిహెచ్‌సిలకు కేటాయించిన నిధుల విషయంలో పర్సెంటేజ్ గురించి గౌరవ సభ్యుడు అడగడం జరిగింది. APHMHIDC ద్వారా మందుల రూపంలో పది శాతం నిధులు DM & HO లకు మరియు పది శాతం నిధులు మెడికల్ ఆఫీసర్లకు అత్యవసర పరిస్థితులలో మందుల కొనుగోలు కొరకు కేటాయించడం జరిగింది. ప్రభుత్వం మొత్తం మందులకు నిధులు కేటాయించింది సుమారు 40% డైరెక్టర్ ఆఫ్ హెల్త్‌కి, 40% DME కి, 18% ABVP కి, 2% IBM ఇన్‌స్టిట్యూట్లకి అవుట్ పేషంట్లు మరియు ఇన్‌పేషంట్ల గురించి కేటాయించడం జరిగింది. ఆరోగ్య రంగానికి 4% బడ్జెట్‌ను ప్రస్తుత సంవత్సరానికి కేటాయించడం జరిగిందని గౌరవ సభ్యులకు తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

MR.DY.SPEAKER: Question No.119(1418) Minister for Arogyasree.

## వినికిడి లోపం ఉన్న పిల్లలకు శస్త్రచికిత్సలు

ప్రశ్న నెం . 119(1418)

శ్రీ రౌతు సూర్యప్రకాశ రావు (రాజమండ్రి సిటీ)–గౌరవనీయులైన ఆరోగ్యశ్రీ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) ఆరోగ్యశ్రీ క్రింద బధిరులైన బాలలకు చెవి ఆపరేషన్ల కోసం ప్రస్తుతం అర్హత గల వయోపరిమితిని పెంచిన విషయం వాస్తవమేనా;

ఆ) ఆరోగ్యశ్రీ క్రింద వర్తింపు చేయని వ్యాధులకు చికిత్స కోసం లేదా పేదల చికిత్స కోసం అర్హులు అయినప్పటికీ దరఖాస్తు చేయని వారి కోసం ప్రత్యేక ఆర్థిక సహాయం సమకూర్చేందుకు ప్రభుత్వం వద్ద ఏదైనా ప్రతిపాదన వుందా;

ఇ) ఇప్పటి వరకు ఆరోగ్యశ్రీ క్రింద ఎంత మంది ప్రజలకు చికిత్స చేయడమయింది, దీని కోసం ఖర్చు చేసిన మొత్తం ఎంత?

**ఆరోగ్యశ్రీ శాఖ మంత్రి (శ్రీ పితాని సత్యనారాయణ) :**

అ) అవునండీ. 29-1-2009 తేదీ నుండి వయోపరిమితిని ఆరు సంవత్సరాల నుండి 12 సంవత్సరాల వరకు పెంచడమయింది.

ఆ) ఏదైనా ఆరోగ్యశ్రీ పథకంలో లేని జబ్బులకు మాత్రం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి వారు ఆర్డర్ వేయించుకుంటే ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వారికి సహాయ నిధిని అందజేయడం జరుగుతుంది. అదే కాకుండా ఆరోగ్యశ్రీకి వర్తించిన 942 డిసీజెస్‌లో వుండి వారికి తెల్ల రేషన్ కార్డు లేనట్లయితే ముఖ్యమంత్రి క్యాంపు ఆఫీసు నుంచి ప్రత్యేకంగా వారికి సంబంధించిన తెల్ల రేషన్ కార్డు లేకపోయినప్పటికీ MRO ఆఫీసు నుంచి ఒక సర్టిఫికేటు గాని సివిల్ సప్లైస్ కార్డు గాని, ఎలక్షన్ ఫోటో ఐడెంటిటీ జాబ్ కార్డు గాని, ఇతర ఆర్గనైజేషన్‌లలో పని చేసే వారు గాని, ఫిజికల్లీ హ్యాండిక్యాప్డ్ సర్టిఫికేట్ గాని ఇస్తే వారికి ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయం నుంచి ప్రత్యేకమైన వైద్య సహాయం అందించడమన్నది ప్రభుత్వ ఆరోగ్యశ్రీ పథకం క్రింద వున్నది.

ఇ) 10-2-2010 తేదీ నాటికి మొత్తం 15,909 ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేసి, 27,82,303 మంది రోగులను పరీక్షించడం జరిగింది. 5,14,926 సర్జరీలు/థెరపీలు నిర్వహించి, రూ.1535.22 కోట్ల మొత్తాన్ని ఈనాటి వరకు ఆరోగ్యశ్రీ పథకం క్రింద క్లెయిం చేయడమయింది.

మ.12.00

శ్రీ రౌతు సూర్యప్రకాశరావు: అధ్యక్షా, దివంగత ముఖ్యమంత్రి, డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారు అమలు జరిపిన సంక్షేమ పథకాలు ఆయన దివంగతులైన తరువాత కూడా వాటిని మన మధ్యన ఆయన సజీవంగానే నిలిపారు. ఆయన ప్రవేశపెట్టినటువంటి సంక్షేమ పథకాల్లో ప్రపంచ ప్రఖ్యాతిగాంచినటువంటి రాజీవ్ ఆరోగ్య శ్రీ హెల్త్ కేర్ ఇన్సూరెన్స్ పథకం ఒకటి. ఇవాళ కార్పొరేట్ హాస్పిటల్ గుమ్మం వద్దకు కూడా వెళ్లలేనటువంటి పేద

వాళ్లు, కోటీశ్వరులు,  ఆర్థికంగా డబ్బు గల పెద్దవాళ్లు ఎక్కడైతే వైద్యం చేయించుకుంటున్నారో, వాళ్ల ప్రక్కనే పేదవాళ్లకు కూడా వైద్య సౌకర్యం కల్పించినటువంటి ఘనత దివంగత ముఖ్యమంత్రి డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారిది.

(సభలో ట్రెజరీ బెంచి వైపు నుంచి చప్పట్లు)

ఇవాళ సామాన్య మానవుడు కూడా కనీసం కార్పొరేట్ హాస్పటల్ దగ్గరకు వెళ్లలేనటువంటి పరిస్థితుల్లో ఆయన ఆ సౌకర్యం కల్పించడమేగాకుండా, మొట్టమొదటిసారిగా, 2004వ సంవత్సరంలో శాసన సభ్యులుగా ఎన్నికైన మాలాంటి వారికి, ఎవరైనా వైద్య సహాయం గురించి వస్తే, వారికి ఎక్కడైనా సహాయం చేయాలంటే వేరే ఎవరినో అర్థించి సహాయం అందించేవాళ్లం. అటువంటిది, ఆయన ఊతం అదించినటువంటి ఈ పథకాన్ని ఇవాళ బహుశా ప్రపంచంలోనే అందరు కూడా దీన్ని మెచ్చుకోవడం జరిగింది. ఆ పథకాన్ని రాష్ట్ర స్థాయిలో వున్న టువంటి ప్రభుత్వ ఉన్నతాధికారులు మనసు పెట్టి పకడ్బందిగా అమలుచేయడంతో, ఆ అసాధ్యాలు సుసా ధ్యాలుగా రాష్ట్రంలో జరుగుతున్నాయి. అయితే, గౌరవ మంత్రిగారు వారు ఇచ్చినటువంటి సమాధానంలో, ఆరు సంవత్సరాల నుంచి పన్నెండు సంవత్సరాల వయస్సుకు వయోపరిమితి పెంచడం ద్వారా,  ఇంచుమించుగా తూర్పు గోదావరి జిల్లాలో సుమారు 40 మందికి దీని వలన ప్రయోజనం కల్గుతున్నందుకు మంత్రిగారికి ప్రత్యే కంగా అభినందనలు తెలియజేసుకుంటూ, కార్పొరేట్ హాస్పిటల్స్‌లో చికిత్స కొరకు పది, పదహేను లక్షల రూపా యలు వెచ్చిస్తే గానీ అందుబాటులో లేనటువంటి,  నయంకానటువంటి ఖరీదైన కాక్లియర్ ఇన్‌ప్లాంటేషన్ వంటి శస్త్ర చికిత్సలకు ప్రభుత్వం అనుమతించినందుకు మంత్రిగారిని మరొకసారి నేను మీద్వారా అభినందిస్తు న్నాను.

అయితే, ఇటువంటి జబ్బులు వచ్చినట్లైతే, రాష్ట్రంలోని హైదరాబాదు మరియు గుంటూరు వంటి పెద్ద పట్టణాల్లో మాత్రమే ఆపరేషన్‌కు సంబంధించిన హాస్పిటల్స్ వున్నాయి. ప్రతి జిల్లాలో కూడా ఇటువంటి ఇ.ఎ న్.టి. యూనిట్స్‌ను ఏర్పాటు చేసే ఆలోచన ఏమైనా వుందా, అని మీద్వారా గౌరవ మంత్రిగారిని నేను అడుగు తున్నాను. అలాగే, మంత్రి గారి సమధానంలో,  942 రకాల వ్యాధులు రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకంలో కవర్ అవుతు న్నాయని, ఎక్కడైన  కార్డులు లేనటువంటి వారు వున్నట్లైతే, వాళ్లు కూడా ముఖ్యమంత్రిగారి కార్యాలయం ద్వారా వచ్చినట్లైతే, అలాంటి వారికి కూడా  వైద్య సౌకర్యం కల్పిస్తామని చెప్పడం జరిగింది.  అయితే, దీనికి సంబంధించి అంటే మంత్రిగారు చెప్పినటువంటి 942 రకాలైన వ్యాధుల్లో కవర్ కానటువంటి వ్యాదులు కొన్ని వున్నాయి.  ఈరోజున  తూర్పు గోదావరి జిల్లా, రాజమండ్రి పట్టణానికి చెందినటువంటి ''జ్యోతి ''అనే వ్యాధిగ్ర స్తురాలు వుంది. ఆమెకు వచ్చిన జబ్బు బహుశా వైద్య వృత్తికే  ఎక్కడా అంతుచిక్కనటువంటి అతి విచిత్రమైన వ్యాధి అది. గతంలో అంటే ఈ బడ్జెట్ సమావేశాలు గత ఆగస్టు మాసంలో జరుగుతున్నప్పుడు, అప్పటి దివంగత ముఖ్యమంత్రిగారైన డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారిని కలిసి వారిని అభ్యర్థిస్తే, వారు ''జ్యోతి'' యొక్క బాధలు విని చలించి, తక్షణమే ఆమెను హాస్పిటల్‌లో చేర్పించి చికిత్స చేయించమని సంబంధిత అధికారులను ఆదేశించారు. కానీ, ఆనాడు వారు ఇచ్చినటువంటి హామీ తాలూకు వ్యాధి ఈరోజున గౌరవ మంత్రిగారు చెప్పిన టువంటి  ఈ 942 వ్యాధుల్లో లేదు కాబట్టి గౌరవ మంత్రిగారు ప్రత్యేకించి ఈ ''జ్యోతి'' అనే వ్యాధిగ్రస్తురాలికి వచ్చినటువంటి జబ్బును ఇంక్లూడ్ చేసి ఆమెకు వైద్యాన్ని అందించేవిధంగా చేయాలని మంత్రిగారిని నేను మీద్వారా కోరుతున్నాను.

అలాగే, ఆరు సంవత్సరాల నుంచి పన్నెండు సంవత్సరాల వయస్సు లోపల వుండే వారికి ప్రత్యే కంగా..........

మిస్టర్ డిప్యూటి స్పీకర్: సూర్యప్రకాశరావు గారు మీరు అడిగిందే మళ్లీ, మళ్లీ అడుగుతున్నారు. మంత్రిగారు సమాధానమిస్తారు, దయచేసి కూర్చొండి.

శ్రీ పితాని సత్యనారాయణ: సార్, గౌరవ సభ్యులు అడిగినటువంటి కాక్లియ ఇన్‌ప్లాంటేషన్ యొక్క వయస్సు పరిమితిని ఆరు సంవత్సరాల నుండి పన్నెండు సంవత్సరాలకు పెంచడం చేసింది. 2009వ సంవత్స రం జనవరి 29వ తారీఖున ఆనాటి ముఖ్యమంత్రిగారైన దివంగత డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారేననే మాట వాస్తవమే. అయినప్పటికీ కూడా ఈనాటి వరకు 777 మంది ఆరు సంవత్సరాల వయస్సు లోపు వున్న పిల్లలకు, అలాగే ఆరు సంవత్సరాల పైబడి వయస్సు వున్న పిల్లలు 109 మంది, మొత్తం కలిపి 886 మందికి టోటల్‌గా స్క్రీన్ చేయడం జరిగింది. అందులో 2010 జనవరి మాసం వరకు 475 మందికి మాత్రమే ఆపరేషన్లు చేయడం జరిగింది. ప్రతి జిల్లాలో ఇలాంటి ఆపరేషన్లు చేయాలని ప్రభుత్వానికి సంకల్పం వున్నా కూడా, ఆపరే షన్ చేయడానికి అనువైన హాస్పిటల్స్ లేవని ఈ సందర్భంగా నేను మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తు న్నాను. ఈనాడు రాష్ట్రంలో కేవలం ఐదు హాస్పిటల్స్ మాత్రమే ఈ రకమైనటువంటి ఆపరేషన్లు చేయడానికి ముందుకు వచ్చాయి. వివరాల్లోకి వెళ్లితే, 1) అపోలో హాస్పిటల్, హైదరాబాదు, 2) ఇ.ఎన్.టి. హాస్పిటల్, హైద రాబాదు, 3) గవర్నమెంట్ హాస్పిటల్స్‌కు సంబంధించి కాకినాడ, 4) మహావీర్ హాస్పిటల్, హైదరాబాదు మరియు 4) కేర్ హాస్పిటల్, హైదరాబాదు మాత్రమే ఆపరేషన్లు చేయడానికి అనువుగా వున్నాయి.

అలాగే, గౌరవ సభ్యులు, శ్రీ రౌతు సూర్యప్రకాశరావు గారు 942 రకాలైన జబ్బుల గురించి మాత్రమే గాకుండా, జ్యోతి అనే మహిళకు సంబంధించిన వ్యాధి గురించి కూడా మాట్లాడారు. ప్రత్యేకంగా ఆమెకు వైద్య సహాయం అందించాలంటే కనుక, తప్పకుండా నా వద్దకు పూర్తి వివరాలతో వచ్చినట్లైతే, గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి విషయాన్ని ప్రత్యేకంగా తీసుకెళ్లి వైద్య సహాయం చేయడానికి ఆలోచన చేస్తామని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

942 రకాలైన జబ్బులతో పాటుగా, ఇంకా కొన్ని జబ్బులను క్రొత్తగా ఆరోగ్యశ్రీ పథకంలో ఇంక్లూడ్ చేసే ఆలోచన ప్రభుత్వ దృష్టిలో వుంది. ముఖ్యమంత్రిగారి నిర్ణయం వెలువడిన వెంటనే మరి కొన్నింటిని అంటే, ఇంకా 70 లేక 80 రకాలైన జబ్బులను అందులో కలిపి క్రోడీకరించి ఆరోగ్రశ్రీ పథకంలో ఇంక్లూడ్ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా వుంది. త్వరలోనే ముఖ్యమంత్రిగారితో సమావేశమై ఆ కార్యక్రమాన్ని పూర్తిచేయడం జరుగుతుందని నేను మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఈ 70 లేక 80 రకాల జబ్బులో జ్యోతి అనే వ్యాధిగ్రస్తురాలి యొక్క జబ్బు కూడా ఇంక్లూడ్ అయితే, తప్పకుండా ఆమెకు వైద్య సహాయం అందజేయడం జరుగుతుందని నేను మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. Definitely, we will take positive action Sir. Thank You.

MR.DEPUTY SPEAKER: Question No. 120 (1467), Minister for Civil Supplies.

(శ్రీ జి.కిషన్‌రెడ్డి ఆరోగ్యశ్రీకి సంబంధించి మాట్లాడుతూ, ఆరోగ్యశ్రీ పథకంలో అక్రమాలు జరుగుతున్నాయని మాట్లాడుతుండగా)

(అంతరాయం)

MR.DEPUTY SPEAKER: Yes. Minister for Arogya Sri,

శ్రీ పితాని సత్యనారాయణ: సార్, కిషన్ రెడ్డి గారు నోటికి వచ్చినట్టు మాట్లాడుతున్నాడు. ఇది యదార్థం కాదు సార్. తెలిస్తైనా మాట్లాడండి. లేదా ఊరికె వుండండి. ఇలా తెలియకుండా మాట్లాడం మంచిది కాదు. ఇది కరెక్టు కాదు.

(అంతరాయం)

శ్రీ పితాని సత్యనారాయణ: నేను చెప్పేది నూటికి నూరు పాళ్లు నిజం. వారు సత్యదూరంగా మాట్లాడు తున్నారు. ఈరోజు వరకు నూటికి నూరు పాళ్లు పేద ప్రజలందరికి ఆరోగ్యశ్రీ పథకంలో జబ్బులకు ఉచితంగా చికిత్స చేయిస్తున్నాం. ఈనాడు ఆరోగ్యశ్రీ పథకాన్ని అప్రతిష్టపాలు చేయాలనేటటువంటి ఆలోచనతో ప్రతిపక్ష పార్టీ అయిన బి.జె.పి. ఫ్లోర్ లీడర్ శ్రీ జి.కిషన్ రెడ్డి గారు ఈ రకంగా మాట్లాడడం మంచిది కాదు. కాబట్టి కిషన్ రెడ్డి గారు ఆ మాటను విత్ డ్రా చేసుకోవాలని నేను మీద్వారా కోరుతున్నాను.

(అంతరాయం)

MR.DEPUTY SPEAKER: Question No. 120 (1467), Minister for Civil Supplies.

## రాజీవ్ గ్రామీణ ఎల్.పి.జి.పథకం

ప్రశ్న నెంబర్. 120 (1467)

సర్వశ్రీ జి.రవికుమార్(అద్దంకి), ఆనం వివేకానందరెడ్డి(నెల్లూరు రూరల్), ఎం.మహీధర్‌రెడ్డి(కందుకూరు), ఎం.చంద్రశేఖర్‌రెడ్డి(ఉదయగిరి), ఎం.ఉగ్రనరసింహారెడ్డి(కనిగిరి), కె. వెంకటరామిరెడ్డి (ధర్మవరం) మరియు ఎం. శ్రీధర కృష్ణారెడ్డి (నెల్లూరు సిటీ) – గౌరవనీయులైన ఆహార, పౌర సరఫరాలు, లీగల్ మెట్రాలజి, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలో రాజీవ్ గ్రామీణ ఎల్.పి.జి. పథకాన్ని ఎప్పటిలోగా అమలు చేయడమవుతుంది;
ఆ) సదరు పథకం క్రింద పేదలకు గ్యాస్ స్టవ్‌లను ఉచితంగా సమకూర్చనున్న విషయం వాస్తవమేనా;
ఇ) అయితే, ఆ వివరాలేమిటి?

**ఆహార, పౌర సరఫరాలు, లీగల్ మెట్రాలజి, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి (శ్రీ జూపల్లి కృష్ణారావు):**

అ) ఓ.ఎం.సి.లు, ఆంధ్రప్రదేశ్‌లో ప్రతిపాదిత రాజీవ్ గాంధీ గ్రామీణ ఎల్.పి.జి. విట్రాక్ యోజన (ఆర్‌జిజిఎల్‌వివై) డిస్ట్రిబ్యూటర్‌షిప్‌ల కోసం ప్రాంతాలను ఖరారు చేసే ప్రక్రియలో ఉన్నాయి. పరిశ్రమ సభ్యులు సమావేశాలను నిర్వహిస్తూ ప్రాంతాల జాబితాను రూపొందిస్తున్నారు. ఆ తరువాత, ప్రాంతాలను ధృవీకరించడానికి రాష్ట్రంలో పరిశ్రమ తుది సమావేశాన్ని నిర్వహించడమవుతుంది.

వీటిని ముంబాయిలోని సంబంధిత ఓ.ఎం.సి. ప్రధాన కార్యస్థానంలో అంతిమంగా పరిశీలించడము వుతుంది. ఆ తరువాత, ప్రకటన విడుదల చేయడానికి ఆమోదాన్ని యివ్వడమవుతుంది. ఈ మొత్తం ప్రక్రియకు మరో మూడు నెలల సమయం పట్టే అవకాశం వుంది.

ఆ) లేదండి. సదరు పథకం క్రింద ఎలాంటి గ్యాస్ స్టవ్‌లను ఉచితంగా సమకూర్చడం లేదు.

ఇ) ఈ పథకం క్రింద, కొత్త కనెక్షన్లకు రెగ్యులేటరు, ప్రారంభ పూచీ ధరావత్తుకు సబ్సిడీని పరిమిత సంఖ్యలో కలెక్షన్లకు సమకూర్చడమవుతుంది.

మిస్టర్ డిప్యూటి స్పీకర్: ఆనం వివేకానంద రెడ్డి గారు,

శ్రీ ఆనం వివేకానందరెడ్డి: అధ్యక్షా, మన రాష్ట్రంలో నగరాలకు సంబంధించి దాదాపు నూటికి ఎనభై శాతం ప్రజానీకానికి గ్యాస్ కనెక్షన్లు వున్నాయి. అదే విధంగా మనం గ్రామాలను కనుక పరిగణనలోకి తీసుకున్నట్లైతే, కేవలం పదహారు శాతం ప్రజానీకం మేరకే ఈ గ్యాస్ కనెక్షన్లు కల్గి, గ్యాస్ స్టవ్‌లపై వంటలను చేసుకునేటటువంటి పరిస్థితి వుంది. దాదాపు రాష్ట్రంలో యాభై శాతం ప్రజానీకానికి ఇంకా గ్యాస్ కనెక్షన్లు ఇవ్వాల్సినటువంటి పరిస్థితి, అవసరం వుంది. అయితే, గత ప్రభుత్వం రాష్ట్రం మొత్తం మీద తొమ్మిది సంవత్సరాల్లో ఇరవై లక్షల మందికి గ్యాస్ కనెక్షన్లు ఇస్తే, ఒక్క నాలుగు సంవత్సరాల్లో ఈ ఇందిరమ్మ ప్రభుత్వం ముప్పై అయిదు లక్షల మందికి గ్యాస్ కనెక్షన్లు ఇచ్చిందని ఈ సభకు నేను సవినయంగా మనవి చేసుకుంటూ, .............

(అంతరాయం)

(సభలో ట్రెజరీ బెంచి వైపు నుంచి సభ్యులచేత చప్పట్లు)

ముందు నన్ను మాట్లాడనీయండయ్యా. కానీ, రాష్ట్రం మొత్తంలో ఇంకా గ్రామీణ ప్రాంతాల్లో వున్నటువంటి ప్రజానీకానికి మనం గ్యాస్ కనెక్షన్ సౌకర్యాన్ని కల్పించవలసినటువంటి బాధ్యత మనమీద వుందని, ఈరోజు కేంద్ర ప్రభుత్వం కూడా ''రాజీవ్ గ్రామీణ ఎల్.పి.జి. పథకాన్ని'' ప్రవేశపెట్టాలనేటటువంటి ఆలోచనతో ప్రభుత్వం వున్నదనే మాటను నేను పత్రికాముఖంగా తెలుసుకుని గౌరవ మంత్రిగారిని కోరడం జరిగింది. ఈ ప్రక్రియ మూడు నెలల్లో పూర్తవుతుందని మంత్రిగారు చెప్పినందుకు వారిని నా ప్రత్యేక ధన్యవాదాలు మీద్వారా తెలుపుకుంటున్నాను. అయితే, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజానీకం ఇప్పటి వరకు ఎందుకు గ్యాస్ కనెక్షన్లు తీసుకోవడం లేదు, ఎందుకు ఎంకరేజ్ చేయడంలేదనే విషయాన్ని కూడా మనం దృష్టిలో పెట్టుకోవాల్సినటువంటి అవసరం ఈరోజున వుంది. ఎందుకంటే, ఈ గ్యాస్ సిలెండర్ హోమ్ డెలివరి సౌకర్యం గ్రామాల్లో లేదండి.

మ.12.10

హోమ్ డెలవరి లేనందు వల్ల బస్సులలో వీటిని తీసుకపోవడానికి అవకాశం లేదు. కాబట్టి ఆటోలలోనో, ట్యాక్సీలలోనో తీసుకొనిపోయే పరిస్థితి వుడడం బట్టి మధ్యతరగతి, సామాన్యమైన ప్రజలు ఈ గ్యాస్‌ను వాడుకోవడానికి కష్టంగా వుంది. మనం ఇచ్చే సబ్సిడీకి మించి 15 రూపాయలు, 20 రూపాయలు దానికి

carrying కు అవుతుంది. అందు కోసం ఈ గ్రామీణ ప్రాంతాలలో కూడా చిన్న చిన్న ఎజెన్సీలను ఏర్పాటు చేసే అవకాశం ఏదైనా వుందా అనేది మీ ద్వారా నేను మంత్రి గారిని కోరుతున్నాను. అదే విధంగా ఈ గ్యాస్ స్టవ్‌ల మీద social responsibility క్రింద కనీసం 15 శాతమైన సబ్సిడీ ఇస్తే గ్రామాలలోని పేద ప్రజలు కొనుకునేందుకు అవకాశం వుంటుందని, అటువంటి అవకాశం ఏమైనా వుందా అని నేను మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను. అదేవిధంగా గ్రామాలలో, పట్టణాలలో ఎజెన్సీలను ఏర్పాటు చేసే అవకాశం వుందా అని నేను మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ జూపల్లి కృష్ణారావు: అధ్యక్షా, ఈనాడు భారత ప్రభుత్వం పట్టణాలకు, గ్రామాలకు సంబంధించి ఈ disparity ఎదైతే వుందో ఎల్‌పిజి యూజ్ ఏదైతే వుందో గ్రామీణ స్థాయిలో పెంచడం కొరకు భారత ప్రభుత్వం 6th August, 2009 న ఈ యొక్క ఆయిల్ మార్కెటింగ్ కంపెన్సీ ఏవైతే వున్నాయో ఈ కంపెనీలకు కూడా social responsibility feel కావాలని corporate social responsibility fund అనేది ఒకటి వున్నది. ఈ ఫండ్ ద్వారా గ్రామీణ ప్రాంతాలలో ఒక special scheme ను constitution చేయడం జరిగింది. దానికి ఆదేశాలు కూడా ఇవ్వడం జరిగింది. ఈ స్కీమ్ పేరు రాజీవ్ గాంధీ గ్రామీణ ఎల్‌పిజి విత్రాక్ యోజన. ఈ స్కీమ్ క్రింద రెండు వున్నాయి ఒకటి వ్యక్తిగత కనెక్షన్, రెండవది కమ్యూనిటీ కిచెన్స్. ఈ స్కీమ్‌ను contemplate చేయడం జరిగింది. ఈ వ్యక్తిగత కనెక్షన్‌కు సంబంధించి గవర్నమెంట్ ఇండియానే free of cost తో ఈ సిలిండర్ ఏవిధంగా అయితే మనం ఈనాడు దీపం పథకం క్రింద ఇస్తున్నామో అదే విధంగా ఇచ్చే కార్యక్రమము చేస్తున్నది. అదేవిధంగా ఈ కమ్యూనిటీ కిచెన్స్‌కు సంబంధించి కొన్ని ప్రాంతాలను సెలక్ట్ చేసి ఆ గ్రామ ప్రాంతాలలో కమ్యూనిటీ కిచెన్స్ ఏర్పాటు చేసి దానికి సంబంధించి 4 సిలండర్లు, డెమోస్టిక్ ప్రేజర్స్ రెగ్యులేటర్స్ 2, సింగిల్ బర్నర్స్, సురక్ష హౌస్ అని చెప్పి వీటిని టోటల్‌యూనిట్ కాస్ట్ 19,100 రూపాయలతో ఒక స్కీమ్‌ను contribute చేయడం జరిగింది. ఇప్పుడు identification stage లో వున్నది. భారత దేశం మొత్తంలో కూడా ఈనాడు 8 రాష్ట్రాలలో identification చేయడం జరిగింది. ఇందులో మన రాష్ట్రానికి సంబంధించి కూడా ఇప్పుడు సర్వే జరుగుతున్నది. ఈ ఇష్యూ ఏమిటంటే ఇప్పుడు ఏదైతే సభ్యులు కోరారో గ్రామీణ స్థాయిలో ట్రాన్స్‌పోర్ట్‌కు ప్రాబ్లమ్ వుంటుంది. కాబట్టి మండలము నుంచో, గౌడన్స్ నుంచి గ్రామాలకు తీసుకొనిపోవడానికి ఇబ్బంది వున్నది. కాబట్టి small stage LPG distributor agencies ను అపాయింట్‌మెంట్ చేసి ఒక్కొక్క ఎజెన్సీకి 600 కనెక్షన్స్‌ను వారికి అప్పగించి దాని ద్వారా డిస్ట్రిబ్యూట్ చేసే కార్యక్రమము చేస్తారు. ఇది initial stage లో వున్నది. ఈ కార్పొరేట్ ఫండ్‌కు సంబంధించి ఈ యొక్క కంపెనీ చేసే ఫండ్ సుమారుగా 70 crores + వున్నది. ఈ ఫండ్‌ను వినియోగించి ఈ స్కీమ్‌ను contribute చేయడం జరిగింది. ఈ ప్రాసెస్ మొత్తం కూడా సెలెక్ట్ చేసి, ఎజెన్సీని ఫైనల్ చేసి, సెంటర్‌ను సెలెక్ట్ చేసి, ప్రాసెస్ మొత్తం పూర్తి కావాలంటే సుమారుగా రెండు, మూడు మాసాల సమయం పడుతుంది. ఇది ఈ స్థాయిలో వున్నది. సభ్యులు ఏదైతే encouragement గ్రామాలకు ఇవ్వాలని అడిగారో రాష్ట్ర ప్రభుత్వము కూడా గ్రామీణ స్థాయిలో పేద మహిళలను పొగ బారి నుంచి తొలగించాలని చెప్పి ఈనాడు దీపం పథకం క్రింద గత అయిదు సంవత్సరాల కాలంలో 10 లక్షల గ్యాస్ కనెక్షన్స్ దీపం పథకం క్రింద ఇవ్వడం జరిగింది. అదేవిధంగా 25 లక్షల గ్యాస్ కనెక్షన్లను కూడా ఎల్‌పిజి క్రింద ఇవ్వడం జరిగింది. మళ్లీ ఇప్పుడు దీపం పథకం క్రింద 3 లక్షల గ్యాస్ కనెక్షన్స్ ఇస్తున్నాము. దానికి ఆర్డర్స్ ఆల్‌రడీ ఇవ్వడం జరిగింది. ఇవి అన్ని ప్రాసెస్‌లో వున్నాయి. ఈ ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలలో భాగంగా పేద మహిళలను కూడా ఆదుకోవాలని కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం వివిధ పథకాల ద్వారా కంట్రిబ్యూట్ చేసి వివిధ సమస్యలను పరిష్కారం చేయాలని చిత్తశుద్ధితో వున్నది.

i) స్వల్పవ్యవధి ప్రశ్నలు (వాయిదావేయబడినవి)

ii ) **344**వ నియమం క్రింద సభదృష్టికి తేబడిన అంశములు (వాయిదావేయబడినవి)

MR. DEPUTY SPEAKER: All the SNQs are postponed. The matter under Rule 344 is postponed. All the Papers are deemed to have been laid.

## సభా సమక్షంలో ఉంచిన పత్రాలు

1. 9th Annual Report of the Eastern Power Distribution Company of A.P Ltd., for 2008-09

"A copy of the 9th Annual Report of the Eastern Power Distribution Company of Andhra Pradesh Limited for the year 2008-09, as required under Sections 617, 619-A and 619-B of the Companies Act, 1956."

2. 9th Annual Report of the Southern Power Distribution Company of A.P Ltd., for 2008-09:

"A copy of the 9th Annual Report of the Southern Power Distribution Company of Andhra Pradesh Limited for the year 2008-09, as required under Sections 617, 619 and 619-A of the Companies Act, 1956."

## ప్రభుత్వ బిల్లు

## **2010,** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సేకరణ బిల్లు(ప్రవేశపెట్టబడినది)

SRI ANAM RAMANARAYANA REDDY (ON BEHALF OF THE MINISTER FOR MAJOR & MEDIUM IRRIGATION) Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Public Procurement Bill, 2010."

MR. DEPUTY SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Public Procurement Bill, 2010."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

MR. DEPUTY SPEKER: Now, we take up condolence motions.

## సంతాప ప్రతిపాదనలు

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ః "ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభ మాజీ సభ్యులు శ్రీ ఎం. వెంకట్ రెడ్డి గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది".

శ్రీ ఎం. వెంకట్ రెడ్డి గారు **1972-78** మరియు **1983-84**వ సంవత్సరములలో మెదక్ జిల్లా నారాయణఖేడ్ నియోజక వర్గం నుండి శాసన సభకు ప్రాతినిధ్యం వహించారు. వీరు తమ నియోజక వర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు.

వీరు 2010వ సంవత్సరము ఫిబ్రవరి 27వ తేదీన మరణించారు.

"ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభ మాజీ సభ్యులు శ్రీ టి. బాలాగౌడ్ గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది".

శ్రీ టి. బాలాగౌడ్ గారు **1978-83**వ సంవత్సరములలో నిజామాబాద్ జిల్లా ఎల్లారెడ్డి నియోజక వర్గం నుండి శాసన సభకు ప్రాతినిధ్యం వహించారు. వీరు శ్రీ టి.అంజయ్య మరియు శ్రీ భవనం వెంకట్రాం గారి మంత్రి వర్గంలో క్యాబినెట్ మంత్రిగా పని చేశారు. వీరు 1984 మరియు 1989వ సంవత్సరములలో నిజామాబాద్ లోక్‌సభ స్థానానికి ప్రాతినిధ్యం వహించారు. వీరు తమ నియోజక వర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు.

వీరు 2010వ సంవత్సరము మార్చి 1వ తేదీన మరణించారు.

వీరి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, రెండు నిమిషముల పాటు మౌనం పాటిద్దాం.

(ఈ సందర్భంగా సభ రెండు నిమిషాల పాటు మౌనం పాటించింది.)

(Interruptions)

Today, we have to complete the discussion on budget. For this purpose the House is convened to meet at 5.00 P.M today. Now, Tea break for fifteen minutes.

(The House then adjourned at 12.18 P.M for Tea break.)

**మ.12.20**

( తేనీటి విరామానంతరం సభ తిరిగి మధ్యాహ్నం **12.38** గంటలకు ప్రారంభమైనది. గౌ.ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

## సభా కార్యక్రమము

### **4.3.10**న ప్రతిపాదించబడిన ప్రభుత్వ తీర్మానంలో ముస్లిముల ప్రస్తావన చేయడం గురించి

(MIM Party Members were on their legs pleading with the Chair to hear their point of view for incorporating reservation for Muslims in the Women's Bill)

جناب اکبرالدین اویسی: ڈپٹی اسپیکر صاحب! آپ Question Hour میں ایک ایک سوال کے لئے دو دو گھنٹوں تک اجازت دے رہے ہیں۔ اب زیرو اور بھی نہ آئے تو پھر کیا فائدہ ہے؟

جناب ڈپٹی اسپیکر: اویسی صاحب! ویسی بات نہیں ہے۔ میں سب سے گذارش کر رہا ہوں، خصوصاً نئے ممبروں سے، کہ زیرو اور ضرور رہنا چاہئے۔

جناب اکبرالدین اویسی: صاحب! زیرو اور کی اجازت دیجئے اور سب کو ایک ایک منٹ بولنے دیجئے۔ صاحب! مسلم ریزرویشن کے بارے میں بھی بحث نہیں آ رہی ہے۔

SRI AKBARUDDIN OWAISI: (without mike) Sir, we, smaller parties are suffering. We were made mere spectators. Our point of view was never heard.

MR. DEPUTY SPEAKER: Akbar Saab, I will certainly take up the issue.

(Interruptions continued from MIM Members)

Akbar Saab…

I will ensure that it will come tomorrow. We will definitely take it up. I will definitely arrange for it.

శ్రీ బాలినేని శ్రీనివాసరెడ్డి (గనులశాఖమంత్రి): అధ్యక్షా, మొన్న 25వ తేదీన చీమకుర్తి గనులలో జరిగిన ప్రమాదం విషయం మీద మీరు పర్మిషన్ ఇస్తే స్టేట్‌మెంట్ ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా వుంది .

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : ఫస్ట్ గవర్నమెంట్ రిజల్యూషన్.

## ప్రభుత్వ తీర్మానం

### మహిళా రిజర్వేషన్ బిల్లుకు కేంద్రక్యాబినెట్ సమ్మతి తెలిపినందుకు అభినందనల గురించి

**డా. కె. రోశయ్య : అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభ మహిళా రిజర్వేషన్ బిల్లుకు కేంద్ర క్యాబినెట్ ఫిబ్రవరి 25, 2010న సమ్మతి తెలిపినందుకు, ప్రధానమంత్రి డా.మన్మోహన్ సింగు గారిని, యు.పి.ఎ. ఛైర్‌పర్సన్ శ్రీమతి సోనియా గాంధీ గారిని అభినందిస్తూ ఈ బిల్లును సత్వరమే పార్లమెంటు ఉభయ సభలలో ఆమోదించాలని కోరడమైనది.**

( ఎం.ఐ.ఎం. సభ్యుల నుంచి అంతరాయం)

جناب اکبرالدین اویسی: ڈپٹی اسپیکر صاحب! سی ایم صاحب عورتوں کے تحفظات کے بارے میں بیان کر رہے ہیں، لیکن اس میں مسلمانوں کے بارے میں کیا ہے، نہیں بتا رہے ہیں۔ آپ مسلمانوں کو بھی اسی میں ایک percentage دیجئے۔ ایسی کسی قرارداد کی کوئی ضرورت ہی نہیں ہے جس میں مسلمانوں کو ان کا حصہ نہ دیا جائے۔ ڈپٹی اسپیکر صاحب! سی ایم صاحب کو اس قرارداد میں مسلمان عورتوں کا نام بھی شامل کرنے کے لئے کہئے۔ صاحب! آپ سب کو ریزرویشن دے رہے ہیں، لیکن مسلمانوں کو نہیں دیتے۔

MR. DEPUTY SPEAKER: I will certainly give you an opportunity to speak. Let the Hon'ble Chief Minister complete his speech.

SRI AKBARUDDIN OWAISI (CHANDRAYANAGUTTA): Sir, we should also be given an opportunity to express our view point.

MR. DEPUTY SPEAKER: I will definitely give you an opportunity.

మ.12.40

(INTERRUPTIONS)

(At this juncture, except Akbaruddin Owaisi, remaining MIM Party Members approached the Well of the House and surrounded the Speaker's Podium)

MR. DY.SPEAKER : Akbaruddin Owaisi garu, I will certainly give you an opportunity. First, let the Hon'ble Chief Minister express his views. Please don't obstruct when the Hon'ble Chief Minister is speaking.

SRI AKBARUDDIN OWAISI (without mike): Sir, Hon'ble C.M. is speaking about Women's reservation, but there is no mention of Muslim Reservation in the Resolution. Muslims should also be given a specific percentage therein.

MR. DY.SPEAKER: I will definitely give you an opportunity. This resolution is entirely a different thing. The decision has been taken at the Cabinet Level. First, allow the Hon'ble Chief Minister to speak.

డా. కె. రోశయ్య : అధ్యక్షా, ముస్లీం మైనారిటీలకు మనం నాలుగు శాతం రిజర్వేషన్స్ ఇచ్చాము. ఆ విషయం కోర్టులో ఉంది. దానికి సంబంధించి మనం ఒక తీర్మానం చేస్తే, ప్రయోజనకరంగా ఉంటుందని తమరు భావిస్తే, నాకు ఎటువంటి అభ్యంతరం లేదు. ఆ తీర్మానాన్ని కూడా ప్రవేశపెడతాను.

SRI AKBARUDDIN OWAISI: (without mike) Sir, you put the same thing in that. Sir, what is the percentage of Muslims in political reservation? You put in the resolution stating that Muslims should also be given some percentage of reservation.

(INTERRUPTIONS)

డా. కె. రోశయ్య : అధ్యక్షా, ఈ దేశంలోని మహిళా లోకమంతా 'మహిళా రిజర్వేషన్ బిల్' తేవాలని చాలా కాలంగా ఆందోళన చేస్తున్నది. దాదాపు అన్ని రాజకీయ పార్టీలు కూడా అంగీకరించాయి. ఈ బిల్ కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో ఉండి, కొంత ఆలస్యమైంది. పార్లమెంట్‌లో ప్రవేశపెట్టడానికి వీలుగా, కేంద్ర ప్రభుత్వం ఇటీవల క్లియర్ చేసింది. క్లియర్ చేసిన ఆ బిల్లుని, సత్వరమే పార్లమెంట్‌లో ప్రవేశపెట్టండి అని కోరుతూ ఈ తీర్మానం పెట్టాను. ఇది ఎవరికైనా అభ్యంతరం ఉండాల్సిన తీర్మానం కాదు. అలాగే, ముస్లీమ్ మైనారిటీలకు సంబంధించినంత వరకు, నాలుగు శాతం రిజర్వేషన్స్ ఇవ్వడానికి ఈ ప్రభుత్వం కట్టుబడి ఉంది. కోర్టు తీర్పు వ్యతిరేకంగా వచ్చిన దరిమల, సుప్రీం కోర్టులో ఎస్.ఎల్.పి. ఫైల్ చేసి, ఆ కేసుని పక్కాగా వాదించడానికి అందరి సహకారం కూడా తీసుకొంటున్నాము. మరలా కావాలంటే ,మరొక తీర్మానం సభలో ప్రవేశపెట్టడానికి ప్రభుత్వానికి ఎటువంటి అభ్యంతరం లేదు.

(అంతరాయం)

MR. DEPUTY SPEAKER : Please listen to me. Please try to understand. The whole House supports your views. The Hon'ble Chief Minister agreed to have a resolution on the request made by you. He is willing to move a resolution on this and the House is willing to adopt it. We will have a separate discussion on the Muslim Reservation. The Government is also willing to support the resolution. But these are two different issues.

డా. కె. రోశయ్య : అధ్యక్షా, మిత్రులు అక్బరుద్దీన్ ఓవైసీ గార్ని ఒక విషయం అడుగుతున్నాను. మీకు ఏమి కావాలి? దయచేసి మీ పార్టీ సభ్యులను వారి వారి స్థానాల్లో కూర్చోమనండి. మీరు ఒక్కరు మాట్లాడి, విషయం చెపితే, దానికి తగినట్లుగా నేను జవాబు చెప్పడానికి, యాక్ట్ చేయడానికి వీలు ఉంటుంది. ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టాను. దీనిపైన యునానిమిటీ దేశం మొత్తం మీద ఉందని అనుకొంటున్నాను. దీని విషయమై ఏమైనా మాట్లాడాలని అనుకొంటే మాట్లాడండి. ముస్లీమ్ మైనారిటీలకు సంబంధించి కూడా ప్రత్యేకంగా తీర్మానం పెట్టడానికి... ఇదివరకు కూడా తీర్మానం చేశాము.

(అంతరాయం)

MR. DEPUTY SPEAKER: Mr. Owaisi, you kindly call your Members back. The House has unequivocally supported your view for Muslim Reservation.

The House will definitely support it. But it is a different issue. Now, this resolution is pertaining to the decision taken by Union Cabinet.

డా. కె. రోశయ్య : అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వం దీన్ని క్లియర్ చేసింది.

(అంతరాయం)

అది కావాలంటే సభలో పెట్టడానికి నాకు ఎటువంటి అభ్యంతరం లేదు.

(అంతరాయం)

MR. DEPUTY SPEAKER: Mr. Owaisi, the Hon'ble C.M. has also agreed to consider your views and move a resolution separately on the Muslim Reservations issue.

SRI AKBARUDDIN OWAISI (without mike): Sir, Muslims and BCs should also be included in that.

**మ. 12.50**

MR. DEPUTY SPEAKER: Kindly resume your seat. On behalf of the House, the Hon'ble Chief Minister has also agreed to move another resolution on the lines suggested by you. What more do you want? He has agreed to move a separate resolution. Please co-operate.

SRI AKBARUDDIN OWAISI: Sir, Muslims and BCs could be included in the same resolution. Sir, what is the population of BCs and minorities? If this is not done, I along with my party Members may be sent out.

**(Interruptions continued from MIM Party Members)**

MR. DEPUTY SPEAKER: There are a lot of Women Members here and they are supporting this resolution. So, kindly understand the mood of the House. Please co-operate. I once again appeal to you to go back to your respective seats. Please wait for a minute. Geeta Reddy Garu!

شریمتی گیتا ریڈی: ابھی جو resolution چیف منسٹر صاحب نے لایا ہے، already وہاں Cabinet میں اس کا approval ہو چکا ہے۔

جناب اکبرالدین اویسی: میڈم! وہ وہاں سے resolution move کر رہے ہیں،تو ہم یہاں سے اس کے بارے میں بولیں گے۔

شریمتی گیتا ریڈی: جو already ہو چکا ہے،اس کے بارے میں resolution کرتے ہوئے پارلیمنٹ میں اس کو۔۔۔

جناب اکبرالدین اویسی: ہمارے resolution میں بی۔سیز۔ اور مسلمانوں کو بھی شامل کیا جائے تو مناسب ہوگا۔

شریمتی گیتا ریڈی: اُس کو آپ کیوں اِس میں ملا رہے ہیں۔ یہاں پارلیمنٹ اور ریاستی اسمبلیوں میں خواتین کو تحفظات دینے کی بات ہو رہی ہے۔ اس میں آپ کی خواتین بھی شامل رہیں گی۔ یہاں ان 33% میں تمام خواتین رہیں گی۔ یہ resolution صرف کسی ایک قوم کی خواتین کے لئے نہیں ہے، بلکہ ہر ایک کے لئے ہے۔ اس میں مسلمان بھی شامل ہوں گے۔

**(Interruptions)**

DR. J. GEETHA : Sir, the Hon'ble Chief Minister has made it very clear. This has been already approved by the Union Cabinet and we are only passing the resolution in support of the same, requesting them to place the same in Parliament. All the women are for it. I am sure women of all parties will be included in it. The issue of BCs and Muslims is a separate one. This issue is a different one. Don't club it with this. You can certainly ask about 4% reservations to Muslims, but don't club it with this issue.

MR. DEPUTY SPEAKER: Akbaruddin Saab, you have to co-operate. Are you achieving any purpose by doing this? The Hon'ble Chief Minister has agreed to move a separate resolution on the lines suggested by you. What more do you want? If you want to lodge your protest, certainly I will give you an opportunity. You kindly tell your Members to get back to their respective seats.

SRI AKBARUDDIN OWAISI: Sir, we are not against Women's Reservation. We want political reservations for BCs and Muslims also.

**(Interruptions continued)**

డా. కె.రోశయ్య : అధ్యక్షా, దయచేసి దీనిలో కన్‌ఫ్యూజన్ వుండవలసిన అవసరం లేదు. ముస్లిమ్స్‌కు 4 పర్సెంట్ రిజర్వేషన్‌కు సంబంధించి మన రాష్ట్రంలో ఒక స్పష్టమైన అభిప్రాయంతో తీర్మానం చేశాము. అది కోర్టులో కొట్టివేసినా, సుప్రీం కోర్టులో ఎస్.ఎల్.పి వేయడానికి కావలసిన ఏర్పాట్లన్నీ చేశాము. ఆ విధంగా దానిని చేస్తున్నాము. దానికీ, దీనికీ సంబంధం లేదు. యాక్చ్యువల్‌గా పొలిటికల్ రిజర్వేషన్స్‌తో సంబంధించినటువంటి చర్చ ఇంతవరకూ ఈ శాసన సభలో చేయలేదు. ఇదివరలో మహిళలకు కావలసినటువంటి రిజర్వేషన్స్ గురించి దేశం మొత్తం మీద కొన్ని సంవత్సరాలుగా చర్చ జరుగుతూ వుంది. కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో తీర్మానం చేశారు. కేంద్ర ప్రభుత్వం మంత్రి వర్గంలో తీర్మానం చేశారు. పార్లమెంట్‌లో ప్రవేశపెట్టండి త్వరగా

అని కోరుతూ మాత్రమే తీర్మానం వుంది. ఈ రెంటికీ సంబంధం లేదు.  రెండూ విడివిడిగా తీర్మానాలు చేయవలసిందే. దీనికి సంబంధించినంత వరకూ సభ ముందు ప్రవేశపెట్టారు. తమ ద్వారా ఆమోదం కావాలని కోరుతున్నాను.

SRI AKBARUDDIN OWAISI: Sir, we have already moved a resolution when Dr.Y.S.Rajasekhara Reddy was there wherein political reservation was proposed to be given for the Muslims. Sir, do you not remember it? Sir, our only demand is that BCs and Muslims should also be included in the resolution. Sir, let them see what is the percentage of Muslims.

MR. DEPUTY SPEAKER: Akbaruddin Garu, your viewpoint will definitely be taken and incorporated in another resolution. In the interest of this august House and in the interest of the Lady Members, we took up this resolution. Kindly co-operate. An assurance was given by him to move a separate resolution.

**(Persistent Interruptions from the MIM Members surrounding the podium continued)**

MR. DEPUTY SPEAKER: Now, we will take up the resolution for voting.

Now, the question is:

" That the Andhra Pradesh State Legislative Assembly places on record its deep appreciation for the clearance of women's Reservation Bill, by the Union Cabinet on 25th February, 2010, under the leadership of Prime Minister Dr. Manmohan Singh and UPA Chairperson Smt. Sonia Gandhi and appeal to both the Houses of Parliament for passing the Bill, at the earliest."

(Pause)

The motion was carried and the resolution was passed.

MR. DEPUTY SPEAKER: Now, the House is adjourned for 10 minutes.

**(The House then adjourned at 12-59 PM for 10 minutes)**

మ.1.20

(The House re-assembled at 1.21 p.m. with the Hon'ble Deputy Speaker in the Chair)

## సభా కార్యక్రమము

## 4.3.10న ప్రతిపాదించబడిన ప్రభుత్వ తీర్మానంలో ముస్లిముల ప్రస్తావన ఉండటం గురించి

(INTERRUPTIONS FROM MEMBERS, AIMIM)

MR.DEPUTY SPEAKER: I have verified the records. Will you please listen to me for a minute? From what the Assembly staff has given, it is clear that it is an amendment to the Constitution of India. That is the Resolution that was made. So, it is not correct. It is not appropriate. I have verified it. This Resolution is to thank the Union Cabinet for the decision to implement the Women's Reservation Bill. They are two different issues. Please do not club both the issues. The Chief Minister has come forward very magnanimously and has said that he will opt for another Resolution based on your request if that is necessary. He has already agreed to that. This is a different thing and that is a different thing. They are two separate issues. Please do not club those issues.

(INTERRUPTIONS CONTINUED)

We are not against this. Please do not club the two issues. The Government Resolution listed in the agenda today, we have completed that. I request you to co-operate. Your opinion on the subject of 4% Reservation to Muslim minorities can be taken up by the Government again. They are very clear.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: ఎమ్ఐఎమ్ పార్టీ సభ్యులందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. కేంద్రప్రభుత్వం చాలా సంవత్సరాలుగా దేశంలో ఉండే మహిళలందరూ ఎదురుచూస్తూ ఉండే ఒక బిల్లును ప్రవేశపెట్టడానికి తీసుకున్న క్యాబినెట్ నిర్ణయాన్ని హర్షం వ్యక్తం చేస్తూ ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టడం జరిగింది, ఆమోదించడం జరిగింది. ఈ సంధర్భంగా ఎమ్ఐఎమ్ పార్టీ కూడా కొన్ని అభిప్రాయాలు చెప్పడానికి అభ్యంతరం లేదు. సందర్భం వచ్చినప్పుడు పార్లమెంట్‌లో ఎమ్ఐఎమ్ పార్టీ వారి అభిప్రాయాలు చెబుతానంటే మాకు ఎటువంటి అభ్యంతర లేదు. ఇంకేదైనా సందర్భం ఉంటే మాట్లాడుదాము. సభను నడపడానికి సహకరించమని కోరుతున్నాము. ఇంకా చాలా బిజినెస్ ఉంది. ముఖ్యమంత్రిగారు రిప్లై ఇవ్వవలసి ఉంది. బడ్జెట్ డిబేట్ జరిగింది. కొంతమంది సభ్యులు ఇంకా మాట్లాడవలసి ఉంది. దానికి సహకరించాలని కోరుతున్నాను. సభ నడవాలంటే అందరూ సహకరించాలి.

MR.DEPUTY SPEAKER: Please listen to me. Mr.Owaisi, please listen to me. The Resolution moved when Dr.Y.S.Rajasekhara Reddy was the Chief Minister on 25-8-2009 categorically was about the equal political rights and socio-economic and educational benefits to all the sections of the society including the Dalit Christians, Scheduled Caste status to Dalit Christians and Muslims in India. That was the Resolution that was moved on 25th August, 2009. And this Resolution is very specifically about .......

(INTERRUPTIONS FURTHER CONTINUED)

Please listen to me. It is very unfair on your part to club both these issues. Please do not club these two issues. The Chief Minister has told very clearly that he is willing to move the Resolution that you want again. He has come forward. We cannot club both these things together.

جناب اکبرالدین اویسی: ڈپٹی اسپیکر صاحب! اسی resolution میں ایک amendment لایا جاسکتا ہے۔ اسی میں مسلم اور OBC عورتوں کو بھی شامل کیا جاسکتا ہے۔

جناب ڈپٹی اسپیکر: اویسی صاحب! آپ دونوں issues کیسے club کر سکتے ہیں؟ یہ صحیح نہیں ہے۔ آپ کی گزارش پر حکومت کی جانب سے سی ایم صاحب نے واضح طور پر کہا ہے کہ وہ اس کے لئے دوبارہ ایک قرارداد لائیں گے۔ اس میں کوئی مسئلہ نہیں ہے۔

MR.DEPUTY SPEAKER: You should understand the procedure. We cannot club both these things.

SRI AKBARUDDIN OWAISI: What procedure Sir? 1,000 Resolutions are lying over there. Whatever they want to accept, they will accept.

MR.DEPUTY SPEAKER: This Resolution is appreciating the Union Cabinet's decision. How can you club both the issues? It is not correct. Hon'ble C.M. has agreed to again move a resolution. There is no problem.

(కాంగ్రెసు పార్టీకి చెందిన మహిళా శాసనసభ్యులు వెల్ వద్దకు వచ్చి సభకు అంతరాయం కలిగించసాగారు.)

MR.DEPUTY SPEAKER: Let the Chief Minister Saheb speak. I request the lady Members to please sit down.

డా. కె.రోశయ్య: అధ్యక్షా, ఈ రెజల్యూషన్ మనం ఇక్కడ పాస్ చేయగానే భారత రాజ్యాంగం మారిపోతుందని కాని మరొకటి కాని కాదు. మన జస్బర్ దేశం అంతటా ఉన్న అభిప్రాయాన్ని బలపరుస్తూ, మనం కూడా చెప్పడానికి ప్రయత్నం చేస్తున్నాము. దీనిపై, ఎవరికైనా అభ్యంతరం ఉంటే I have no hesitation to withdraw the Resolution. మీకు తగాదా అక్కరలేదు. రెజల్యూషన్ చేయకుండా వదలి పెట్టేద్దాము. Let the people know about the country.

శ్రీమతి వంగాగీతా విశ్వనాథ్ : మహిళా బిల్లును ఎవరండీ వ్యతిరేకించేది?

MR.DEPUTY SPEAKER: Let me clarify. I have moved the Resolution and the Resolution has been adopted. So, please do not agitate. I request the Lady Members to please go back. Please do not agitate. The House has adopted the Resolution. Please go back to your seats.

(కాంగ్రెసు పార్టీకి చెందిన మహిళా శాసనసభ్యులు, శ్రీమతి వంగాగీత, క్రిస్టీన్ లాజరస్ వెల్ వద్దకు వచ్చి మహిళా బిల్లును వ్యతిరేకించవద్దని సభకు అంతరాయం కలిగించసాగారు.)

MR.DEPUTY SPEAKER: I request the Lady Members to please go back to their seats. Where are we going like this? How can we club the two issues? Let me put the records straight. The Resolution has been adopted. Please go back to your seats.

(INTERRUPTIONS CONTINUED)

The House is adjourned to meet again at 5.00 p.m. this evening.

(Then the House adjourned at 1.28 p.m. to meet again at 5.00 p.m. in the evening.)

సా.5.00

**(The House re-assembled at 5.00 p.m. with Hon'ble Deputy Speaker in the Chair)**

## సభా కార్యక్రమము

## 4.3.10న ప్రతిపాదించబడిన ప్రభుత్వ తీర్మానంలో ముస్లిముల ప్రస్తావన ఉండటం గురించి

**(కొనసాగింపు)**

**MR.DEPUTY SPEAKER: There are some Resolutions - one is 25th of Aug.2008, and the other is of 25th of Aug. 2009.**

**SRI AKBARUDDIN OWAISI: Sir, I have got all the records.**

**MR.DEPUTY SPEAKER: OK. Do you wish that the Government should reiterate the same thing. I don't think that there would be any difficulty.**

**SRI AKBARUDDIN OWAISI: I am saying the same thing. This should be included in the same Resolution.**

**MR.DEPUTY SPEAKER: Let me advise you Akbar. Seven or Eight minutes back, the Legislature staff could bring out the latest Resolution which was dated 25th of Aug. 2009. Subsequently, also we came across another one which was dated 29th of Aug. 2008.**

**SRI AKBARUDDIN OWAISI: Resolution is there. What is wrong if this is included in that?**

**MR.DEPUTY SPEAKER: There was nothing specially about women in that. It was more of the socio economic status and the need to create 33% reservation. Please listen to me. The Hon'ble Chief Minister in the morning had agreed that if you wish to get a resolution to be passed to that effect, that can be moved by the Government. We had already reiterated that. You are demanding that the two should be clubbed. My request to you is let us just wait for the Government. I am sure, that the Government would not have any hesitation in reiterating on what they had said on 25th of Aug 2008.**

**SRI AKBARUDDIN OWAISI: A wrong message is going sir.**

**MR.DEPUTY SPEAKER: There is no issue of you not being given a chance to explain your views. I will certainly give you an opportunity to explain your views. Yes, Minister for Agriculture.**

**SRI N. RAGHUVEERA REDDY: Akbar one minute.**

**SRI AKBARUDDIN OWAISI: Sir, I have told about it earlier itself while all others had denied the same.**

**MR.DEPUTY SPEAKER: About all that, I do not have any idea. Akbar sahab it is not Sab Log, whoever has commented, the Staff has made due diligence in finding out the dates on which the Resolution was adopted in the House. They have come forward with the three Resolutions. I am in receipt of these three Resolutions now. Let us wait for the Government.**

**SRI AKBARUDDIN OWAISI: Why so much resistance, when we talk about Muslims? (without mike).**

**MR.DEPUTY SPEAKER: There has been no resistance whatsoever. Minister for Agriculture.**

శ్రీ ఎన్.రఘువీరారెడ్డిః మధ్యాహ్నం నుండి జరుగుతున్న దానిలో కొంత క్లారిటీ రావలసిన అవసరం ఉంది. గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ రోజు మూవ్ చేసిన రెజల్యూషన్ ఏమిటంటే మహిళలకు ఇచ్చే రిజర్వేషన్‌ను కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపి పార్లమెంట్ ముందు ఉంచారు. ఆ బిల్లు రావాలని వారికి కృతజ్ఞతలు చెబుతూ ఒక రెజల్యూషన్ చేశారు. గతంలో ఇది అసెంబ్లీలో తెలుగుదేశం అధికారంలో ఉన్నప్పుడు, కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు మహిళా రిజర్వేషన్ బిల్ కావాలని ఏకగ్రీవంగా తీర్మానం చేసిన సందర్భాలున్నాయి. దానికి కంటిన్యూషన్‌గా థాంక్సు చెబుతూ చేసింది. గతంలో వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు బ్యాక్‌వర్డ్ క్లాసెస్‌కు, ముస్లిమ్ మైనారిటీస్‌కు సంబంధించి కూడా రాజకీయ రిజర్వేషన్ చట్ట సభలలో రావాలని ఏకగ్రీవంగా తీర్మానం చేసి పంపించడం జరిగింది. ఆ రోజు మేము అందరం రిప్రజంట్ చేశాము. నాతోపాటు బ్యాక్‌వర్డ్ క్లాసెస్ మంత్రులు, ఎమ్.ఎల్.ఎ.లు, మైనారిటీ స్నేహితులు అందరం కలిసి రిప్రజంట్ చేస్తే **he was kind enough.** ఇక్కడ రెజల్యూషన్ చేస్తే ఆ రోజు అన్ని పార్టీలు ఏకగ్రీవంగా తీర్మానం చేసి పంపడం జరిగింది. అక్బర్‌గారు అడిగేది ఏమిటంటే దీనిని కూడా ఉండాలని అంటున్నారు. మరల రీఇటరేట్ చేయడానికి ఎటువంటి ఇబ్బంది లేదు. కాకపోతే మహిళా రిజర్వేషన్ గురించి అనేక సంవత్సరాలుగా డిస్కషన్ జరుగుతుంది. దానిలో బ్యాక్‌వర్డ్ క్లాసెస్‌కు , ముస్లిమ్ మైనారిటీస్ ఉండాలనేది ఓవరాల్‌గా టోటల్‌గా ఒక్క లేడీస్‌లోనే ఎందుకు? ముస్లిం మైనారిటీస్‌కు, మొత్తం దానిలో రిజర్వేషన్ ఉండాలి. మహిళలకు 1/3 రిజర్వేషన్ ఉండాలని, పురుషులలో జనరల్‌గా ఉండాలని, **We stand by that** దానికి ప్రయత్నం చేయాలి. ఢిల్లీలో అందరం కలిసి ప్రయత్నం చేద్దాము. దానిని క్లబ్ చేసే అవసరం లేదు. అసందర్భం . అందుకని అక్బర్‌ని కోరేదేమిటంటే. **That is different.** దానిలో ఇంక్లూడ్ చేయడం కరెక్ట్ కాదు. ఈ రోజు మరల బ్యాక్‌వర్డ్‌క్లాసెస్‌కు ముస్లిం మైనారిటీస్ ప్రత్యేకంగా ఈ రిజర్వేషన్ ఉండాలని రీఇటరేట్ చేస్తూ మరో తీర్మానానికి గౌరవ ముఖ్యమంత్రిగారు చాలా క్లియర్‌గా చెప్పారు. అయామ్ రెడీ అని అన్నారు. దయచేసి దానిని అర్థం చేసుకోమని కోరుతున్నాము.

సా 5.10

SRI AKBARUDDIN OWAISI: Hon'ble Deputy Speaker Sir, my party's demand is with regard to two issues Sir. The first issue was about the Resolution which was already moved when the Late. Chief Minister Dr.Y.S. Rajaeshwar Reddy was there in the month of August, 2008. In that , when the Resolution was brought at that time, it was my Party MIM which made a submission to the then Chief Minister for including Muslims in that and I would like to read the sentences of the Late leader. I would like to make another amendment to it.

"This House unanimously recommends to the Government of India for providing 33 1/3 % of the reservation for Backward Classes including Muslims in the Constituencies of A.P. Legislative Assembly and Lok Sabha and to make necessary amendments to the Constitution of India."

"Is it O.K. Akbar." This is what the late leader had said. This is the time when we are really missing the late leader. If he would have been here, he would have understood what my demand is. I have seen all the ladies in this House, coming to the well. I have seen all the legislators. Many of them keep quiet, and are against my party. What was my demand? My demand and My party's demand is that you are providing 33% of reservation for women. I would like to ask all the political parties sitting here. Do you want this open category to have upper caste women only coming in that 33%? Don't you want an OBC women coming in that 33%? Don't you want the Muslim women coming in that 33%?

I would like to make it clear that I am not against any women. I want 33% women to come. At the same time, what my demand is that in that 33% I want a specific percentage to be given for OBCs. A quota within a quota should be created for OBCs and Muslims. Out of 294 MLA's, do we have one single Muslim woman as legislator sitting here. No, we don't have. 100 Amendments have come in this country. Out of 200 amendments, not a single amendment has come for Muslims. When you are giving a reservation, why every body is against the Muslims? Why against the Muslim reservation? When 4% reservations comes, everybody has an objection why?

MR.DEPUTY SPEAKER: Please confine to your demand.

SRI AKBARUDDIN OWAISI: I will confine to my demand sir. When a demand has come for reservation - 4% reservation for Muslims, they said that it is against the Constitution. Now, this Bill is coming in the Parliament, it might get passed also. But, I want to come on record and say that , this legislation which could be passed by the Parliament would not stand in the court of law. Why am I saying this? I have a reason for saying it. What does Article 15(1) of Constitution of India say? 4% reservation for Muslims was denied, saying that it is against violation of Article 15(1). What does 15(1) say? It says about prohibition of discrimination on the grounds of religion, caste, sex or place of birth. Then how can you give reservation on sex? The Court will decide upon it.

I would also come on record and bring to light of this august House, we have reservation in the Local Bodies. What is the percentage that is there for Muslims in the local bodies? This needs to be taken care of.

